


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 75 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ సోమవారం 26 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 75 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD MON 26 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

# సింగరేణి స్కామ్‌లో సీఎం రేవంత్ సూత్రధారి

## హరీశ్ రావు సంచలన ఆరోపణలు



- సింగరేణిలో భారీ అవినీతి జరిగిందన్న హరీశ్ రావు
- సీఎం రేవంత్ సూత్రధారని, ఆయన బావమరిది లబ్ధిదారుడని ఆరోపణ
- సైట్ విజిట్ సర్టిఫికెట్ టెండర్లను రద్దు చేసి, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్
- సింగరేణి లాభాలను దాచిపెట్టి కార్మికుల బోనస్ తగ్గించారని విమర్శ
- అవినీతిపై కేంద్రం మౌనం వీడాలని, బీజేపీ-కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయని ఆరోపణ

**హైదరాబాద్ పెన్ పవర్:**సింగరేణి కాలరీస్‌లో భారీ అవినీతి జరిగిందని, దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధనతో జారీ చేసిన టెండర్లన్నింటినీ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ కుంభకోణంపై జ్యుడీషియల్ లేదా సీబీఐ విచారణ జరపాలని కోరారు. ఈ కుంభకోణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని, ఆయన బావమరిది సృజన్ రెడ్డి ప్రధాన లబ్ధిదారుడని హరీశ్ రావు ఆరోపించారు. నైనీ టెండర్‌ను రద్దు చేయడమే ఇందులో తీవ్ర అక్రమాలు జరిగాయనడానికి నిదర్శనమని అన్నారు. సీఎంకు సన్నిహితులైన కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకే టెండర్ నిబంధనలను మార్చారని విమర్శించారు. జనవరి 2025లో ఎలాంటి సైట్ విజిట్ నిబంధన లేకుండా అంచనా వ్యయం కంటే 7 శాతం తక్కువకు ఖరారైన భూపాలపల్లి పనుల టెండర్లను, మూడు నెలల్లోనే మే 2025లో కొత్త నిబంధనలతో ఎందుకు జారీ చేశారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ మార్పుల వల్ల పోటీ తగ్గి, సీఎం బంధువుకు చెందిన కంపెనీకి అంచనా కంటే ఎక్కువ ధరకు పనులు అప్పగించారని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానంతో మొదటి లబ్ధి పొందింది సృజన్ రెడ్డికి చెందిన 'శోధా కన్‌స్ట్రక్షన్స్' అని ఆయన పేర్కొన్నారు. అవినీతిపై సూటిగా సమాధానం చెప్పకుండా, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంబంధం లేని పత్రాలు చూపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. కుంభకోణానికి బాధ్యులెవరు, ఎంత నష్టం వాటిల్లింది, ఎవరు లబ్ధి పొందారనే మూడు ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. సింగరేణికి వచ్చిన సుమారు రూ. 6,900 కోట్ల లాభాలను కాంగ్రెస్ ప్రభుత్వం దాచిపెట్టి, కార్మికుల బోనస్‌ను తగ్గించిందని కూడా ఆయన ఆరోపించారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఈ అవినీతిపై మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోందని, సింగరేణిని ప్రైవేటీకరించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు.



## తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదు

- భాషా అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం స్టాలిన్ నివాళి
- తమిళనాడులో హిందీకి ఎప్పటికీ స్థానం లేదని స్పష్టీకరణ
- హిందీ రుద్దడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని మరోసారి ఉద్ఘాటన
- అమరవీరులకు నివాళులర్పించిన పళనిస్వామి, విజయ్

- మిగతా 2లో...



## బంకర్ లో దాక్కున్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ!

- అమెరికా దాడి చేస్తుందనే భయంతో ఖమేనీ రక్షణకు అధికారుల ఏర్పాట్లు
- టెహ్రాన్ లోని గుర్తుతెలియని ప్రాంతంలో ఉన్న బంకర్ లోకి తరలింపు
- బంకర్ నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలను కలిపేలా ఏర్పాట్లు ఉన్నట్లు సమాచారం

పెన్ పవర్ డెస్క్:ఇరాన్ ను యుద్ధ మేఘాలు కమ్ముకుంటు న్నాయి. అమెరికా సైనిక బలగాలు ఇరాన్ వైపు కదులుతున్నట్లు వార్తలు వెలువడుతు న్నాయి. అగ్రరాజ్యం

- మిగతా 2లో...



నాంపల్లి అగ్నిప్రమాదం..

## మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా

- నాంపల్లి అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా
- ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం
- షాపు యజమాని నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమిక నిర్ధారణ
- బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి పొంగులేటి

హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్‌లోని నాంపల్లిలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని, ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. నిన్న నాంపల్లి స్టేషన్ రోడ్డులోని బచ్చా క్యాజిల్ ఫర్నిచర్ మాల్‌లో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే.

- మిగతా 2లో...

## సిక్కు తలపాగా ధరించిన పవన్ కల్యాణ్..

- మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌తో కలిసి నాందేడ్ గురుద్వారాను సందర్శించిన పవన్ కల్యాణ్
- గురు గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు, చాదర్ సమర్పణ
- పవన్ కల్యాణ్‌ను ఘనంగా సత్కరించిన గురుద్వారా కమిటీ
- గురు తేగ్ బహదూర్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి
- ఆయన త్యాగం తరతరాలకు స్ఫూర్తినిస్తుందన్న పవన్ కల్యాణ్



- మిగతా 2లో...

## ఆకతాయిలకు సింహస్వప్నం షీ టీమ్స్..

### 2025లో 3,826 మంది రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు: సీపీ సజ్జనార్




హైదరాబాద్ పెన్ పవర్:ఆకతాయిలకు సింహస్వప్నం షీ టీమ్స్ అని తెలిపారు హైదరాబాద్ సీపీ సజ్జనార్. 2025లో 3826 మంది ఆకతాయిలు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారని తెలిపారు. హైదరాబాద్‌లో మహిళల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆడబిడ్డల జోలికొస్తే జైలు తప్పదని హెచ్చరించారు. ఆదివారం (జనవరి 25) ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో.. ఒక్క ఫోన్ కాల్ చాలు షీ టీమ్స్ మీ రక్షణ కవచం అంటూ మహిళలకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో ఏడాది కాలంలో 11 వందల 49 షీ టీమ్స్ ఫిర్యాదులు నమోదయ్యాయని.. అన్నింటికీ

- మిగతా 2లో...

## నల్గొండ అభివృద్ధి చేసింది నేనే.. చేసేది నేనే

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



హైదరాబాద్ పెన్ పవర్:నల్గొండ జిల్లాను అభివృద్ధి చేసింది నేనే.. చేసేది నేనే.. అని అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఆదివారం (జనవరి 25) నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన ఆయన .. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు.

- మిగతా 2లో...



## ఎవరికీ తలవంచం

**హైదరాబాద్ పెన్ పవర్:**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళగ వెట్రి కళగం (టీవీకే) ఒంటరిగానే విజయం సాధిస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ పేర్కొన్నారు. మరికొద్ది నెలల్లో జరిగేది ఎన్నికల పోరు కాదని.. ప్రజాస్వామ్య యుద్ధమన్నారు. మహాబలిపురంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.

- మిగతా 2లో...

## మెగా కృష్ణారెడ్డి కోసమే నైనీ టెండర్లు పెట్టారు



హైదరాబాద్ పెన్ పవర్: ఆదివారం ( జనవరి 25 ) మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత. మెగా కృష్ణారెడ్డి కోసమే నైనీ టెండర్లు

- మిగతా 2లో...




## సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లకు 'పద్మశ్రీ'...

### మొత్తం 113 మంది 'పద్మశ్రీ'అవార్డులు

- కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి పద్మ పురస్కారాల ప్రకటన
- వివిధ రంగాలకు చెందిన 113 మంది ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు
- తెలుగు రాష్ట్రాల నుంచి మురళీ మోహన్, దీపికా రెడ్డి, గద్దె రాజేంద్ర ప్రసాద్‌లకు పురస్కారం
- మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, రామారెడ్డి మామిడిలకు గౌరవం
- క్రీడాకారులు రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు పద్మశ్రీ

పెన్ పవర్ డెస్క్:ప్రముఖ సినీ నటులు, నటకిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ నటుడు, మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్‌లకు ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారం లభించింది. కళారంగంలో వారు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం వారిని ఈ అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించింది. 2026 సంవత్సరానికి గాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర

- మిగతా 2లో...

## ఎడిటర్ వ్యూ

# పాదయాత్ర అసలు ప్లాన్ అదేనా? వ్యూహం వర్కవుట్ అవుతుందా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు కేంద్రంలో పట్టు సడలలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా జగన్ పై ఉన్న కేసులు రవ్వంత కూడా కదలడం లేదు. అందులో టీడీపీ కేంద్రంలో ప్రధాన భాగస్వామిగా ఉంది. టీడీపీ వల్లనే కేంద్రంలో బీజేపీ మనుగడ కొనసాగుతుంది. అయినా సరే కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవడంలో మాత్రం చంద్రబాబు విఫలమవుతున్నారు. జగన్ అది అడ్వాంటేజీగా తీసుకున్నారు. రెండేళ్లు గడిచిపోతుంది. మరో ఏడాదిన్నరలో జగన్ పాదయాత్రను ప్రారంభించబోతున్నారు. పాదయాత్ర మొదలయితే ఇక కేసుల్లో కదలిక ఉండటం కష్టమేనని అందరికీ తెలుసు. పాదయాత్ర సమయంలో కేసులను కదిలించి లేనిపోని సానుభూతిని కూటమి కొని తెచ్చుకోలేదు.

### అదే జగన్ ధీమా...

అందుకే జగన్ ధీమాగా ఉన్నట్లు కనపడుతుంది. మరొకవైపు పాదయాత్ర ఈసారి సుదీర్ఘంగా కొనసాగించాలని జగన్ నిర్ణయించుకున్నారు. దాదాపు ఏడాదిన్నరకు పైగానే ఆయన జనంలో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. జగన్ పాదయాత్రకు ఏదైనా అడ్డంకులు కల్పించినా, నిబంధనల పేరుతో అడ్డు చెప్పినా గత యువగళం పాదయాత్ర తరహాలో మరొకసారి ఏపీలో జగన్ కు అనుకూలంగా సెంటిమెంట్ రాసుకుంటుంది. అందుకే జగన్ పాదయాత్రకు దిగారు. తన పాదయాత్రకు ఏ మాత్రం అడ్డంకి సృష్టించినప్పటికీ అది తనకు, తన పార్టీకి అనుకూలంగా మారుతుందని జగన్ అంచనా వేస్తున్నారు. సానుభూతి కోసం జగన్ ఖచ్చితంగా ప్రయత్నించే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి.

### పాదయాత్ర మొదలయితే...

మరొకవైపు ఇప్పటికే క్యాడర్, లీడర్లు బయటకు వస్తున్నారు. ఇక పాదయాత్ర మొదలయితే మరింత ఉధృతి మొదలవుతుంది. అప్పుడు కేసుల పేరుతో ఏం చేసినా అది జగన్ కు అడ్వాంటేజీగా మారుతుందన్న అంచనాలున్నాయి. జగన్ కూడా అదే కోరుకుంటున్నాడు. తనపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసి జైల్లో పెడితే చంద్రబాబు తరహాలో సానుభూతి వర్క్ అవుట్ అవుతుందని ఆశిస్తున్నారు. కానీ జగన్ స్ట్రాటజీ తెలిసిన చంద్రబాబు రాష్ట్రం నుంచి కాకుండా తమ చేతులకు మట్టి అంటకుండా కేంద్ర దర్యాప్తు సంస్థల చేత అరెస్ట్ చేయించాలన్న ఆలోచన చేసినా కూటమిలో బీజేపీ కూడా భాగస్వామి కాబట్టి అది కూడా జగన్ కు సానుకూలమైన అంశమే. అందుకే జగన్ ఈ వ్యూహానికి తెరతీశారు. చంద్రబాబు మాత్రం జగన్ కేసుల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకు రావడంలో విఫలమయ్యారన్న ముద్ర ఇప్పటికే టీడీపీ క్యాడర్ లో పడింది. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

## బంకర్ లో దాక్కున్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ!

- మొదటి పేజి తరువాయి

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దావోస్ వేదికగా ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇరాన్ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. అమెరికా దాడి చేసే అవకాశం ఉండడంతో తమ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీని కాపాడుకోవడానికి చర్యలు చేపట్టారు. ఖమేనీని గుర్తుతెలియని ప్రాంతంలో ఉన్న బంకర్ లోకి తరలించినట్లు సమాచారం. టెహ్రాన్ లోనే ఈ బంకర్ ఉన్నప్పటికీ కొంతమంది ఉన్నతాధికారులకు తప్ప అది ఎక్కడుందనే విషయం ఎవరికీ తెలియదని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అయితే, ఖమేనీని ఉంచిన బంకర్ నుంచే టెహ్రాన్ లోని వివిధ ప్రాంతాలకు వెళ్లేలా పలు సొరంగాలకు అనుసంధానించినట్లు తెలుస్తోంది. సుప్రీం లీడర్ గా తన ఆఫీసు విధులు నిర్వర్తించేందుకు వీలుగా తన చిన్న కుమారుడు మసూద్ ఖమేనీకి బాధ్యతలు అప్పగించారని ఇరాన్ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో కార్యనిర్వాహక వర్గంతో సమన్వయ పనులు కూడా ఆయనే చూడనున్నట్లు తెలిపాయి. అయితే, ఈ వార్తలను ఇరాన్ ప్రభుత్వ వర్గాలు అధికారికంగా ధృవీకరించలేదు.

## తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదు

- మొదటి పేజి తరువాయి

తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదని డీఎంకే అధినేత, సీఎం ఎం.కె. స్టాలిన్ స్పష్టం చేశారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 'భాషా అమరవీరుల దినోత్సవం' సందర్భంగా గతంలో హిందీ వ్యతిరేక ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన వారిని ఆయన స్మరించుకున్నారు. హిందీని బలవంతంగా రుద్దడాన్ని తమ రాష్ట్రం ఎప్పటికీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా స్టాలిన్ చెన్నైలోని భాషా అమరవీరులు తలముత్తు, నటరాజన్ స్మారకం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎండీఏ భవనంలో వారి విగ్రహాలను ఆవిష్కరించారు. "తమిళ భాషను ప్రాణంలా ప్రేమించే రాష్ట్రం, హిందీ రుద్దడాన్ని ఐక్యంగా ఎదుర్కొంది. ప్రతిసారీ అదే తీవ్రతతో నిరసన తెలిపింది" అని స్టాలిన్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందీ వ్యతిరేక ఉద్యమ చరిత్ర, డీఎంకే నేతలు సీఎన్ అన్నాదురై, ఎం. కరుణానిధి పాత్రను వివరిస్తూ ఒక వీడియోను కూడా పంచుకున్నారు. 1964-65 మధ్యకాలంలో హిందీకి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో ఆత్మార్పణం చేసుకున్న వారిని తమిళనాడు 'భాషా అమరవీరులు'గా గౌరవిస్తోంది. కేంద్రం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం-2020 ద్వారా హిందీని రుద్దే ప్రయత్నం జరుగుతోందని డీఎంకే ఆరోపిస్తున్న నేపథ్యంలో తమిళనాడులో తమిళం, ఇంగ్లీష్ అనే ద్విభాషా సూత్రమే అమలవుతోంది. మరోవైపు అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ కూడా భాషా అమరవీరులకు నివాళులు అర్పించారు. "తల్లి తమిళం మా ప్రాణంతో సమానం" అని పళనిస్వామి పేర్కొన్నారు.

# ఎవరికీ తలవంచం

- మొదటి పేజి తరువాయి

కేంద్ర ఎన్నికల సంఘం టీవీకే పార్టీకి 'విజిల్' గుర్తు కేటాయించిన సంగతి తెలిసిందే. దీన్ని ఆయన ఇక్కడ ఆవిష్కరించారు. 'తమిళనాడు ఎన్నికల్లో ఒంటరిగానే విజయం సాధిస్తాం. అందుకు తగ్గ సైన్యం మావద్ద ఉంది. ఇది ఎన్నికల పోరు కాదు.. ప్రజాస్వామ్య యుద్ధం. అన్నాడీఎంకే ప్రత్యక్షంగా.. డీఎంకే పరోక్షంగా భాజపాకి సరెండర్ అయ్యాయి. టీవీకే ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గదు. డీఎంకే ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చింది. ఎవరికీ తలవంచం.. దేనికీ రాజీపడే ప్రసక్తే లేదు. మనమందరం కలిసికట్టుగా ఉంటే విజయం మనదే. రాష్ట్రంలో అవినీతి అంతానికి సమయం ఆసన్నమైంది' అని విజయ్ అన్నారు. దుష్ట శక్తులను, అవినీతిపరులను ఎదుర్కొనే ధైర్యం తమ పార్టీకి మాత్రమే ఉందన్నారు.

# ఆకతాయిలకు సింహస్వప్నం షీ టీమ్స్..

- మొదటి పేజి తరువాయి

పరిష్కరించినట్లు చెప్పారు. మహిళలపై వేధింపులకు అడ్డుకట్టగా క్షేత్రస్థాయిలో పకడ్బందీ నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏడాది కాలంలో 15 షీ టీమ్స్ బృందాలు మఫ్టీలో పనిచేసినట్లు చెప్పారు. 2025 లో 3 వేల 826 మంది ఆకతాయిలు రెడ్ హ్యాండెడ్‌గా షీటీమ్స్ కు చిక్కారని తెలిపారు. ఇందులో సోషల్ మీడియా పరిచయాలతో బ్లాక్‌మెయిలింగ్ కేసులు 366 ఉన్నాయని చెప్పారు. వ్యక్తిగత ఫోటోలు, వీడియో కాల్స్ రికార్డింగ్‌తో డబ్బుల డిమాండ్ చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అర్ధరాత్రి అసభ్య కాల్స్, కొత్త నంబర్లతో వేధింపుల కేసులో 121 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. మానసిక వేధింపులకు గురైన 50 మంది మహిళలకు షీ టీమ్స్ అండగా నిలిచిందన్నారు. ఫేక్ ఐడీలు, అసభ్య కంటెంట్ షేరింగ్ కేసులు 82 నమోదయ్యాయని.. సాంకేతిక ఆధారాలతో పరిష్కారం చూపినట్లు తెలిపారు. ప్రేమ, పెళ్లి పేరుతో మోసాల కేసులో 98 ఫిర్యాదులు రాగా, కౌన్సెలింగ్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మహిళలపై వేధింపులు జరిగినా.. ఆన్ లైన్ లేదా ఫోన్ ల ద్వారా వేధింపులకు పాల్పడినా 100 కు డయల్ చేయాల్సిందిగా సూచించారు. షీ టీమ్స్ వాట్సాప్ నెంబర్ కు మెసేజ్ పెట్టినా లేదా ఫోన్ చేసినా యాక్షన్ తీసుకోనున్నట్లు తెలిపారు. ఫిర్యాదు ల కోసం డయల్ 100, షీ టీమ్స్ వాట్సాప్: 9490616555

# సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లకు 'పద్మశ్రీ'...

- మొదటి పేజి తరువాయి

హోం మంత్రిత్వ శాఖ శనివారం రాత్రి పద్మ పురస్కారాల జాబితాను విడుదల చేసింది. ఈ ఏడాది మొత్తం 131 మందిని పద్మ అవార్డులు వరించాయి. ఇందులో 5 పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్‌లతో పాటు, మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు), వెంపటి కుటుంబ శాస్త్రి (సాహిత్యం, విద్య)లకు పద్మశ్రీ లభించింది. తెలంగాణ నుంచి చంద్రమౌళి గడ్డమనుగు (సైన్స్ అండ్ ఇంజనీరింగ్), దీపికా రెడ్డి (కళలు), గూడూరు వెంకట్ రావు (వైద్యం) సహా పలువురు ఈ గౌరవాన్ని అందుకున్నారు.

కళలు, సామాజిక సేవ, సైన్స్, వాణిజ్యం, వైద్యం, విద్య వంటి వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఏటా ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈసారి అవార్డు గ్రహీతలలో 19 మంది మహిళలు, 6 మంది విదేశీ/ఎన్‌ఆర్‌ఐలు ఉండగా, 16 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారాలను మార్చి లేదా ఏప్రిల్ నెలలో రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ప్రదానం చేస్తారు.

### పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైంది వీరే..

1. ఎ.ఇ. ముత్తునాయగం - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - కేరళ
2. అనిల్ కుమార్ రస్తోగి - కళలు - ఉత్తర ప్రదేశ్
3. అంకే గౌడ ఎం. - సామాజిక సేవ - కర్ణాటక
4. ఆర్మిడా ఫెర్నాండెజ్ - వైద్యం - మహారాష్ట్ర
5. అరవింద్ వైద్య - కళలు - గుజరాత్
6. అశోక్ ఖాడే - వాణిజ్యం, పరిశ్రమలు - మహారాష్ట్ర
7. అశోక్ కుమార్ సింగ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - ఉత్తర ప్రదేశ్
8. అశోక్ కుమార్ హల్దార్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
9. బల్దేవ్ సింగ్ - క్రీడలు - పంజాబ్
10. భగవాన్‌దాస్ రైక్వార్ - క్రీడలు - మధ్యప్రదేశ్
11. భరత్ సింగ్ భారతి - కళలు - బీహార్
12. భిక్ల్యా లడక్యా ధిందా - కళలు - మహారాష్ట్ర
13. బిశ్వ బంధు (మరణానంతరం) - కళలు - బీహార్
14. బ్రిజ్ లాల్ భట్ - సామాజిక సేవ - జమ్మూ మరియు కాశ్మీర్
15. బుద్ధ రష్మి మణి - ఇతరాలు (పురావస్తు శాస్త్రం) - ఉత్తర ప్రదేశ్
16. డాక్టర్ బుధ్రి తాటి - సామాజిక సేవ - ఛత్తీస్‌గఢ్
17. చంద్రమౌళి గడ్డమనుగు - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
18. చరణ్ హెంబ్రామ్ - సాహిత్యం, విద్య - ఒడిశా
19. చిరంజీ లాల్ యాదవ్ - కళలు - ఉత్తర ప్రదేశ్
20. దీపికా రెడ్డి - కళలు - తెలంగాణ
21. ధార్మిక్‌లాల్ చునీలాల్ పాండ్యా - కళలు - గుజరాత్
22. గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ - కళలు - ఆంధ్ర ప్రదేశ్
23. గఫ్రుద్దీన్ మేవాతి జోగి - కళలు - రాజస్థాన్
24. గంభీర్ సింగ్ యోన్‌జోన్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
25. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (మరణానంతరం) - కళలు - ఆంధ్ర ప్రదేశ్
26. గాయత్రి బాలసుబ్రమణియన్, రంజని బాలసుబ్రమణియన్ (ద్వయం) - కళలు - తమిళనాడు
27. గోపాల్ జీ త్రివేది - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - బీహార్
28. గూడూరు వెంకట్ రావు - వైద్యం - తెలంగాణ
29. హెచ్.వి. హండే - వైద్యం - తమిళనాడు
30. హాలీ వార్ - సామాజిక సేవ - మేఘాలయ
31. హరి మాధబ్ ముఖోపాధ్యాయ (మరణానంతరం) - కళలు - పశ్చిమ బెంగాల్
32. హరిచరణ్ సైకియా - కళలు - అస్సాం
33. హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లర్ - క్రీడలు - పంజాబ్
34. ఇందర్‌జిత్ సింగ్ సిద్ధూ - సామాజిక సేవ - చండీగఢ్
35. జనార్దన్ బాపురావ్ బోథే - సామాజిక సేవ - మహారాష్ట్ర
36. జోగేష్ దేవిరి - ఇతరాలు (వ్యవసాయం) - అస్సాం
37. జుజెర్ వాసి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - మహారాష్ట్ర
38. జ్యోతిష్ దేబ్‌నాథ్ - కళలు - పశ్చిమ బెంగాల్
39. కె. పజనివేల్ - క్రీడలు - పుదుచ్చేరి
40. కె. రామసామి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తమిళనాడు
41. కె. విజయ్ కుమార్ - సివిల్ సర్వీస్ - తమిళనాడు
42. కబీంద్ర పుర్కాయస్థ (మరణానంతరం) - పబ్లిక్ అఫైర్స్ - అస్సాం
43. కైలాష్ చంద్ర పంత్ - సాహిత్యం, విద్య - మధ్యప్రదేశ్
44. కళామండలం విమల మీనన్ - కళలు - కేరళ
45. కేవల్ కృష్ణన్ థక్రాల్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
46. ఖేమ్ రాజ్ సుంద్రియాల్ - కళలు - హర్యానా
47. కొల్లకల్ దేవకి అమ్మ జి - సామాజిక సేవ - కేరళ
48. కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
49. కుమార్ బోస్ - కళలు - పశ్చిమ బెంగాల్
50. కుమారసామి తంగరాజ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
51. ప్రొఫెసర్ (డా.) లార్స్-క్రిస్టియన్ కోచ్ - కళలు - జర్మనీ
52. లియుడ్మిలా విక్టోరోవ్నా ఖోఖ్లోవా - సాహిత్యం, విద్య - రష్యా
53. మాధవన్ రంగనాథన్ - కళలు - మహారాష్ట్ర
54. మాగంటి మురళీ మోహన్ - కళలు - ఆంధ్ర ప్రదేశ్
55. మహేంద్ర కుమార్ మిశ్రా - సాహిత్యం, విద్య - ఒడిశా
56. మహేంద్ర నాథ్ రాయ్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
57. మామిడాల జగదీశ్ కుమార్ - సాహిత్యం, విద్య - ఢిల్లీ
58. మంగళా కపూర్ - సాహిత్యం, విద్య - ఉత్తర ప్రదేశ్
59. మీర్ హాజీభాయ్ కసంభాయ్ - కళలు - గుజరాత్
60. మోహన్ నగర్ - సామాజిక సేవ - మధ్యప్రదేశ్
61. నారాయణ్ వ్యాస్ - ఇతరాలు (పురావస్తు శాస్త్రం) - మధ్యప్రదేశ్
62. నరేష్ చంద్ర దేవ్ వర్మ - సాహిత్యం, విద్య - త్రిపుర
63. నీలేష్ వినోద్‌చంద్ర మాండ్లేవాలా - సామాజిక సేవ - గుజరాత్
64. నురుద్దీన్ అహ్మద్ - కళలు - అస్సాం
65. ఓతువార్ తిరుత్తణి స్వామినాథన్ - కళలు - తమిళనాడు
66. డాక్టర్ పద్మ గుర్మెట్ - వైద్యం - లడఖ్
67. పల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి - వైద్యం - తెలంగాణ
68. పోఖిలా లెక్తేపి - కళలు - అస్సాం
69. డాక్టర్ ప్రభాకర్ బసవప్రభు కోరే - సాహిత్యం, విద్య - కర్ణాటక
70. ప్రతీక్ శర్మ - వైద్యం - యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
71. ప్రవీణ్ కుమార్ - క్రీడలు - ఉత్తర ప్రదేశ్
72. ప్రేమ్ లాల్ గౌతమ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - హిమాచల్ ప్రదేశ్
73. ప్రొసెన్‌జిత్ ఛటర్జీ - కళలు - పశ్చిమ బెంగాల్
74. డాక్టర్ పుణ్ణియమూర్తి నటేశన్ - వైద్యం - తమిళనాడు
75. ఆర్. కృష్ణన్ (మరణానంతరం) - కళలు - తమిళనాడు
76. ఆర్.వి.ఎస్. మణి - సివిల్ సర్వీస్ - ఢిల్లీ
77. రబిలాల్ తుడు - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
78. రఘుపత్ సింగ్ (మరణానంతరం) - ఇతరాలు (వ్యవసాయం) - ఉత్తర ప్రదేశ్
79. రఘువీర్ తుకారాం ఖేడ్కర్ - కళలు - మహారాష్ట్ర
80. రాజస్తపతి కాళియప్ప గౌండర్ - కళలు - తమిళనాడు
81. రాజేంద్ర ప్రసాద్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
82. రామారెడ్డి మామిడి (మరణానంతరం) - ఇతరాలు (పశు సంవర్ధన) - తెలంగాణ
83. రామమూర్తి శ్రీధర్ - ఇతరాలు (రేడియో ప్రసారాలు) - ఢిల్లీ
84. రామచంద్ర గోడ్‌బోలే, సునీత గోడ్‌బోలే (ద్వయం) - వైద్యం - ఛత్తీస్‌గఢ్
85. రతిలాల్ బోరిసాగర్ - సాహిత్యం, విద్య - గుజరాత్
86. రోహిత్ శర్మ - క్రీడలు - మహారాష్ట్ర
87. ఎస్.జి. సుశీలమ్మ - సామాజిక సేవ - కర్ణాటక
88. సంగ్యుసంగ్ ఎస్. పోంగెనర్ - కళలు - నాగాలాండ్
89. సంత్ నిరంజన్ దాస్ - ఇతరాలు (ఆధ్యాత్మికత) - పంజాబ్
90. శరత్ కుమార్ పాత్ర - కళలు - ఒడిశా
91. సరోజ్ మండల్ - వైద్యం - పశ్చిమ బెంగాల్
92. సతీష్ షా (మరణానంతరం) - కళలు - మహారాష్ట్ర
93. సత్యనారాయణ్ నువాల్ - వాణిజ్యం, పరిశ్రమలు - మహారాష్ట్ర
94. సవితా పునియా - క్రీడలు - హర్యానా
95. ప్రొఫెసర్ షఫీ షౌక్ - సాహిత్యం, విద్య - జమ్మూ మరియు కాశ్మీర్
96. శశి శేఖర్ వెంపటి - సాహిత్యం, విద్య - కర్ణాటక
97. శ్రీరంగ్ దేవాబా లాడ్ - ఇతరాలు (వ్యవసాయం) - మహారాష్ట్ర
98. శుభా వెంకటేశ అయ్యంగార్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - కర్ణాటక
99. శ్యామ్ సుందర్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
100. సిమాంచల్ పాత్రో - కళలు - ఒడిశా
101. శివశంకరి - సాహిత్యం, విద్య - తమిళనాడు
102. డాక్టర్ సురేష్ హనగవాడి - వైద్యం - కర్ణాటక
103. స్వామి బ్రహ్మదేవ్ జీ మహారాజ్ - సామాజిక సేవ - రాజస్థాన్
104. టి.టి. జగన్నాథన్ (మరణానంతరం) - వాణిజ్యం, పరిశ్రమలు - కర్ణాటక
105. తగా రామ్ భీల్ - కళలు - రాజస్థాన్
106. తరుణ్ భట్టాచార్య - కళలు - పశ్చిమ బెంగాల్
107. టెచి గుబిన్ - సామాజిక సేవ - అరుణాచల్ ప్రదేశ్
108. తిరువారూర్ భక్తవత్సలం - కళలు - తమిళనాడు
109. తృప్తి ముఖర్జీ - కళలు - పశ్చిమ బెంగాల్
110. వీళినాథన్ కామకోటి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తమిళనాడు
111. వెంపటి కుటుంబ శాస్త్రి - సాహిత్యం, విద్య - ఆంధ్ర ప్రదేశ్
112. వ్లాదిమిర్ మెస్త్విరిష్విలి (మరణానంతరం) - క్రీడలు - జార్జియా
113. యుమ్నమ్ జాత్రా సింగ్ (మరణానంతరం) - కళలు - మణిపూర్

## నాంపల్లి అగ్నిప్రమాదం.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా

- మొదటి పేజి తరువాయి

ప్రకటించిన నష్టపరిహారాన్ని తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు మంత్రి పొంగులేటి ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, అగ్నిమాపక భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రాథమిక విచారణలో షాపు యజమాని నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తేలిందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని, ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# మెగా కృష్ణారెడ్డి కోసమే నైనీ టెండర్లు పెట్టారు

- మొదటి పేజి తరువాయి

పెట్టారని అన్నారు. మెగా కృష్ణారెడ్డికి నైనీ బొగ్గు బ్లాకును కట్టబెట్టాలని చూస్తున్నారని అన్నారు కవిత. రాష్ట్రంలో కొత్త ట్రెండ్ రాజకీయాల్లో స్టార్ట్ అయిందని.. ఒక దళిత మహిళా ఐఏఎస్ ఆఫీసర్ ను ఉద్దేశించి వార్తలు వేయడంతో ఇది స్టార్ట్ అయిందని అన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం అంతకుముందు యూట్యూబ్ ఛానల్ జర్నలిస్టులను అరెస్టు చేశారని.. కాంగ్రెస్ పార్టీ లైన్ అతిక్రమించి శాటిలైట్ ఛానల్ జర్నలిస్టులను అరెస్టు చేసిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీపై వార్తలు వేస్తే ఒక ఛానల్ పై దాడి చేశారని.. అదే మహిళా అధికారి పట్ల వార్తలు వేసిన ఛానల్ కు అనుకూలంగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని అన్నారు కవిత. మహిళలపై అంత చిన్న చూపు ఎందుకో కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక పేపర్ లో వార్త వస్తే భట్టి ప్రెస్ మీట్ పెట్టారని... ఆ తర్వాత గుంట నక్క ప్రెస్ మీట్ పెట్టారని అన్నారు. భట్టి మాట్లాడిన తర్వాత కేటీఆర్ మాట్లాడారని అన్నారు. మేము రెండేళ్లలో అనేక సింగరేణి సమస్యలపై మాట్లాడితే భట్టి ఒక్కరోజు కూడా మాట్లాడలేదని అన్నారు. నైనీ బొగ్గు బ్లాకు 2015లో సింగరేణికి కేటాయించారని.. బిఆర్ఎస్ హయాంలో, ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో టెండర్లలో అవకతవకలు జరిగాయని అన్నారు.

విషయం అంతా సృజన్ రెడ్డి చుట్టూ తిప్పుతున్నారని.. తిమింగళాన్ని వదిలిపెట్టాలని గుంట నక్క ప్రయత్నం చేస్తున్నారని అన్నారు కవిత. మెగా కృష్ణారెడ్డికి నైనీ బొగ్గు బ్లాకును కట్టబెట్టాలని చూస్తున్నారని.. మెగా కృష్ణారెడ్డిని గుంట నక్క కాపాడుతున్నారని అన్నారు కవిత. మార్చిలో ఉద్యోగులకు సింగరేణి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. భట్టి విక్రమార్కకు లేఖ రాస్తానని.. సింగరేణిలో ఎం.డి.ఓ విధానాన్ని రద్దు చేయాలని కోరుతున్నానని అన్నారు. నైనీ బొగ్గు బ్లాకును 25 ఏళ్లకు అవినీతి తిమింగళానికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని.. బీఆర్ఎస్ దొల్లతనాన్ని తామే బయటపెడతామని అన్నారు. తెలంగాణ, ఏపీలో బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని... దీనిపై కిషన్ రెడ్డి దృష్టి పెట్టాలని అన్నారు కవిత. బిఆర్ఎస్ ప్రజల పక్షంగా వుండాలి కానీ... కాంట్రాక్టర్ల పక్షం కాదని అన్నారు.

## నల్గొండ అభివృద్ధి చేసింది నేనే.. చేసేది నేనే

- మొదటి పేజి తరువాయి

48 డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ట్రాక్టర్ నడిపి పార్టీ శ్రేణుల్లో జోష్ నింపిన మంత్రి.. రూ.2,200 కోట్లతో కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే అభివృద్ధి వేగవంఅవుతుందని ఈ సందర్భంగా చెప్పారు మంత్రి కోమటిరెడ్డి. పేదలకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. 10 ఏళ్ల దీ=ూ పాలనలో అభివృద్ధి శూన్యం అని విమర్శించారు. దీ=ూ పార్టీని ప్రజలు ఎప్పుడో బొంద పెట్టారని అన్నారు. నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా మారిందని.. ఇకనుంచి మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. అన్ని డివిజన్లను సమస్యలేని కాలనీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

ప్రతి డివిజన్‌లో ప్రతిరోజూ తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని చెప్పిన మంత్రి..

మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు కేటాయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా కోరారు.

## సిక్కు తలపాగా ధరించిన పవన్ కల్యాణ్..

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం మహారాష్ట్రలోని ప్రఖ్యాత నాందేడ్ తఖ్త్ సచ్ ఖండ్ గురుద్వారాను సందర్శించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలిసి ఆయన ఈ పర్యటనలో పాల్గొన్నారు. సిక్కుల పదో గురువు గురు గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ఇరువురు నేతలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పవిత్ర చాదర్‌ను సమర్పించారు. గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొనేందుకు నాందేడ్ వచ్చిన పవన్ కల్యాణ్, మధ్యాహ్నం సచ్ ఖండ్ గురుద్వారాకు చేరుకున్నారు. గురుద్వారా ఛైర్మన్ డాక్టర్ విజయ్ సత్పాల్ సింగ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా గురుద్వారా ప్రముఖులు పవన్ కల్యాణ్‌కు సంప్రదాయ సిక్కు తలపాగాను అలంకరించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి ఫడ్నవిస్‌తో కలిసి ప్రధాన మందిరంలోకి ప్రవేశించారు. గురు గోవింద్ సింగ్ సమాధి వద్ద ప్రార్థనలు చేసి, చాదర్ సమర్పించారు. గురుద్వారా గ్రంథీలు పవిత్ర వస్త్రంతో పవన్ కల్యాణ్, ఫడ్నవిస్‌లను ఆశీర్వదించారు. దర్శనం అనంతరం గురుద్వారా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ డొనేషన్ మెషీన్‌ను వారు ప్రారంభించారు. అంతకుముందు, తొలిసారి గురుద్వారాకు విచ్చేసిన పవన్ కల్యాణ్‌ను సిక్కు మత పెద్దలు ఘనంగా సత్కరించారు. గురుద్వారా జ్ఞాపికతో పాటు, సిక్కులు పవిత్రంగా భావించే కిర్పాన్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... "గురు తేగ్ బహదూర్ సింగ్ దేశం మొత్తానికి స్ఫూర్తిప్రదాత. ఆయన చేసిన త్యాగం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. అలాంటి మహనీయుడి షాహిదీ సమాగమంలో పాల్గొనడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను" అని తెలిపారు. సిక్కుల ఐదు అత్యున్నత పీఠాల్లో ఒకటైన ఈ గురుద్వారా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# మహిళల ఉపాధిపై మోదీ ప్రభుత్వం దెబ్బకొట్టింది: ఐద్వా మహాసభల్లో బృందాకారత్



**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల ఉపాధిపై కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం దెబ్బకొట్టిందన్నారు మాజీ ఎంపీ, ఐద్వా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి బృందాకారత్. ఆదివారం (జనవరి 25) హైదరాబాద్ బస్ భవన్ గ్రౌండ్స్ లో జరుగుతున్న 14వ ఐద్వా జాతీయ మహాసభల్లో పాల్గొన్న ఆమె.. మోదీ ప్రభుత్వం ఉపాధిహామీ నీరు గార్చిందని విమర్శించారు. మన్రేగా ను తిరిగి తెచ్చుకోవాల్సిన

- మిగతా 4లో...

# పెన్ పవర్ తెలంగాణ రౌండప్

# రెండు, మూడు రోజుల్లో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్.. ఫిబ్రవరిలో పోలింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆదివారం ( జనవరి 25 ) నిజామాబాద్ లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. రెండు, మూడు రోజుల్లో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని.. ఫిబ్రవరిలో పోలింగ్ ఉంటుందని అన్నారు ఉత్తమ్.రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలను నెక్స్ట్ లెవెల్ లో అభివృద్ధి చేస్తామని.. కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం కాంగ్రెస్ కు గేమ్ చెంజర్ అని అన్నారు. ఈ పథకాల వల్ల 85 శాతం మందికి లబ్ది చేకూరుతుందని..మరో మూడేళ్లు స్థిరమైన ప్రభుత్వం ఉంటుందని.. రాబోయే ప్రభుత్వం కూడా తమదేనని అన్నారు మంత్రి ఉత్తమ్. నిజామాబాద్ లో గత ఎన్నికల్లో క్యాడర్ పనితీరు బాగాలేదని.. అందుకే మున్సిపల్, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ఓడిపోయామని అన్నారు. ఈసారి గెలిచే వారికే టికెట్లు ఇవ్వనున్నామని.. ఈ ఎన్నికలు పార్టీకి ఎంతో ప్రతిష్టాత్మకమని అన్నారు మంత్రి ఉత్తమ్.

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ మాట్లాడుతూ... నిజమాబాద్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని..

- మిగతా 4లో...

# ఓటు ఆయుధమే... ప్రజాస్వామ్యానికి ప్రాణం

## మండల తహసిల్దార్ లూథర్ విల్సన్

- తిరుమలాయపాలెంలో ప్రపంచ ఓటర్ల దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ.
- అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా మానవహారం.





**తిరుమలాయపాలెం,పెన్ పవర్,జనవరి 25:** ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే ప్రతి ఓటరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాల్సిందేనని మండల తహసీల్దార్ లూథర్ విల్సన్ స్పష్టం చేశారు.ప్రపంచ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మండల కేంద్రంలోని కొక్కిరేణి స్టేజ్ వద్ద ప్రారంభమైన ఈ భారీ ర్యాలీని తహసీల్దార్ లూథర్ విల్సన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు అనేది సామాన్య ప్రజలకు ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధం అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి ఓటరు బాధ్యత అని,ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా తనకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ప్రలోభాల రాజకీయాలను తిప్పికొట్టాలంటే ఓటరే కీలకమని, చైతన్యవంతమైన ఓటరు ఉంటేనే పారదర్శక పాలన సాధ్యమవుతుందని ఆయన అన్నారు.యువత, తొలిసారి ఓటు హక్కు పొందిన వారు మరింత బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు.ర్యాలీ అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, కళాశాల యువత, రాజకీయ నాయకులు, పత్రికా విలేకరులు, ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని భయం లేని ఓటు..బాధ్యతాయుత ప్రజాస్వామ్యం అనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు.డిప్యూటీ తహసీల్దార్ సుధీర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్, పవన్, జీపీఓలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మందడి ఇజ్రాయిల్, సీపీఐఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్, భారాసలను తరిమికొట్టాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సింగరేణి గని కార్మికులు కాంగ్రెస్, భారాసలను తరిమికొట్టాలని కేంద్ర బొగ్గు గనుల శాఖామంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తగూడెం నగరంలోని కొత్తగూడెం క్లబ్‌లో భాజపా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రసంగించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం 50 రోజులు సమ్మె చేసిన సింగరేణి కార్మికులు ఇప్పుడు రాష్ట్రం ఎటుగా పోతోందో ఒక్కసారి ఆలోచించాలన్నారు. 12 ఏళ్ల వ్యవధిలో కనీసం కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లోకి రాష్ట్రం వెళ్లిపోయిందన్నారు. సంస్థకు రావాల్సిన రూ.51 వేల కోట్లు ప్రభుత్వం తీసుకుంటే కార్మికులకు జీతాలు ఎక్కడనుంచి వస్తాయని ప్రశ్నించారు. కేసీఆర్ సింగరేణికి రూ.35 వేల కోట్లు అప్పుపెట్టి పోతే, కాంగ్రెస్ ఆ భారాన్ని రూ.51 వేల కోట్లకు చేర్చిందన్నారు. మజ్లిస్ అండతో కాంగ్రెస్ పురపాలిక ఎన్నికలు గెలుచుకోవాలని చూస్తోందని విమర్శించారు. మోదీ కార్యదక్షత, భాజపా సమర్థ పాలనను వివరించి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కొత్తగూడెం కార్పొరేషన్‌తోపాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో భాజపా అభ్యర్థులను గెలిపించాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మార్తినేని ధర్మారావు, విజయచందర్‌రెడ్డి, కె.వి.రంగాకిరణ్, జి.వి.కె.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.


01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసీఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'


'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి




చిత్తారమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో సాయికుమార్ పటేల్ మొక్కులు..



గాజులరామారం చిత్తారమ్మ దేవి అమ్మవారి ఆలయం..

# చిత్తారమ్మ దేవిని దర్శించుకున్న కాంగ్రెస్ నేత

## గాజులరామారం చిత్తారమ్మ అమ్మవారికి సాయికుమార్ పంతుల ప్రత్యేక పూజలు..



చిత్తారమ్మ అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న సాయికుమార్..



గాజులరామారం గ్రామంలో కొలువైన చిత్తారమ్మ దేవి అమ్మవారు..



**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జనవరి 25:** గాజులరామారం గ్రామంలో ప్రతియేటా జనవరి నెలలో మూడవ ఆదివారం చిత్తారమ్మ దేవి అమ్మవారి జాతరను అంగరంగవైభవంగా నిర్వహిస్తారు.. ఈ ప్రసిద్ధ చిత్తారమ్మ జాతర సందర్భంగా ఆదివారం భక్తులు సందడి నెలకొంది. ఈ సందర్భంగా మాజీ ఎన్ఎస్‌యుఐ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, టీపీసీసీ నాయకులు పంతుల సాయికుమార్ పటేల్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆదివారం ఉదయం అమ్మవారి మూలవిరాట్ దర్శనం అనంతరం పూజారులచే శాస్త్రోక్తంగా నిర్వహించిన అభిషేకాలు, హోమాలు, హారతుల్లో పంతుల సాయికుమార్ పటేల్ పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు పొందిన ఆయన, జాతరకు తరలివచ్చిన భక్తులతో కలిసి భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తారమ్మ దేవి దివ్య కృపతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు మరియు ఐశ్వర్యం కలగాలని హృదయపూర్వకంగా ప్రార్థించారు.. ప్రతి ఒక్కరిపై అమ్మవారి కృపా కటాక్షం కలగాలని ఆయన ఆకాంక్షించారు.. ప్రతి ఏటా నిర్వహించే చిత్తారమ్మ జాతరకు ఈసారి కూడా చుట్టుపక్కల గ్రామాలు, నగర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. జాతర ప్రాంగణం భక్తి గీతాలు, హారతుల మంత్రోచ్చారణలతో మార్మోగింది. మహిళలు బోనాలు సమర్పించగా, యువత భక్తి నృత్యాలతో జాతరకు మరింత వైభవాన్ని తీసుకొచ్చారు.. అమ్మవారి కృపతో గ్రామంలో శాంతి, సౌభాగ్యం, సత్సంస్కారాలు నిలవాలని భక్తులు ఆకాంక్షిస్తూ జాతర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిత్తారమ్మ జాతర గాజులరామారం ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా మరోసారి నిలిచింది..

# పద్మ అవార్డులకు ఎంపికైన వారికి సీఎం రేవంత్ అభినందనలు.. త్వరలో సన్మానం




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగు రాష్ట్రాల నుంచి పద్మభూషణ్, పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైన వారికి సీఎం రేవంత్ అభినందనలు తెలిపారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగివచ్చిన అనంతరం పద్మ పురస్కారాలకు ఎంపికైన ప్రముఖులను ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు.

రిపబ్లిక్ డే సందర్భంగా ఒక రోజు ముందు జనవరి 25న కేంద్రం పద్మ పురస్కారాలను ప్రకటించింది. ఎంపికైన వారిలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు నోరి దత్తాత్రేయుడికి పద్మభూషణ్ పురస్కారం లభించింది. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి గడ్డమణుగు చంద్ర మౌళి, కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణ్యన్ , కుమారస్వామి తంగరాజ్ , వైద్య రంగంలో గూడూరు వెంకట్ రావు , పాల్కొండ విజయానంద్ రెడ్డి , పశుసంవర్ధక రంగంలో మామిడి రామా రెడ్డి , విద్యాసాహిత్య రంగాల నుంచి మామిడాల జగదీశ్ కుమార్ , వెంపటి శశిశేఖర్ , వెంపటి కుటుంబ శాస్త్రి , కళా రంగం నుంచి దీపికా రెడ్డి , మురళీ మోహన్ , రాజేంద్ర ప్రసాద్ , గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ లకు పద్మశ్రీ పురస్కారాలు దక్కినందుకు ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. సేవా, కళా తదితర రంగాల్లో వారు అందించిన విశిష్ట సేవలు, అంకితభావాన్ని గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేశారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అమెరికా పర్యటన నుంచి తిరిగివచ్చిన తర్వాత పద్మ అవార్డు గ్రహీతలను సన్మానించనున్నట్లు ప్రకటించారు. గతంలో పద్మ పురస్కారాలకు ఎంపికైన మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ప్రముఖ నటుడు చిరంజీవి తో పాటు ఇతరులను సీఎం రేవంత్ ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో ఘనంగా సన్మానించిన విషయం గుర్తు చేశారు. అదే విధంగా ఈ ఏడాది కూడా పద్మ పురస్కారాలకు ఎంపికైన వారిని ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు.

# జనం మెచ్చిన వారికే టికెట్లు...!

- పైరవీలకు తావులేదు.. వారసత్వానికి చోటులేదు
- ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే బాధ్యత నాది
- శివరాత్రి లోపే ఎన్నికల ప్రక్రియ పూర్తి!
- మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి పొంగులేటి



**పెన్ పవర్, జనవరి 25 ;** "మున్సిపల్ ఎన్నికల నగారా మోగనుంది.. మనమంతా సిద్ధం కావాలి. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయమే తుది నిర్ణయం. పైరవీలకు ఇక్కడ తావులేదు. జనం కోరుకునే వ్యక్తికే బి-ఫామ్ అందుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని వార్డుల నుంచి తరలివచ్చిన పార్టీ ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

సర్వేల ఆధారంగానే ఎంపిక

టికెట్ల కేటాయింపుపై మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. "వారసత్వ రాజకీయాలకు నా వద్ద చోటు లేదు. నా రక్తసంబంధీకులకు ఎవరికీ టికెట్లు ఇవ్వను. ఇప్పటికే రెండు మూడు బృందాలతో క్షేత్రస్థాయిలో సర్వేలు చేయిస్తున్నాం. ప్రజలు ఎవరినైతే ఆదరిస్తారో, ఎవరికైతే గెలిచే సత్తా ఉందో వారికే అవకాశం దక్కుతుంది. ఓటర్ల మనసు గెలుచుకున్న వారే అభ్యర్థులుగా బరిలోకి దిగుతారు" అని పేర్కొన్నారు.

రెచ్చగొడితే మోసపోవద్దు

పార్టీలో టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని, అసంతృప్తితో ఇతర పార్టీల వైపు చూడవద్దని మంత్రి సూచించారు. "అధికారంలో ఉన్నాం కాబట్టి అందరికీ ఏదో ఒక రూపంలో సముచిత స్థానం కల్పిస్తాం. కొందరిని కో-ఆప్షన్ సభ్యులుగా, మరికొందరికి నామినేటెడ్ పదవుల ద్వారా గౌరవిస్తాం. పార్టీని కాదని స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని ఎవరైనా రెచ్చగొడితే మోసపోవద్దు. అటువంటి వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుంది" అని హెచ్చరించారు.

మోడల్ మున్సిపాలిటీగా చేయడమే లక్ష్యం

ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా మార్చడమే తన లక్ష్యమని మంత్రి వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 15న శివరాత్రి లోపు ఎన్నికలు, కౌంటింగ్, ప్రమాణ స్వీకార కార్యక్రమం అంతా పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

కార్యకర్తలే నా బలం

"మీరు నా కళ్ళు, చెవుల వంటి వారు. మీ కష్టమే నాకు గౌరవం. నేను ఎప్పుడూ కార్యకర్తలను విస్మరించను. ప్రజలతో నిరంతరం మమేకమై ఉండే వారికే నా మద్దతు ఉంటుంది" అని మంత్రి పొంగులేటి ఉద్ఘాటించారు. అనంతరం ఒక్కో వార్డు నాయకులతో ఆయన ముఖాముఖి చర్చించి, స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

## మాందాపురం నూతన గ్రామపంచాయతీ భవనం ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే కుంభం.







**పెన్ పవర్, జనవరి 25 ;** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మాందాపురం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రారంభించినారు.

గ్రామ శాఖ అధ్యక్షులు పల్సశీ నవీన్ మాజీ సర్పంచి సోలిపురం సాగర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కుసంగి రాములు జిల్లా నాయకులు పాలకూర్ల వెంకటేశం సమక్షంలో ఎమ్మెల్యే పాల్గొని శంకుస్థాపన చేసినారు ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా ప్రజలకు మౌలిక వసతులతో పాటు గ్రామానికి కావాల్సిన ప్రభుత్వ భవనాలకు నిధులు కేటాయించి నూతన భవనాలు నిర్మించుకుందామని గ్రామానికి కావలసిన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు సిసి రోడ్లు డ్రైనేజీ మోరీలు ఇంకా ఇలాంటివి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసుకుందామని అన్నారు గత పాలకులు ఇలాంటి విషయాలు పట్టించుకోలేదని మీడియాతో మాట్లాడినారు.

గ్రామ సర్పంచ్ దంతూరి యాదమ్మ అంజయ్య ఉప సర్పంచ్ కుసంగి రాములు మరియు వార్డు నెంబర్లు గ్రామపంచాయతీ స్థల దాతలు సోలిపురం ఉపేందర్ సోలిపురం వెంకటరెడ్డి పాల్గొన్నారు స్థల దాతలను ఎమ్మెల్యే గారు శాలువాతో సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాశం సత్తిరెడ్డి కాసుల వెంకన్న గరిసె రవి పలుసం సతీష్ గౌడ్ బత్తిని సహదేవ్ పైల్మాన్ పురం మాజీ ఎంపిటిసి రమేష్ జాంగిర్ నాతాళగూడెం మాజీ సర్పంచ్ ఉలిపే మల్లేశం కాంట్రాక్టు నరసింహ తదితరులు పాల్గొన్నారు

# ఉత్సాహంగా సీఎం కప్ పోటీలు





**మధిరలో మస్తు జోష్ గా పోటీలు**

**పెన్ పవర్, జనవరి 25 ;**:రెండవ విడత సీఎం కప్ పోటీలో భాగంగా ఈరోజు ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లో పలు గ్రామ క్లస్టర్లలో ఉత్సాహంగా క్రీడా పోటీలు జరిగాయి.

మధిర నియోజకవర్గం లో మధిర పట్టణం, ఎర్రుపాలెం, చింతకాని మండలం కొదుమూరు కేంద్రాల్లో మొదటి అంచే గ్రామీణ క్లస్టర్ పోటీలు నిర్వహించారు.

మధిరలో జరిగిన పోటీలను జిల్లా యువజన సంక్షేమ అధికారి తుంబూరు సునీల్ రెడ్డి, స్థానిక మున్సిపల్ కమిషనర్ సంపత్, తాసిల్దారు రాళ్ల బండి రాంబాబు, ఎంఈఓ ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా క్రీడలు యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడా శాఖ ఆధ్వర్యంలో 5అంచల్లో గ్రామీణ మండల అసెంబ్లీ నియోజకవర్గం జిల్లా రాష్ట్రస్థాయిలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ పోటీలు నిర్వహిస్తుందని ఇందు కొరకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులను గ్రామీణ క్లస్టర్ స్థాయి నుండి మండల స్థాయి నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించాక జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని వివరించారు.

జిల్లా స్థాయి పోటీలు అనంతరం వారిని రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక చేస్తామని, మరియు గ్రామా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతిభ చూపిన క్రీడాకారులను గుర్తించి వారికి ఇంకా మెరుగైన శిక్షణ, సౌకర్యాలు కల్పించి ఒలంపిక్ స్థాయి క్రీడాకారులను తయారుచేయడానికి స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ సిద్ధంగా వున్నదని ఆయన తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా యువ క్రీడాకారుల్లో మంచి స్పందన లభిస్తుందని, జిల్లా కలెక్టర్ గారి మరియు జిల్లా అధికారుల సహకారంతోవారి క్రీడా ప్రతిభను ప్రోత్సహించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలోస్పోర్ట్స్ అథారిటీ అధికారి రాజ్ వీర్,ప్రజా సంబంధాల అధికారి సురేష్ , ఎస్ జి ఎఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి చిన్ని ఫిసికల్ డైరెక్టర్లు చైతన్య రవి నరసింహారావు సైదులు,స్పోర్ట్స్ అథారిటీ కోచులు గౌస్ దీపక్ శ్రీనివాస్ సోహెల్ నిరీక్షన్, సునీల్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రెండు, మూడు రోజుల్లో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్.. ఫిబ్రవరిలో పోలింగ్

-3 పేజి తరువాయి

మన నిజామాబాద్ మన అభివృద్ధి పేరుతో ముందుకు వెళ్తామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాల కోసమే ఉత్తమ్ కు ఇంచార్జీగా బాధ్యతలు అప్పజెపాపమని అన్నారు. సర్వేల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక చేస్తామని అన్నారు.హిందూ పేరుతో.. అరవింద్ ఎంపీ అయ్యారని.. దేవుళ్ళ పేరుతో ఓట్లు అడిగే సంస్కృతి కాంగ్రెస్ ది కాదని అన్నారు. దేవుడు పేరుతో ఓట్లు అడిగేవారు అభివృద్ధి చేయరని అన్నారు. కాంగ్రెస్ బీజేపీ కి ఎంత దూరమో మజ్లిస్ కు అంతే దూరమని స్పష్టం చేశారు. బీజేపీ నేతలు అబద్ధాన్ని ప్రచారం చేసి, ఇంటింటికి విషం నింపుతున్నారని అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో టికెట్స్ కోసం తొందర పడొద్దని, ప్రలోభాలతో టికెట్స్ రావని.. డబ్బులు ఎవరికి ఇవ్వొద్దని అన్నారు.

# మహిళల ఉపాధిపై మోదీ ప్రభుత్వం దెబ్బకొట్టింది

-3 పేజి తరువాయి

అవసరం ఉందన్నారు. 100 రోజుల ఉపాధి పథకాన్ని తిరిగి తెచ్చుకునేందుకు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగులో స్పీచ్ ప్రారంభించిన బృందాకారత్ తెలంగాణ గడ్డ అంటేనే ఉద్యమాల గడ్డ అని.. అలాంటి తెలంగాణ గడ్డ మీద ఆల్ ఇండియా కాన్ఫరెన్ నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. గణతంత్ర దినోత్సవం జరుపుకోబోతున్నామని చెప్పిన ఆమె.. రాజ్యాంగానికి ముప్పు ఏర్పడిందన్నారు. ప్రస్తుతం రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం ఇచ్చిన సమానత్వం, మత సామరస్యంపై కేంద్రం బుల్డోజ్ చేస్తోందని విమర్శించారు. మోడీ గణతంత్ర దినోత్సవం లో సెల్యూట్ తీసుకుని.. ఆరెస్సెస్ కోసం పనిచేస్తాడని విమర్శించారు. మతం ఏదైనా మా రక్తం ఎర్రగా ఉంటుందన్నారు. మహిళల శ్రమ దోపిడీకి గురవుతోందన్నారు. ్రూ, దీజ్రీ లు హిందూ మహిళలను ముందు పెట్టి వారి మతతత్వాన్ని వ్యాప్తి చేస్తున్నాయని తెలిపారు.

**బీజేపీ వందేళ్లు అధికారంలో ఉంటే మహిళలు వంటింటికే..**

బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఇంకో వందేళ్లు ఉంటే మహిళలు మళ్ళీ వంటింటికి పరిమితం అవుతారని అన్నారు. ఐద్వా జాతీయ అధ్యక్షురాలు,ాఖ శ్రీమతి. ఎందుకంటే వాళు ్ళ మనుస్మృతిని తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఐద్వా సభలను ప్రారంభించిన ఆమె.. జెండాను ఎగరవేశారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ఇప్పటికీ దేశంలో నిరక్షరాస్యత రాజ్యమేలుతోందన్నారు. కేరళలో జీరో పేదరికం రావడానికి అక్కడి ప్రభుత్వ విధానాలు అని తెలిపారు. ప్రభుత్వ విధానాలు ప్రజలకు అనుకూలంగా ఉండాలని.. కానీ కేంద్ర ప్రభుత్వ విధానాలు కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు. మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా నేటి మహిళ పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

అదానీ, అంబానీలకు ప్రభుత్వం మోకరిల్లింది..

అదానీ, అంబానీలకు కేంద్ర ప్రభుత్వం మోకరిల్లిందన్నారు ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావ్లే. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో మహిళలకు ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని తెలిపారు.

పెద్ద పెద్ద దోపిడీ దారులకు ప్రభుత్వాలు మద్ధతిస్తున్నాయని అన్నారు. దేశంలో మైక్రో ఫైనాన్స్ పేరుతో జరుగుతున్న మోసాలకు అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ఈ మోసాలలో పెద్ద పెద్ద దోపిడీదారులు భాగస్వాములుగా ఉంటున్నారని అన్నారు. వారికి ప్రభుత్వాలు సపోర్ట్ చేస్తున్నాయని విమర్శించారు.

తెలంగాణ పోరాటాల గడ్డ.. అనేక పోరాట యోధులు పుట్టిన నేలలో ఈ మహాసభ జరుపుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా అన్నారు. దేశంలో అత్యాచారాలు, లైంగిక వేధింపులకు పాల్పడిన వాళ్లకు బెయిల్ దొరుకటం విడ్డూరం అని అన్నారు. ఇలాంటివి కొనసాగుతుంటే ఐద్వా చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో 'క్లీన్ స్వీప్' లక్ష్యంగా పనిచేయాలి

- పార్టీ గెలుపే పరమావధిగా అందరూ సమన్వయంతో సాగాలి
- సర్వే ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక : మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఇల్లందు నేతలతో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం



**పెన్ పవర్, జనవరి 25 ;** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇల్లందు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి మున్సిపల్ ముఖ్య నేతలు, ఆశావహులతో మంత్రి సమావేశం నిర్వహించారు.

త్వరలోనే ఎన్నికల నగారా

ఎన్నికల ప్రక్రియ అతి త్వరలోనే ప్రారంభం కానుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. "వచ్చే నెల మధ్య నాటికి ఎన్నికల ప్రక్రియ అంతా పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. సమయం తక్కువగా ఉన్నందున పార్టీ శ్రేణులు ఇప్పుడే క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.

పారదర్శకంగా అభ్యర్థుల ఎంపిక

టికెట్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ప్రజల ఆమోదం, అభ్యర్థి యోగ్యత ఆధారంగా శాస్త్రీయంగా సర్వే నిర్వహించి, ఆ నివేదికల ప్రకారమే బి-ఫామ్ ఇస్తామని వెల్లడించారు. పార్టీ పట్ల విధేయత, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్నవారికే ప్రాధాన్యత ఉంటుందని, ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా అర్హులకే సీట్లు దక్కుతాయని భరోసా ఇచ్చారు.

క్రమశిక్షణే ముఖ్యం.. అందరికీ సముచిత స్థానం

పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని మంత్రి కోరారు. "ఒకే వార్డులో ఎక్కువ మంది అభ్యర్థులు ఉండటం సహజం. కానీ బి-ఫామ్ ఒకరికే దక్కుతుంది. టికెట్ రాని మిత్రులు ఆందోళన చెందవద్దు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరినీ గుర్తించి, భవిష్యత్తులో కో-ఆప్షన్ సభ్యులుగా లేదా ప్రభుత్వంలోని ఇతర పదవుల ద్వారా వారి రాజకీయ గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత నాదే" అని హామీ ఇచ్చారు. పార్టీ లైన్ దాటకుండా, ప్రతి ఒక్కరూ అధికారిక అభ్యర్థి గెలుపు కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధికి నిధుల వెల్లువ

"ఇల్లందు అభివృద్ధికి ఇప్పటికే కోట్ల రూపాయల నిధులను కేటాయించాం. మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో మన అభ్యర్థులను గెలిపిస్తే, భవిష్యత్తులో మరింత భారీగా నిధులు తీసుకువచ్చి ఇల్లందు రూపురేఖలు మారుస్తా" అని మంత్రి వాగ్దానం చేశారు. తనను నమ్ముకున్న కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా కాపాడుకుంటానని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు.

## ఉపాధి హామీ చట్టం రక్షణ కొరకు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు జనవరి 28 జరిగే ధర్నాను జయప్రదం చేయండి

- అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత ఐక్య రైతు సంయుక్త ఖమ్మం జిల్లా కమిటీ పిలుపు




**పెన్ పవర్, జనవరి 25 ;** జనవరి 28న ఉపాధి హామీ చట్టం రక్షణ కొరకు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

కార్మిక కర్షక సోదరులకు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీల సంయుక్త పిలుపు

ఏఐ పీకేఎంఎస్ ఎఐ యు కె ఎస్ సంయుక్త జిల్లా కమిటీల సమావేశం ఈరోజు ఖమ్మం లో ఆ సంఘాల అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు మలీదు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగినాయి ఈ సమావేశంలో ఏఐ యూకేఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుమ్మడి నరసయ్య గారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గతంలో రైతాంగానికి వ్యతిరేకంగా కార్పొరేట్లకు అనుకూలంగా నల్ల చట్టాలను తీసుకువచ్చింది దానికి నిరసనగా రైతాంగం బలిదానాలతో త్యాగాలతో సంవత్సరాల తరబడి పోరాడి వాటిని రద్దు చేసుకున్నాయి నిన్న తరతరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాచి నాలుగు నల్ల కార్మిక చట్టాలను తీసుకొచ్చింది నేడు గ్రామీణ రైతాంగానికి పని హక్కుగా ఉపాధి హక్కుగా ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టమును సవరించి ఏ హక్కులు లేని పథకమును వికసిత్ భారత్ జిరాంజీ పేరుతో తీసుకువచ్చింది ఆ చట్టంలో కార్పొరేట్లకు వికసిత్తు ఉన్నది గ్రామీణ కర్షకులకు పేదలకు కార్మికులకు వారి శ్రమ శక్తిని పెట్టుబడిదారులకు కారు చౌకగా కట్టబెట్టే కుట్రలో భాగంగా ఉన్నది ఇది ఉపాధి హామీ చట్టంలో గ్రామీణ పేదలకు ఉన్న హక్కును తొలగించి పాలకవర్గాల దయాదాక్షణాలు మీద ఆధారపడే ఆధారపడే విధంగా కొత్తగా రూపొందించిన పథకం ఉన్నది గ్రామీణ ప్రజలు కరువు పనిగా పిలుచుకునే ఉపాధి హామీ పథకం వారికి పని లేకుంటే పని చూపించే బాధ్యత జీవన భృతి చూపించే బాధ్యత ప్రభుత్వాలకు ఉంటుంది నేటి చట్టం ఆ హక్కును తొలగించింది పథకం గా మార్చింది పథకం అంటే పాలకుల దయాదాక్షిణ్యాల మీదనే ప్రజలు బతకవలసి వస్తుంది అందుకనే ఉపాధి హామీ చట్టాన్ని చట్టంగానే ఉంచే విధంగా గ్రామీణ పేదలను మోసం చేసే నూతన పథకాన్ని వ్యతిరేకించాలని గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు ఉపాధి హామీ పథకం వలన దేశంలో 174 జిల్లాల్లో 28 కోట్ల 63 లక్షల ప్రజలకు జీవన భృతి దొరికిందని అందులో 18.3% భూమిలేని అత్యంత నిరుపేదలు 17% ఆదివాసి గిరిజనులు 20 శాతం పైగా సన్నాసిన్న కారు పేద రైతులు లబ్ధి పొందినారు నేటి పథకంలో వారికున్న హక్కు తొలగించబడింది కావున వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాల పిలుపులో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు చేస్తున్న ద్రోహాన్ని నిరసించాలని పిలుపునిస్తున్నాం జనవరి 28న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా నిరసన కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం

తిమ్మిడి హనుమంతరావు కార్యదర్శి అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం

కోలేటి నాగేశ్వరరావు కార్యదర్శి అఖిలభారత ఐక్య రైతు సంఘం

ఖమ్మం జిల్లా కమిటీలు

# ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**పెన్ పవర్, జనవరి 25 ;**జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజల్లో, ముఖ్యంగా యువత లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో బి ఎల్ ఓ లకు నిర్వహించిన ముగ్గుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని కలెక్టర్ తెలిపారు. ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించే విధంగా బూత్ లెవెల్ అధికారులు రూపొందించిన అందమైన ముగ్గులు అందరి మన్ననలు పొందాయన్నారు.

అదేవిధంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించు కొని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేసి అభినందించారు. చిన్న వయసులోనే ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగగలరని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్న బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు)కు అవసరమైన కిట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. అలాగే ఎన్నికల విధుల్లో ప్రతిభ కనబరిచి ఉత్తమ ఎలక్టోరల్ అధికారులుగా ఎంపికైన తాసిల్దార్లు, జిల్లా మాస్టర్ ట్రైనర్ కు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో సత్కరించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో భాగంగా వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌లను ప్రత్యేకంగా సన్మానించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యమని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ నిర్వహించారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహనను మరింత పెంచాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, తాసిల్దార్లు పుల్లయ్య, ధార ప్రసాద్, ఎన్నికల జిల్లా మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, సంబంధిత శాఖల అధికారులు విద్యార్థులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లు, నూతన ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# టాటా ఇన్సూరెన్స్ సేవలు లైఫ్, హెల్త్ ఆఫీసును ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం..






**పెన్ పవర్, జనవరి 25 ;**భద్రాచలం పట్టణంలో ప్రముఖ బీమా సంస్థ టాటా ఇన్సూరెన్స్ సేవలను చీఫ్ బిజినెస్ అసోసియేట్ లీడర్ తానికొండ నాగేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ని టిన్ రెడ్డి ఫైనాన్సియల్ సర్వీసెస్ ఆఫీస్ ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి బీమా అనేది ఒక రక్షణ కవచం లాంటిదని అన్నారు. అనుకోకుండా జరిగే ప్రమాదాలు లేదా ఆరోగ్య సమస్యల సమయంలో బీమా ఉంటేనే ఆర్థికంగా కుంగిపోకుండా ధీమాగా ఉండవచ్చని తెలిపారు. గ్రామీణ మరియు ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, చిన్న మొత్తంతో పొదుపు చేస్తూ పెద్ద మొత్తంలో రక్షణ పొందవచ్చని ఆయన సూచించారు. దేశంలో ఎంతో నమ్మకమైన సంస్థగా పేరున్న టాటా గ్రూప్ కు చెందిన ఇన్సూరెన్స్ ఆఫీస్ ను ఏజెన్సీ ప్రాంత వాసులకు ఏర్పాటు చేసిన సీబీఏ తానికొండ నాగేందర్ రెడ్డి ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్, సీనియర్ పార్టనర్ రామ గోపి,బామ్ రాహుల్, లీడర్లు నవీన్ రెడ్డి,నాగలక్ష్మి,జంపన్న, హరికృష్ణ,కృష్ణ,అనిల్,శివలీల,అనసూర్య దివ్య,చంద్రకళ సురేష్, వంశీ, ప్రసాద్, శివప్రసాద్, సుమన్, మహేష్, బాలాజీ, అడ్వైసర్లు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో దారుణం... డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేస్తున్న ఎస్ఐని ఢీకొట్టి.. దూసుకెళ్లిన కారు...




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ యాచారంలో దారుణం జరిగింది.. ఆదివారం ( జనవరి 25 ) డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా.. ఓ ఎస్ఐని ఢీకొట్టి దూసుకెళ్లింది కారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి..యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా.. వందకు పైగా స్పీడ్ తో వచ్చిన ఓ కారు ఎస్ఐ మధును ఢీకొట్టి దూసుకెళ్లింది. ఎస్ఐ మధు బానెట్ పై ఉండగా వేగంగా దూసుకెళ్లడంతో అక్కడున్నవారంతా భయాందోళనకు గురయ్యారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో భాగంగా కారును ఆపడానికి ప్రయత్నిస్తున్న ఎస్ఐని ఢీకొట్టడమే కాకుండా అతను బానెట్ పై ఉండగానే కొద్ది దూరం ఈడ్చుకెళ్లింది కారు. ఈ ఘటనలో ఎస్ఐకి స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది. ఎస్ఐని మాల్ ప్రాంతంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మధు బానెట్ పై ఉండగానే కారు వేగంగా దూసుకెళ్లడంతో అంతా టెన్షన్ పడ్డారు. ఘటన జరిగిన కొద్ది దూరంలో మధు కనిపించడంతో ఊపిరి పీల్చుకున్నారు. సీటీవీ ఫుటేజీ ఆధారంగా కారు కోసం గాలించిన పోలీసులు ఇబ్రహీంపట్నంలో నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




# ఓటు హక్కు విలువ తెలుసుకుని ప్రతి ఒక్కరు సద్వినియోగం పరుచుకోవాలి.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్...




**పెన్ పవర్, జనవరి 25 ;**ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతాయుతంగా, సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నూతన ఓటర్లతో నిర్వహించిన సైకిల్ ర్యాలీని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే పాలకులను ఎన్నుకునే అత్యున్నత హక్కు ఓటు హక్కు అని అన్నారు. ప్రజల అభిప్రాయాలకు ఆమోదయోగ్యంగా, ఎక్కువమంది ఆదరణ పొందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకునేందుకు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఓటు హక్కును కల్పించిందని తెలిపారు. గతంలో ఓటు హక్కు సాధన కోసం అనేక త్యాగాలు, ఉద్యమాలు, పోరాటాలు జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

జాతీయ ఓటరు దినోత్సవం ప్రతి పౌరుడు ఓటు హక్కు విలువ, విశిష్టతను అవగాహన చేసుకునేందుకు, ప్రజాస్వామ్య వ్యవస్థలో తన పాత్రను గుర్తించేందుకు ఒక మంచి అవకాశమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నూతన ఓటర్లు, యువత ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ నూతన ఓటర్లు, యువత, ప్రజలు, అధికారులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ ప్రతిజ్ఞలో భాగంగా "భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై సంపూర్ణ విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతామని, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణను పరిరక్షిస్తామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా మా ఓటు హక్కును వినియోగిస్తామని" ప్రతిజ్ఞ చేశారు.

కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద ఓటు హక్కు వినియోగం, పై నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రజాస్వామ్య విలువలు, ఓటు ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా ఈ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ రైల్వే స్టేషన్ వరకు కొనసాగగా, ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున యువత, నూతన ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కు వినియోగంపై అవగాహన సందేశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖల అధికారి పరంధామ రెడ్డి, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్ , పాల్వంచ తాసిల్దార్ ధారా ప్రసాద్, ఎన్నికల ట్రైనర్ సాయి కృష్ణ,ఎన్నికల సిబ్బంది నవీన్,సంబంధిత శాఖల అధికారులు, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ సిబ్బంది, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# చిత్తరమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్....



**పెన్ పవర్, జనవరి 25 ;**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని గాజులరామారం గల అంగరంగ వైభవంగా జరుగుతున్న ప్రఖ్యాతగాంచిన శ్రీ శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతరలో భాగంగా ఈరోజు ముఖ్యమైన అమ్మవారి జాతర సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు పూజ కార్యక్రమలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు...ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పేదల కొంగుబంగారమైన ఆ చిత్తరమ్మ తల్లి ఆశీస్సులు కృప, కటాక్షాలు, చల్లని దీవెనలు, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు, అదేవిధంగా పోలీసు అధికారులు మరియు మున్సిపల్ అధికారు చేసిన ఏర్పాట్లను పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు, అనంతరం ఆలయ కమిటీ వారు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు.

చిత్తరమ్మ దేవి ఆలయ ప్రాంగణమంతా భారీ సంఖ్యలో భక్తులతో కిటకిటలాడుతుంది, ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించుకుంటూ,తమ మొక్కులను చెల్లిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, సలహాదారు కూన శ్రీనివాస్ గౌడ్, ఇతర సభ్యులు బాలరాజు, నరసింహ, ఇంద్రసేన గుప్తా, బుచ్చిరెడ్డి, పెంట రెడ్డి, గౌరిశెట్టి శివ, సత్తయ్య ఇంద్రసేనారెడ్డి, మరియు స్థానిక డివిజన్ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మతం వేరు మతోన్మాదం వేరు, మతం మణి మాణిక్యాల బురదతట్ట : జైభారత్



**పెన్ పవర్, జనవరి 25 ;**భద్రాచలంలోని బ్రహ్మంగారి కళ్యాణ మండపంలో జై హో ఆధ్వర్యంలో హిందూ ముస్లిం ఐక్యత సభ జరిగింది. ఈ సందర్భంగా జైభారత్ జాతీయ ఉపాధ్యక్షులు ఖదిజ్ఞాసి గుండు వెంకన్న, జైభారత్ బీసీ పోరాట వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి వెలిమిశెట్టి వీరన్న మాట్లాడుతూ ప్రతి ఏటా డిసెంబర్ 19 నుండి జనవరి 30 వరకు హిందూ ముస్లిం ఐక్యత సభలు జైభారత్, జై హో ఆధ్వర్యంలో మహనీయులు కలలుగన్న మతసామరస్యం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వేదాంత మేధస్సు ఇస్లాం శరీరంతో కూడిన విభవోజ్వల భారత్ ప్రభవించాలని స్వామి వివేకానంద కలలుగంటే, నేడు మతం పేరిట మతోన్మాదులు విభజన రేఖ గీసి మతతత్వాన్ని రేపుతున్నారని ఇది భారతదేశానికి ప్రమాదకరమని అన్నారు. అన్ని మతాలు గొప్ప విలువలను ప్రబోధించాయని ఆ విలువలను ఎత్తి పట్టుకొని, అన్ని మతాలలో ఉన్న అసమానతలను వదిలిపెట్టాలని పిలుపునిచ్చారు. మతం వేరు మతోన్మాదం వేరు అని, మతం మణి మాణిక్యాల బురద తట్ట అని జైభారత్ స్పష్టం చేస్తుందని తెలిపారు. హిందూ ముస్లిం సమైక్యతే శ్వాసగా తపించి జీవితాన్ని ధారపోసి మతోన్మాదుల హంతక దాడిలో అమరుడైన గాంధీజీ, హిందూ ముస్లిం ఐక్యత కోసం చివరికంటా నిలబడ్డ అశ్ఫాక్, బిస్మిల్, ఉద్ధం సింగ్, స్వామివివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి యోధులను స్మరించుకుంటూ మతోన్మాదానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న జైభారత్ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ భాను ప్రసాద్ ఐక్యత ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో జైభారత్ ౦షె పోరాట వేదిక ఖజూ రాష్ట్ర అధ్యక్షులు రాంప్రసాద్, జైహో భద్రాచల నియోజకవర్గ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, డాక్టర్ భాను ప్రసాద్, యువతరం పార్టీ ఏపీ అధ్యక్షులు బానోత్ బాబు నాయక్, సూర్యకాంతం, సయ్యద్ అలీ, సయ్యద్ అబ్దుల్ సుకుర్, జానీ పాష, కన్నయ్య, శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# పడమటిగూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

● సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య
● అభివృద్ధి పనుల ప్రారంభించిన సర్పంచ్

**పెన్ పవర్, జనవరి 25 ;** పడమటి గూడెం గ్రామంలోని అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య ఉపసర్పంచ్ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో గంగాదేవి కుంట చెరువు కట్ట పైన ఉన్న చెట్టు కొమ్మలను చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని మాన్య అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని మండలంలోని పడమటి గూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని సాంఘిక శక్తులకు స్థానం ఇవ్వమని వారు హెచ్చరించారు. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు అసాంఘిక శక్తులకు గొడవలకు తాగు ఇవ్వమని శాంతియుతంగా ఉంచడంలో త్వరలోనే కీలకమైన కమిటీలు వేస్తామని వారు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు రామచంద్రనాయక్ తో మాట్లాడి మరిన్ని నిధులు తీసుకువచ్చి అంతర్గత సీసీ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ ఇతర పనులు చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు హెచ్ యాకయ్య,హెచ్ వెంకటమ్మ, జక్కి హేమలత ,జొన్నలగడ్డ యాకన్న,తెప్పసుజాత ,ఎస్కే ఆసియా బేగం,స్వామి నాయక్, మాజీ వార్డు సభ్యులు ప్రతాపరెడ్డి ,షాబాద్దీన్ గ్రామ రైతులు గ్రామ పెద్దలు పాపిరెడ్డి, సత్తిరెడ్డి,ఉపేందర్, నాగరాజు,కొమరమ్మ, కొమురయ్య,చిది మిళ్ళ ప్రభాకర్ ,సోమయ్య,సింహాద్రి, కమలాకర్ రెడ్డి,మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల దినోత్సవం

- ఎమ్మార్వో శివ ప్రసాద్ ఆధ్వర్యంలో,ఓటర్ల ర్యాలీ
- ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు ఓటర్ల ర్యాలీ



**పెన్ పవర్, జనవరి 25 ;**చేగుంట మండల కేంద్రం లో ప్రజాస్వామ్య వాతావరణం నెలకొంది. ఎమ్మార్వో శివ ప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలతో కలిసి ఓటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ గాంధీ చౌరస్తా వరకు సాగి, "ఓటు హక్కు మన హక్కు, మన బాధ్యత" అనే నినాదాలతో మార్మోగింది. అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈ ర్యాలీ నిర్వహించాము అని, జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 25న జరుపుకుంటారు. ఇది 16వ జాతీయ దినోత్సవం అని. తెలంగాణలో ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించబడతాయని తెలిపారు.

ర్యాలీ అనంతరం మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అక్కడ ఎమ్మార్వో స్వయంగా ప్రజలకు ఓటర్ల ప్రతిజ్ఞ చేయించి, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ర్యాలీ ముఖ్య ఉద్దేశం కొత్తగా నమోదు అయిన యువ ఓటర్లలో అవగాహన పెంచడం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడం ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రోత్సహించడం.

ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. "ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాదు, అది దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి" అని ఎమ్మార్వో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో శివప్రసాద్ తహసీల్దార్, శ్రీనివాస్ ఆర్.ఐ. అసిస్టెంట్ ,జయభారత్ రెడ్డి గిర్ధవర్, కృష్ణ కుమార్ ఆపరేటర్, రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు చిట్టబోయిన శ్రీనివాస్,డీలర్లు దివాకర్,నగేష్, వెంకట్ గౌడ్, మల్లేశం, బిక్షపతి,రామచంద్రం, రాము, రవీందర్ అండ్ గ్రామపాలన ఆఫీసర్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న రంగాలకు చెందిన వారికి రిపబ్లిక్ డే సందర్భంగా విశిష్ట సత్కారం



**పెన్ పవర్, జనవరి 25 ;** రిపబ్లిక్ డే సందర్భాన్ని పురస్కరించుకొని విభిన్న రంగాలలో విశిష్ట గుర్తింపు తెచ్చిన వారికి సత్కారం చేయడం జరిగింది.

వివరాలు...

పలమనేరు సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు చిరపరిచితులే.

రేపటి రిపబ్లిక్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు పలమనేరు పట్టణంలో వివిధ రంగాలలో అనగా వైద్యం, విద్య సేవా రంగాలలోని ఎంపిక చేసిన వారికి చిరు సత్కారం చేయడం జరిగింది.

వైద్యం...

పలమనేరు పట్టణంలో ఔట్ పేషెంట్ ఫీజు 30 రూపాయలు మాత్రమే చార్జ్ చేస్తూ... కొన్ని సంవత్సరాల నుండి అత్యంత తక్కువ ఖర్చుతో జబ్బులు నయం చేస్తున్నటువంటి డాక్టర్ సుశీల గారిని...

విద్యా ప్రతిభ...

విద్యారంగంలో మన ఊరి అబ్బాయిలు శశి శ్రీనివాస్, రిషబ్ ఓస్వాల్ సీఏ సీఎంఏ కోర్సులలో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించి, రాష్ట్రపతి అవార్డులు పొంది పదవ తరగతి నుండి ఇప్పటివరకు ఎనిమిది జాతీయ ర్యాంకులు సాధించిన సందర్భంగా వారి తల్లిదండ్రులైన లక్ష్మీపతి శ్రీలక్ష్మి, రాజేష్ సుమిత్రలకు...

సేవ...

పలమనేరు మున్సిపల్ పరిధిలో, లక్ష్మీ నగర్ కాలనీ మునిసిపల్ పారిశుధ్య కార్మికుడైన.... వెంకటేష్ వారికి...

విద్యారంగం...

పలమనేర్ పట్టణంలో ఆదర్శ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మరియు వివేకానంద జూనియర్ కాలేజ్ స్థాపించి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న కరస్పాండెంట్ శ్రీనివాసులు నాయుడు.... గారికి టీచర్ కే సూర్య ప్రకాష్ ఎంపీపీ ఎస్ పెద్ద ఊగిని టీచర్ గా పని చేస్తున్న సూర్య ప్రకాష్ గారికి,,

చిరు సత్కారాలు చేయడం జరిగింది. 20026వ సంవత్సరం దేశం మరింత అభివృద్ధి పదంలో పయనించాలని ముఖ్యంగా యువత దేశ అభివృద్ధికి పాటుపడాలని, ఈ సందర్భంగా పలమనేరు సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు ఆకాంక్షించారు.

# ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలి.

- చింతకాని లో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం




**పెన్ పవర్, జనవరి 25 ;**ఆదివారం నాడు మండల కేంద్రంలో తహశీల్దార్ బాబ్జీ ప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ హాజరై ర్యాలీ ని ప్రారంభించారు.చింతకాని హై స్కూల్ నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన కూడలి వరుకు సాగింది అనంతరం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ కూడా ఓటు హక్కును కలిగి ఉండాలని, ఓటు హక్కు ద్వారా ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవాలని,యువత ఓటు విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,ఒకరికి ఒకరు అవగాహన తో విలువలు కూడిన ప్రజా స్వామ్యాన్ని తమ ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధించగలమని బాబ్జీ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్,రెవెన్యూ అధికారులు జగదీష్,ఏకవీర,లక్ష్మి ప్రసన్న,రామారావు,బిల్ ఓ లు మరియు 9 వ వార్డు సభ్యులు కిలారు బాబూరావు,కిలారు గోపి,ఖాజా నమాజ్,అంగన్వాడీ సిబ్బంది, గ్రామ యువత మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో కలిసి సింగరేణి సమీక్షకు హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**పెన్ పవర్, జనవరి 25 ;** రెండు రోజుల జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి గంగాపురం కిషన్ రెడ్డితో కలిసి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సింగరేణి సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్ లో జరిగిన సింగరేణి అధికారులు, కార్మిక నాయకులతో జరిగిన సమావేశానికి కేంద్ర మంత్రి హాజరుకాగా.. ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి వెళ్లి మర్యాదపూర్వ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సింగరేణి ఇన్చార్జ్ సీఎండీ కృష్ణ భాస్కర్, తదితర ఉన్నతాధికారులతో కలిసి సలహాలు, సూచనలు స్వీకరించారు.




## నాంపల్లి ఫర్నిచర్ మాల్ అగ్నిప్రమాదం అత్యంత విషాదకరం



- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా
- రెవెన్యూ, హౌసింగ్ అండ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**పెన్ పవర్, జనవరి 25 ;**నాంపల్లి స్టేషన్ రోడ్డులోని ఫర్నిచర్ మాల్‌లో శనివారం జరిగిన భారీ అగ్నిప్రమాదం అత్యంత దురదృష్టకరమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ అండ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ ఘటనలో ఐదుగురు అమాయకులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందన్నారు.

ఈ ప్రమాదంలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ హరి చందనకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అగ్నిమాపక నిబంధనలు, భద్రతా ప్రమాణాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

ప్రాథమిక విచారణలో షాపు యజమాని నిర్లక్ష్యం వల్లే ఈ అగ్నిప్రమాదం చోటు చేసుకున్నట్లు తేలిందని, సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి, ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన నియంత్రణ చర్యలు అమలు చేస్తామని తెలిపారు.

## రైతు చెంతకే 'భూధార్'.. సర్వే వ్యవస్థలో విప్లవం



- క్షేత్రస్థాయిలోకి లైసెన్స్‌డ్ సర్వేయర్లు
- పాత పద్ధతులకు స్వస్తి.. ఆధునిక 'రోవర్స్'తో కొలతలు
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**పెన్ పవర్, జనవరి 25 ;**ఖమ్మం: భూములకు సంబంధించి ప్రతి అంగుళాన్ని డిజిటలైజ్ చేసి, యజమానులకు శాశ్వత యాజమాన్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 'ధరణి' ద్వారా సృష్టించిన చిక్కుముడులను విప్పుతూ.. రైతులకు చుట్టంలా ఉండేలా 'భూభారతి' చట్టాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వెల్లడించారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ (ఐడీఓసీ)లో శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఆయన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

అందుబాటులోకి అత్యాధునిక సాంకేతికత

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గతంలోని టేపులు, గొలుసుల పద్ధతులకు స్వస్తి పలికి, సెంటీమీటర్ల తేడాతో ఖచ్చితత్వం వచ్చేలా 'రోవర్స్' సాంకేతికతను వాడుతున్నాం. ఇప్పటికే 600 రోవర్లను కొనుగోలు చేసి జిల్లాలకు పంపిణీ చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన 5,500 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను మండలాల వారీగా భూ విస్తీర్ణం ప్రాతిపదికన కేటాయించాం" అని వివరించారు. ఖమ్మం జిల్లాలో రెండో విడతలో అర్హత సాధించిన 47 మందికి నియామక పత్రాలు అందజేశామని, వీరంతా పారదర్శకతతో పనిచేయాలని సూచించారు.

ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

ధరణిలో జరిగిన లోపాలపై ఇప్పటికే సిరిసిల్ల, సిద్ధిపేట జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ పూర్తి చేశామని, ఆ నివేదికలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి తెలిపారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 31 జిల్లాల్లోనూ ఆడిట్ నిర్వహిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని, ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

హైదరాబాద్ నాంపల్లి అగ్నిప్రమాద ఘటనపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బాధితులకు అండగా ఉండాలని ఆదేశించారన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశత్తు పూరి గుడిసె దగ్నం పరిశీలించిన, సిట్ శ్రీనివాస్ రెడ్డి



**పెన్ పవర్, జనవరి 25 ;**చేగుంట మండలం చిట్టోజిపల్లి గ్రామంలో ప్రమాదాస్తు ఎగ్గడి శ్యామల భర్త నర్సయ్య గుడిసె దగ్నం అయిన విషయం తెలిసి దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరిశీలించి వారి కుటుంబాన్ని పరామర్శించి తక్షణమే అధికారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేయించారు. ఈ సందర్భంగా చేగుంట మండల మార్కెట్ కమిటీ ఛైర్మెన్ తాడేం వెంగళరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ గ్రామ సర్పంచ్,గ్రామ నాయకులు ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు,

## వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ.



**పెన్ పవర్, జనవరి 25 ;**ఖమ్మం పట్టణానికి చెందిన సత్యసాయి సేవా సమితి సభ్యులు కొసరాజు కృష్ణారావు దాతృత్వంతో ఆదివారం నాడు రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో వికలాంగులకు ట్రై సైకిల్స్ అందజేశారు పాతర్లపాడు గ్రామానికి చెందిన రేగళ్ల శివప్రసాద్ అను వికలాంగులకి ట్రై సైకిల్ వారి చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దమ్మాల పాటి సుధాకర్ , ఖమ్మం కన్వీనర్ ఆలస్యం నరసింహారావు, సీనియర్ డిఓటి మాదిరాజు రామచంద్రరావు ,జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ భాస్కర్ రావు సేవాదళ్ కోటేశ్వరరావు వినయ్ ,సత్యసాయి సేవా సమితి సభ్యులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, వంగవీటికృష్ణారావుపాల్గొన్నారు. ట్రై సైకిల్స్ అందుకున్న వికలాంగులు వారికి కృతజ్ఞతలు తెలిపినారు.

## సీఎం సహాయనిది చెక్కు పంపిణీ.

గ్రామ సర్పంచి పృథ్వి సమక్షంలో.



**పెన్ పవర్, జనవరి 25 ;** యాదాద్రి భువనగిరి జిల్లా వొలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో ఉంద్రా భగవంత రెడ్డి కొడుకు రాజేందర్ రెడ్డికి గత 6 నెలల క్రితం ప్రమాదం జరిగింది.ఈ ప్రమాద సహాయార్థం అతనికి సీఎం సహాయక నిధి నుండి 56000 చెక్కుమంజూరు కావడం జరిగింది.ఈ రోజు ఆ చెక్కును గ్రామ సర్పంచ్ పృద్వి మరియు పంచాయతీ కార్యదర్శి వారికి అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ ఐలయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకుర్ల మల్లేష్, కోమటిరెడ్డి మల్ల రెడ్డి, చిల్లర స్వామి, సంగిశెట్టి రమేష్ , పాలకుర్ల స్వామి , పులగుర్ల నర్సిరెడ్డి, పోలెబోయిన సత్తయ్య,గ్రామ పెద్దలు గాజుల మల్లయ్య మరియు వార్డ్ మెంబర్లు, నీలం నరేష్, కట్ట సుప్రజ , పాలకూర్ల బాలమ్మ, తదితరులు పాలు పంచుకోవడం జరిగింది.

## సీ సీ రోడ్లుకు శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ నేతాజీ మరియు మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు.



**పెన్ పవర్, జనవరి 25 ;**చింతకాని మండలం నేరడ గ్రామంలో 15వ ఆర్థిక సంఘం స్టేట్ మ్యాచింగు గ్రాంటు నిధులు నుంచి 5 లక్షల రూపాయలతో రాగం లింగమ్మ ఇంటి నుంచి చిర్రా ధనలక్ష్మి ఇంటి వరకు సి.సి రోడ్డుకు శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కోట ముత్తయ్య మంకెన నాగేశ్వరావు షేక్ దస్తగిరి నున్నా వీరయ్య నున్నా నాగయ్య దూసరి గోపాలరావు రాగం లింగబాబు వంకాయలపాటి మాధవరావు పొన్నం రమేష్ చెవుల తిరుపతిరావు వనం పుల్లారావు రాగం శ్రీను చెవుల మంగయ్య రాగం బాబు కనకపూడి రాములు వంకాయలపాటి రామయ్య అన్నపురెడ్డి లక్ష్మయ్య దంతలపల్లి శంకరరావు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు అధిక నిధులు తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పోటీ చేసే పలువురి అభ్యర్థుల పేర్లను మంత్రి ప్రకటించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ లోని 6 వ డివిజన్ లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టి 25, 41, 19 డివిజన్ లో నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ట్రాక్టర్ నడిపి మంత్రి పార్టీ శ్రేణుల్లో జోష్ నింపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫిబ్రవరిలో జరిగే కార్పొరేషన్ ఎన్నికలలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లోని 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. నల్గొండ మున్సిపాలిటీని అభివృద్ధి చేసింది నేనే.. చేసేది నేనే నని మంత్రి స్పష్టం చేశారు.

**48 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి**

తనను ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ఇక్కడి ప్రజల రుణం తీర్చుకోలేనిదని మంత్రి అన్నారు. పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఆ పార్టీని ప్రజలు ఎప్పుడో బొంద పెట్టారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. నల్గొండ మున్సిపాలిటీలో రూ.2,200 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నల్గొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా చేయడంతో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్ని డివిజన్లోని సమస్యలు లేని కాలనీలుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అన్ని డివిజన్లలో ప్రతిరోజు తాగునీరు వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు.

**మహిళల అభివృద్ధికి పెద్దపీట**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి పెద్దపీట వేసిందని అన్నారు. మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఇప్పటికే పలుచోట్ల పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు మహిళా సంఘాలకు కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంఎ హఫీజ్ ఖాన్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి మాజీ జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి శ్రీనివాస్, కర్నాటి కరుణాకర్ రెడ్డి, కేసాని వేణుగోపాల్ రెడ్డి, గోగుల గణేష్, లోకేశ్వరి రెడ్డి, కత్తుల వెంకట్ ,విక్రం రెడ్డి, అన్వర్, ఎండి హఫీజ్, అ్గర్, మేడోజు శ్రీనివాస్, జగాల్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నుంచి మొత్తం 7 గురికి 'పద్మ' అవార్డులు




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ అత్యున్నత పౌర పురస్కారాలైన 'పద్మ' అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2026 ఏడాదికి గానూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మొత్తం 131 మందికి ఈ అవార్డులను ఖరారు చేసింది. ఇందులో 5 పద్మ విభూషణ్, 13 పద్మభూషణ్, 113 పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 11 మందిని ఈ పురస్కారాలు వరించాయి. ఇందులో తెలంగాణ నుంచి ఏడుగురు, ఆంధ్రప్రదేశ్ నుంచి నలుగురు ఎంపికయ్యారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులకు కేంద్రం ఈ గౌరవాన్ని దక్కించింది.

**తెలుగు రాష్ట్రాల్లో సందడి..**

కళా రంగంలో విశేష కృషి చేసిన మాజీ ఎంపీ, నటుడు మాగంటి మురళీమోహన్‌తో పాటు, ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్‌లను పద్మశ్రీ అవార్డు వరించింది. ఆంధ్రప్రదేశ్ నుంచి గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు), వెంపటి కుటుంబ శాస్త్రి (సాహిత్యం) కూడా పద్మశ్రీ జాబితాలో నిలిచారు.

**తెలంగాణ నుంచి పద్మశ్రీ అవార్డు గ్రహీతలు వీరే..**

తెలంగాణ గడ్డపై వివిధ రంగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన ఏడుగురు ప్రముఖుల జాబితా ఇలా ఉంది..

1. గడ్డమనుగు చంద్రమౌళి, సైన్స్ అండ్ ఇంజనీరింగ్, తెలంగాణ
2. దీపికారెడ్డి, కళా రంగం, తెలంగాణ
3. గూడూరు వెంకట్ రావు, వైద్య రంగం, తెలంగాణ
4. కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణ్యన్, సైన్స్ అండ్ ఇంజనీరింగ్, తెలంగాణ
5. కుమారస్వామి తంగరాజ్, సైన్స్ అండ్ ఇంజనీరింగ్, తెలంగాణ
6. పాల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి, వైద్య రంగం, తెలంగాణ
7. రామారెడ్డి మామిడి (మరణానంతరం), పశుసంవర్ధక శాఖ, తెలంగాణ

# నాంపల్లి ఫర్నిచర్ షాపు ఓనర్ అరెస్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని నాంపల్లి ఫర్నిచర్ షాపులో అగ్నిప్రమాదం సంభవించి ఐదుగురు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఫర్నిచర్ షాపు ఓనర్ సతీష్ ను ఆదివారం అబిడ్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా, ఫైర్ సేఫ్టీ రూల్స్ పాటించకుండా సెల్లార్‌లో వ్యాపారం చేస్తుండటంతో కేసు నమోదు చేశారు. మరోవైపు ఈ ప్రమాదంలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అగ్నిమాపక నిబంధనలు, భద్రతా ప్రమాణాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక విచారణలో షాపు యజమాని నిర్లక్ష్యం వల్లే ఈ అగ్నిప్రమాదం చోటు చేసుకున్నట్లు తేలిందని, సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# 150 ఏళ్ల వేడుకలకు 25 వేల అడుగుల జాతీయపతాకం



**హైదరాబాద్ పెన్ పవర్:** భారీతనం అనే మాటకు అసలుసిసలు అర్థాన్ని చెప్పేలా కొన్ని కార్యక్రమాల్నినిర్వహిస్తుంటారు. అలాంటి వాటి గురించి ఎంత చెప్పినా.. వాటిని నేరుగా చూసినప్పుడు కలిగే అనుభూతి అంతా ఇంతా కాదు. ఇప్పుడు ఆ తరహా ఉదంతమే ఒకటి ఏపీలోని రాజమహేంద్రవరంలో చోటు చేసుకుంది. ఒక విశేష కార్యక్రమానికి అంతే విశేషంగా.. మరెప్పటికి మర్చిపోలేని రీతిలో నిర్వహించిన కార్యక్రమం ఇప్పుడు అందరిని ఆకర్షిస్తోంది. మాట్లాడుకునేలా చేస్తోంది.వందేమాతరం గీతానికి 150 ఏళ్ల వేడుకల్ని కొద్దికాలంగా నిర్వహించుకుంటున్నాం. ఇందులో భాగంగా ఎవరికి వారు వారికి తోచిన రీతిలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నెవ్వర్ బిఫోర్.. నెవ్వర్ ఆఫ్టర్ అన్నట్లుగా రాజమహేంద్రవరంలో నిర్వహించిన కార్యక్రమం నభూతో.. అన్న రీతిలో సాగింది. పట్టణంలోని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించి పాతికే వేల అడుగులతో జాతీయ పతాకాన్ని సిద్ధం చేసి ప్రదర్శించారు. పాతిక వేల అడుగుల జాతీయ పతాకాన్ని తయారు చేయించే బాధ్యతను స్టూడెంట్ యునైటెడ్ నెట్ వర్కు సంస్థ అధ్యక్షుడు బసవ క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని తయారు చేయించి.. నన్నయ్య విశ్వవిద్యాలయంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ అందరిని ఆకట్టుకుంటోంది. కిలోమీటర్ల పరిధిలో జాతీయ పతాకాన్ని వందల సంఖ్యలో పట్టుకున్న విద్యార్థుల వైనం అలరించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్యాటక శాఖా మంత్రి దుర్గేశ్ హాజరయ్యారు. వందేమాతరం స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం అందరి బాధ్యతగా ఆయన పేర్కొన్నారు. మంత్రిగారి మాటలు ఎలా ఉన్నా.. ఈ తరహా భారీ కార్యక్రమం మాత్రం అందరిని ఆకర్షిస్తోంది. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించటంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగింది. వేలాది మంది హాజరైన ఈ కార్యక్రమం అందరిలో కొత్త స్ఫూర్తిని రగిలించేలా చేసిందని చెప్పాలి.

# గణతంత్ర వేడుకలకు భారత్ సిద్ధం.. దేశ వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తి



**హైదరాబాద్ పెన్ పవర్:** గణతంత్ర దినోత్సవానికి ముందుగా దేశవ్యాప్తంగా పలు నగరాలు దేశభక్తి కాంతులతో వెలిగాయి. జమ్మూకశ్మీర్ నుంచి ముంబై తీరాల వరకూ కుంకుమ, తెలుపు, ఆకుపచ్చ రంగుల్లో ప్రముఖ కట్టడాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జమ్మూకశ్మీర్ నుంచి ముంబై వరకూ త్రివర్ణ వెలుగులతో నిండిపోయాయి.జమ్మూకశ్మీర్ రియాసీ జిల్లాలోని సలాల్ డ్యామ్‌ను శనివారం సాయంత్రం త్రివర్ణ దీపాలతో అలంకరించారు. భారీ డ్యామ్ మొత్తం కుంకుమ, తెలుపు, ఆకుపచ్చ కాంతుల్లో మెరిసింది. ముంబైలో ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్‌తో పాటు పలు భవనాలు త్రివర్ణ కాంతులతో వెలిగాయి.

**అన్ని ప్రధాన కార్యాలయాలు...**

వెస్టర్న్ రైల్వే ప్రధాన కార్యాలయాన్ని కూడా జాతీయ జెండా రంగుల్లో వెలిగించారు. మంత్రాలయ భవనం ప్రత్యేకంగా ఆకట్టుకుంది.లక్నోలో రిహార్సల్, రహదారుల అలంకరణ చేశారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ప్రభుత్వ భవనాలు, ప్రధాన రహదారులు త్రివర్ణ వెలుగులతో అలంకరించారు. 77వ గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లలో భాగంగా అసెంబ్లీ భవనం ముందు పూర్తి స్థాయి రిహార్సల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భద్రతా దళాల బృందాలు, పాఠశాల విద్యార్థులు, కళాకారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

**ఢిల్లీలో జరిగే...**

ఇదిలా ఉండగా, జనవరి 26న ఢిల్లీలోని కర్తవ్య పథ్‌పై జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో భారత సైన్యం ప్రత్యేక 'బ్యాటిల్ అరే' ప్రదర్శన ఇవ్వనుంది. ఆధునిక సాంకేతికతతో సమన్వయంగా పనిచేసే యుద్ధ సిద్ధతను ఈ ప్రదర్శన చూపించనుంది. పరేడ్ పరిధిలో తొలిసారిగా యుద్ధోన్ముఖ క్రమంలో సైనిక, యాంత్రిక దళాల శ్రేణులు కదలనున్నాయి. పలు కొత్త వేదికలు, యూనిట్లు ఈసారి పరేడ్‌లో అరంగేట్రం చేయనున్నాయి. స్వదేశీ సామర్థ్యం, కార్యాచరణలో నైపుణ్యంతో భారత సైన్యం ఆధునికీకరణ దిశను ఈ పరేడ్ ప్రతిబింబించనుంది. రిపబ్లిక్ డే ముందురోజు త్రివర్ణ కాంతులతో దేశంలోని ప్రధాన కట్టడాలు దేదీప్యమానంతో మెరిశాయి

# హైదరాబాద్ పంజాగుట్టలో డ్రగ్స్ కలకలం.. ఐదు మంది కాలేజీ స్టూడెంట్స్ అరెస్ట్




**హైదరాబాద్ పెన్ పవర్:** యువత డ్రగ్స్ కు దూరంగా ఉండండి.. చదువు, కెరీర్ ను నాశనం చేసుకోవద్దు అంటూ పోలీసులు ఎంత హెచ్చరించినా స్టూడెంట్స్ డ్రగ్స్ కు అట్రాక్ట్ అవుతూనే ఉన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున పంజాగుట్టలో ఆదివారం (జనవరి 25) ఐదు మంది విద్యార్థులు డ్రగ్స్ తీసుకుని పోలీసులకు పట్టుబడటం కలకలం రేగింది. పంజాగుట్ట నాగార్జున సర్కిల్ పరిధిలో డ్రగ్స్ తీసుకుంటూ తిరుగుతున్న ఐదుగురు కాలేజీ విద్యార్థులను పంజాగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ తీసుకున్న స్టూడెంట్స్ నుంచి సుమారు 10 గ్రాముల ఎండీఎంఏ (వీణహీూ) డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పంజాగుట్ట ఇన్‌ఎస్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. నాగార్జున సర్కిల్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న యువకులను గమనించిన పోలీసులు తనిఖీలు చేపట్టగా, వారు డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు గుర్తించారు. విచారణలో ఐదుగురూ పంజాగుట్టలోని హామ్‌స్టెక్ (నాూవీూజుజున) కాలేజీకి చెందిన విద్యార్థులుగా నిర్ధారించారు.కాలేజీ సెల్లార్‌లో డ్రగ్స్ వినియోగించినట్టు గుర్తించిన పోలీసులు, డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరి ద్వారా సరఫరా జరుగుతోంది అనే కోణంలో లోతైన విచారణ చేపట్టారు. ఐదు మంది కాలేజీ విద్యార్థులు డ్రగ్స్ తీసుకుని పట్టుబడ్డారన్న ఘటనతో పంజాగుట్ట ప్రాంతంలో ఉత్కంఠ మొదలైంది. అదే కాలేజీలో చదువుతున్న తమ పిల్లల గురించి చాలా మంది పేరెంట్స్ ఆందోళనకు గురయ్యారు. డ్రగ్ సరఫరా వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను బయటపెట్టేందుకు ప్రత్యేక దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# వీడేం నాన్న.. అంకెలు రాయలేదని కూతుర్ని నేలకేసి కొట్టి చంపాడు

**హైదరాబాద్ పెన్ పవర్:** నాన్నంటే.. కంటి కనురెప్పలాంటోడు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ పిల్లల యోగక్షేమాల కోసం తపిస్తుంటాడు. అలాంటి తీరుకు భిన్నంగా.. నాన్న అనే మాటకు అపచారాన్ని అపాదించాడో దుర్మార్గుడు. నాలుగున్నరేళ్ల పసికందు అంకెలు సరిగా రాయలేదన్న కోపంతో అత్యంత కిరాతకంగా వ్యవహరించి.. ఆ చిన్ని ప్రాణాన్ని తీసిన ఈ దుర్మార్గం గురించి విన్నంతనే మనసంతా చేదుగా మారిపోతుంది. ఈ పైశాచిక ఉదంతం ఉత్తరప్రదేశ్ లోని ఫరీదాబాద్ లో చోటు చేసుకుంది. కన్నకూతురు ప్రాణాల్ని తీసిన ఈ కసాయి దుర్మార్గం కాస్త ఆలస్యంగా వెలుగు చూసింది. తాను చేసిన దుర్మార్గాన్ని అటు వైద్యులకు.. భార్యకు చెప్పకుండా మేనేజ్ చేసే ప్రయత్నం చేసినప్పటికి వీడి పాపం పండింది. పోలీసుల చేతిలో ఉన్న ఇతడి ఉదంతంలోకి వెళితే.. 31 ఏళ్ల క్రిష్ణ జైస్వాల్.. రంజిత దంపతులకు ఇద్దరు పిల్లలు. పెద్దవాడు అబ్బాయి అయితే.. రెండో బిడ్డ అమ్మాయి.నాలుగున్నరేళ్ల వంశిక అంకెలు సరిగా రాయటం లేదని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన తండ్రి.. ఆమెను అప్పడాల కర్రతో ఇష్టం వచ్చినట్లు కొట్టాడు. ఇంతకూ ఆమె చేసిన తప్పు.. ఒకటి నుంచి యాభై వరకు అంకెల్ని సరిగా రాయకపోవటమే. ఇష్టారాజ్యంగా కూతుర్ని కొట్టిన ఆ పశువు.. అప్పటికి తన కోపాన్ని చల్లార్చకుండా ఆ చిన్నారిని నేలకేసి బలంగా కొట్టాడు. దీంతో పాప తలకు తీవ్ర గాయాలయ్యాయి,ఆ తర్వాత తానే కుమార్తె వంశికను ఆసుపత్రికి తీసుకెళ్లాడు. ఇంత దెబ్బ ఎలా తగిలిందని వైద్యులు అడిగితే మెట్ల మీద నుంచి కిందకు జారి పడటంతో దెబ్బలు తగిలాయని కట్టుకథ అల్లాడు. భార్య రంజితకు అదే కథను రిపీట్ చేశాడు. వైద్యులు చికిత్స



చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. తీవ్ర గాయాలతో ఆ పసిప్రాణం పోయింది.
వీడు తన పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తున్న వేళలో ఏడేళ్ల కొడుకు కూడా అక్కడే ఉన్నాడు. వాడు తన తల్లికి ఇంట్లో జరిగింది జరిగినట్లుగా వివరించాడు. దీంతో ఆమె భర్త మీద పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో.. ఈ కసాయిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# ఏబీఎన్ ఐ బీఆర్ఎస్... పాత శత్రుత్వం కొత్తగా.. మళ్లీ చానెల్ బ్యాన్

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో రాజకీయ వార్ ముదురుతోంది..! అది పార్టీల మధ్య.. పార్టీలు-మీడియా మధ్య కూడా..! ఇప్పటికే తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క-ఏబీఎన్, ఆంధ్రజ్యోతి చానెల్ అధినేత వేమూరి రాధాకృష్ణ మధ్య తీవ్రమైన మాటల-రాతల యుద్ధం సాగుతోంది. సింగరేణి నైనీ బ్లాక్ బొగ్గు టెండర్ల అంశమై ఇద్దరి మధ్య విమర్శలు-ప్రతి విమర్శలు తీవ్రంగా నడుస్తున్నాయి. ఇలాంటి సమయంలో బీఆర్ఎస్-ఆంధ్రజ్యోతి అనే విధంగానూ పరిస్థితి మారింది. ఇప్పటికే ఈ మీడియా అంటే బీఆర్ఎస్ నాయకులకు తీవ్రమైన ఆగ్రహం ఉంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సీఎంగా ఉండగా చాలా అంశాల్లో ఆంధ్రజ్యోతి తీవ్రంగా విభేదించింది. రెండేళ్ల కిందట బీఆర్ఎస్ అధికారం కోల్పోయి ప్రతిపక్షంలోకి మారినా ఇప్పటికీ అదే వైఖరి కొనసాగుతోంది. దీనికితగ్గట్లే తాజాగా డిబేట్ లో ప్రజంటేటర్ వెంటక కృష్ణకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి ఎమ్మెల్సీ రవీందర్ రావుకు మధ్య జరిగిన సంవాదం మరింత చర్చకు దారితీసింది.

**ఇంతకూ ఏం జరిగింది..?**

కొద్ది రోజుల కిందట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ విచారణకు పిలిచింది. ఆయన హాజరయ్యారు కూడా. అయితే, ఈ సందర్భంగా సిట్ విచారణ తీరు అంశం ఏబీఎన్ డిబేట్ లో ప్రస్తావనకు వచ్చింది. దీంతో మీడియాలో వచ్చిన కథనాలను ఎమ్మెల్సీ రవీందర్ రావు పరుష పదజాలంతో విమర్శించారు. పిచ్చి నా.. అంటూ నోరు జారారు. దీనిని వెంకట కృష్ణ ఖండించారు. మీరు కంట్రోల్ చేసుకోవాలని కోరారు. మాటలను వెనక్కు తీసుకోవాలని కూడా సూచించారు. కానీ, రవీందర్ రావు మాత్రం వెనక్కు తగ్గలేదు. తాను మాటలను వెనక్కు తీసుకోనని స్పష్టం చేశారు. అప్పటికీ ప్రజంటేటర్ ఎంత నచ్చజెప్పినా తన పదాలను ఆయన వినలేదు. దీంతో చివరకు చేసేదేం లేక వెంకటకృష్ణ.. గెటౌట్ ఫ్రం మై డిబేట్ అంటూ తేల్చి చెప్పారు. ఇదే పదాన్ని పదేపదే రిపీట్ చేశారు. చివరకు రవీందర్ రావు మైక్ ను కట్ చేయించారు. ఈ ప్రభావం ఇప్పుడు బీఆర్ఎస్ వర్సెస్ ఏబీఎన్ గా మారింది.


**మళ్లీ పాత రోజులు..**

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కు ఏబీఎన్ రాధా క్రిష్ణ చాలా సన్నిహితం. వీరిద్దరి కుటుంబాల మధ్య కూడా మంచి అనుబంధమే ఉంది. కేసీఆర్ ను 4 దశాబ్దాలకు పైగా తెలిసిన రాధాక్రిష్ణ.. బీఆర్ఎస్ తొలి టర్మ్ ప్రభుత్వంలో మాత్రం విభేదించారు. ఒక దశలో ఏబీఎన్న చానెల్ ప్రసారాలను బీఆర్ఎస్ ప్రభుత్వం బ్యాన్ చేసింది. ఆ తర్వాత మళ్లీ సత్సంబంధాలు ఏర్పడినా... 2018లో బీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చాక పాత కథే అయింది. ఈ సారి బ్యాన్ చేయలేదు కానీ.. శత్రుత్వ వైఖరి కొనసాగింది. చివరకు బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. ఈ 26 నెలలుగా అదే కొనసాగుతోంది.-ప్రస్తుతం డిబేట్ లో తమ ఎమ్మెల్సీ రవీందర్ రావు - ఏబీఎన్ వెంకట కృష్ణ మధ్య జరిగిన సంవాదంపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా స్పందించింది. ఇకమీదట ఆ చానెల్ డిబేట్లలో తాము ఎవరూ పాల్గొనబోరని ప్రకటించారు. రవీందర్ రావు తెలంగాణ ఉద్యమకారుడని ఆయన పట్ల వెంకటక్రిష్ణ వ్యవహరించిన తీరు సరికాదదంది. పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్, జిల్లా కార్యాలయాల్లో జరిగే సమావేశాలకు ఇకమీదలట ఏబీఎన్, ఆంధ్రజ్యోతి ప్రతినిధులను అనుమతించబోమని ట్వీట్ చేసింది.

# పన్ను వసూళ్ల లెక్క చెప్పిన బ్యాంక్ ఆఫ్ బరోడా రీసెర్చ్

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశం ఏదైనా.. దాని ఆర్థిక వ్యవస్థ పరుగులు తీసేందుకు పన్ను ఆదాయం కీలకభూమిక పోషిస్తుందని చెప్పాలి. దీనికి సంబంధించి పలు దేశాలతో భారత్ లో వసూలవుతున్న పన్నులను పోల్చిన ఒక పరిశోధనకు సంబంధించిన వివరాలు తాజాగా వెల్లడయ్యాయి. పన్ను వసూళ్ల విషయంలో పలు డెవలప్ మెంట్ దేశాల్ని భారత్ వెనక్కి నెట్టినట్లుగా బ్యాంక్ ఆఫ్ బరోడా నిర్వహించిన రీసెర్చ్ లో గుర్తించారు. స్థూల దేశీయోత్పత్తి.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి పన్నుల ఆదాయ నిష్పత్తి ప్రస్తుతం 19.6 శాతానికి చేరినట్లుగా గుర్తించారు.పలు దేశాలతో పోలిస్తే మన దేశంలో పన్ను వసూళ్లు బాగున్నప్పటికి.. మరింత మెరుగు పడాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. పన్నుల వసూళ్లు పెరగటంలో కీలక భూమిక ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాత్మక సంస్కరణలేనని రిపోర్టు స్పష్టం చేస్తోంది. పన్ను ఎగవేతకు అడ్డుకట్ట వేయటంతో పాటు.. జీఎస్టీని సమర్థవంతంగా అమలు చేయటం.. డిజిటల్ లావాదేవీల్ని ప్రోత్సహించటంతో పన్ను వసూళ్లు పెరిగినట్లుగా తేల్చారు

రానున్న రోజుల్లో పన్ను వసూళ్లు మరింత పెరగటం ఖాయమని రిపోర్టు చెబుతోంది. అంతేకాదు 2026 ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి రానున్న నూతన ఆదాయ పన్ను చట్టం దేశ పన్నుల చరిత్రలో కీలక మలుపుగా మారుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. గతంతో పోలిస్తే పన్ను వసూళ్లలో పురోగతి




సాధించినప్పటికి.. డెవలప్ మెంట్ దేశాలతో పోలిస్తే భారత్ ఇంకా వెనుకబడి ఉందని చెప్పినా.. పలు ఇతర దేశాలతో పోలిస్తే మాత్రం పరిస్థితి మెరుగ్గా ఉందన్న విషయాన్ని వెల్లడించింది. యూరోప్ లోని జర్మనీలో ట్యాక్స్ టు జీడీపీ రేషియో ఏకంగా 38 శాతం ఉంటే.. అగ్రరాజ్యం అమెరికాలో 25.6 శాతంగా ఉంది. వీటితో పోలిస్తే భారత్ లో 19.6 శాతంగా ఉన్నట్లుగా రిపోర్టు పేర్కొంది. భారతదేశ జనాభా.. ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో రానున్న రోజుల్లో ఈ అంతరం తగ్గుతుందని ఈ రిపోర్టు అంచనా వేసింది. అదే సమయంలో ఆసియాలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలుగా పేర్కొనే హాంకాంగ్.. మలేషియా.. ఇండోనేషియా లాంటి వర్థమాన దేశాలతో పోలిస్తే పన్ను వసూళ్లలో భారత్ మెరుగైన పని తీరు కనబరుస్తుందని చెబుతున్నారు.

ఆసియాలోని వర్థమాన మార్కెట్లుగా చెప్పే హాంకాంగ్ లో పన్నువసూళ్లు 13.1 శాతంగా ఉంటే.. మలేషియాలోనూ 13.1 శాతం.. ఇండోనేషియాలో 12 శాతంతో పోలిస్తే భారత్ మెరుగైన స్థానంలో ఉన్నట్లుగా రిపోర్టు వెల్లడించింది. కరోనా వేళ పన్నుల ఆదాయం తగ్గినప్పటికీ.. ఆ తర్వాత భారత్ ఊహించిన దాని కంటే మిన్నగా పుంజుకున్నట్లుగా చెబుతున్నారు. ఏమైనా.. ఆర్థికంగా భారత్ మెరుగైన పని తీరును ప్రదర్శిస్తుందని మాత్రం చెప్పకతప్పదు. నిజానికి పన్ను వసూళ్లను మరింత సరళీకరిస్తే.. పన్ను రాబడులు మరింత పెరుగుతాయన్న మరో వాదన ఉంది. మరి.. దీనిపై ప్రభుత్వం ఫోకస్ చేయాల్సి ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# మైనస్ 30 డిగ్రీల చలితో అమెరికన్ల నిరసన.. ఎందుకంత ఆగ్రహం?




**హైదరాబాద్ పెన్ పవర్:** రోజుకో మాటతో ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న డొనాల్డ్ ట్రంప్.. విదేశాల్లోనే కాదు స్వదేశంలోనూ అయ్యగారి పాలనా నిర్ణయాలపై అమెరికన్లు పలువురు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అక్రమ వలసల్ని గుర్తించటం.. వారి మీద చర్యలు తీసుకోవటాన్ని ఎవరూ తప్పు పట్టరు. కానీ.. ఆ పేరుతో ప్రదర్శించే దుర్మార్గం అంతకంతకూ ఎక్కువ అవుతోంది. అధికారుల తీరుతో అమాయక ప్రజల ప్రాణాలు పోతున్న వైనంపై అమెరికన్లు వేలాదిగా స్పందించారు. తమ ఆగ్రహాన్ని వెళ్లగక్కుతూ మైనస్ 30 డిగ్రీల వణికించే చలలో వేలాది మంది రోడ్ల మీదకు వచ్చిన వైనం ఇప్పుడు సంచలనంగా మారింది.ట్రంప్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఇమిగ్రేషన్ విధానాలపై అమెరికాలో పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మిన్నసోటా రాష్ట్ర రాజధాని మిన్నియాపొలిస్ లో గడిచిన కొద్దిరోజులుగా ఇమిగ్రేషన్ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్నారు అమెరికన్లు. నిరసన తెలుపుతున్న నిరసనకారులపై డిపార్ట్ మెంట్ ఆఫ్ హోమ్ లాండ్ సెక్యూరిటీ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 51 ఏళ్ల వ్యక్తి మరణించారు. ఈ వైనం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహానికి గురయ్యేలా చేసింది.ఈ వ్యవహారంపై మిన్నెసోటా గవర్నర్ టిమ్ వాల్జ్ సైతం అసంత్రప్తిని వ్యక్తం చేస్తూ.. ట్రంప్ నేత్రత్వంలోని ప్రభుత్వం వలసదారులపై వ్యవహరిస్తున్న తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దారుణ ఘటన జరిగిన వెంటనే వైట్ హైస్ అధికారులతో తాను మాట్లాడానని.. వలసదారుల అణిచివేతను వెంటనే నిలిపివేయాలని కోరినట్లుగా ఎక్స్ లో పోస్టు పెట్టారు.అదే సమయంలో ఇమిగ్రేషన్ అధికారులు కాల్పులు జరపాల్సిన అవసరం ఎందుకు వచ్చిందన్న దానిపై స్పష్టత రాలేదు. ఇక్కడే మరో విషయాన్ని ప్రస్తావించాలి. ఈ నెల (జనవరి) 7న కూడా ఈ తరహా విషాద ఉదంతం చోటు చేసుకుంది. 37 ఏళ్ల రెనీగుడ్ అనే మహిళ ఇమిగ్రేషన్ అధికారులు జరిపిన కాల్పుల్లో ప్రాణాలు పోగొట్టుకుంది. అప్పటి నుంచి అక్కడి ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ ఉదంతంపై నిరసన తెలుపుతున్నారు.

తాజాగా ఈ నిరసనలు తెలుపుతున్న వారిపై కాల్పులు జరపటం.. ఒకరు మరణించటంతో వారి ఆగ్రహం కట్టలు తెంచుకుంది. మైనస్ 30 డిగ్రీల దారుణ ఉష్ణోగ్రతల్ని సైతం లెక్క చేయకుండా వేలాది మంది రోడ్ల మీదకు వచ్చి కాల్పుల ఉదంతంపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ ఉదంతం ఆ దేశంలోని పలు రాష్ట్రాల్లోని వారిని ఆకర్షిస్తోంది. ఈ నిరసనలు రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# చింతకాయల విజయ్ తీవ్ర వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:** స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుమారుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఐటీడీపీ కో-కన్వీనర్ చింతకాయల విజయ్ సొంత పార్టీ కార్యకర్తలపై భగ్గుమన్నారు. విపక్షం వైసీపీ నేతలు, కార్యకర్తలతో మాట్లాడుతున్నారంటూ కొందరు కార్యకర్తలపై విజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో వైసీపీ



నాయకులు తమను అన్నివిధాలుగా ఇబ్బందులు పెట్టారని, అవి మరచిపోయి రాజకీయం కోసం ఇప్పుడు వారితో మాట్లాడటం సరికాదని వ్యాఖ్యానించారు. ఒకానొక దశలో సహనం కోల్పోయి కార్యకర్తలపై పరుష వ్యాఖ్యలు చేశారు. ఓ బహిరంగ సభలో విజయ్ మాట్లాడిన వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. పార్టీలో తీవ్ర చర్చకు దారితీసింది.స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ ప్రస్తుతం అనకాపల్లి జిల్లా రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. గత ఎన్నికల్లో ఆయన అనకాపల్లి ఎంపీగా పోటీ చేయాలని భావించారు. అయితే మిత్రపక్షం బీజేపీకి ఆ స్థానం కేటాయించడంతో విజయ్ చివరి నిమిషంలో పోటీ నుంచి తప్పుకున్నారు. ఇక సొంత నియోజకవర్గం నర్సీపట్నంలో పార్టీ కార్యక్రమాలు అన్నీ విజయ్ కనుసన్నల్లోనే జరుగుతున్నాయి. ఆయన తండ్రి అయ్యన్నపాత్రుడు రాజ్యాంగబద్ధ పదవిలో ఉండటంతో నియోజకవర్గంలో రాజకీయ కార్యకలాపాలు అన్నీ విజయ్ పర్యవేక్షిస్తున్నారు.ఇక తాజాగా ఆయన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి విజయ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నాయి. “సిగ్గు, లజ్జ లేకుండా వైసీపీ వాళ్లతో మాట్లాడుతున్నారు” అంటే ఆగ్రహం వ్యక్తం చేసిన విజయ్ మానవత్వం ఉంటే వైసీపీ వారితో మాట్లాడరని స్పష్టం చేశారు. “గతంలో పక్కపార్టీ వారితో మాట్లాడేవారమని, వారి పెళ్లిళ్లు, వేడుకలకు వెళ్లేవారమని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో వైసీపీ వారు మనల్ని అన్నిరకాలుగా ఇబ్బందులు పెట్టారు. ఎఫ్ఐఆర్లు వేశారు, కేసులు పెట్టారు, ఆడవాళ్లని సైతం రోడ్డుపైకి లాగారు. అలాంటి వారితో ఎలా మాట్లాడతారు. నాకు అన్నీ తెలుస్తున్నాయి. ఇంకోసారి అలా మాట్లాడే వారిని వంగో బెట్టి తన్నేస్తా” అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.“మీ అందరికీ ఒకటే చెబుతున్నా, నిజంగా మగతనంతో రాజకీయం చేయాలి. రాజకీయాల కోసం అన్నీ మరచిపోతామా? నాకు అన్నీ తెలుస్తున్నాయి. ఎవడెవడు మాట్లాడుతున్నాడు. ఆ ఊరు పోయినా, పంచాయతీ పోయినా ఫర్వాలేదు.. కానీ ఒకటే చెబుతున్నా వెన్నుపోటు పొడిచేవాడిని క్షమించేది లేదు. వెన్నుపోటు పొడిచేవాడి పేగులు తీసి రోడ్డుపై పడేస్తా. నా రక్త సంబంధీకులు అయినా ఫర్వాలేదు. వెన్నుపోటు పొడిస్తే జీవితంలో క్షమించేదే లేదు.” అంటూ విజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని విజయం కోసం ఏ ఒక్కరూ వైసీపీ వారితో సంబంధాలు పెట్టుకోవద్దంటూ విజయ్ స్పష్టం చేశారు. గెలవకపోయినా పర్వాలేదని, రాజకీయాల్లో ఓటమి కూడా ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు.

తనకు గెలుపు కన్నా పార్టీ ముఖ్యమని విజయ్ వ్యాఖ్యానించారు. నాకు సీటు ఇవ్వలేదు. అలాగని పార్టీ మారలేదు. నాన్న చెప్పినట్లే చెబుతున్నా.. చచ్చే వరకు నాది ఇదే పార్టీ అంటూ భావోద్వేగాన్ని వ్యక్తం చేశారు. ఆరేళ్ల నుంచి చెబుతున్నా, ఎవరూ నమ్మడం లేదు. పంచాయతీ ఎన్నికలు వస్తున్నాయని మాట్లాడేస్తారా? ఏంటీ రాజకీయం. చీరకట్టుకుని ఇంట్లో ఉండిపోండి. ఓడిపోతే పోతాం.. ఓడిపోవడం సహజం, ఆత్మాభిమానం తాకట్టు పెట్టుకోవద్దు. మీరు మంచిపని చేస్తున్నారా? లేదా? అని ఆత్మ విమర్శ చేసుకోండంటూ కార్యకర్తలకు హితవు పలికారు. ఈ మధ్య కొందరిని పార్టీలోకి తీసుకున్నాం, వారెవరూ గతంలో మనకు వెన్నుపోటు పొడవలేదు. వెన్నుపోటు పొడిస్తే పది వేల ఓట్లు ఉన్నా దగ్గరకు రానీయం అంటూ తేల్చిచెప్పారు. ఇక తాను రాజకీయాలను ఏమోషన్ గా తీసుకుంటున్నానని అంటున్నారని, నిజంగానే తనకు రాజకీయం ఏమోషనే, మంత్రి నారా లోకేశ్ దారిలోనే నేను రాజకీయాన్ని ఏమోషన్ తో చూస్తున్నా అంటూ టీడీపీ యువనేత విజయ్ కుండబద్దలు కొట్టారు.

## ప్రభుత్వ సలహాదారుగా నెలకు రూ.4.50 లక్షలు!!

# అనూహ్య నిర్ణయం తీసుకున్న డాక్టర్ మంతెన

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు తన పదవిపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం తనను గౌరవించి ఇచ్చిన పదవిపై సంతోషం వ్యక్తం చేసిన మంతెన ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన పదవిపై తన అభిప్రాయాన్ని స్పష్టం చేశారని అంటున్నారు. డాక్టర్ మంతెన అభిప్రాయాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు షాక్ తిన్నారని, ఈ విషయంలో మంతెన అభిప్రాయాన్ని మార్చుకోవాలని ఒత్తిడి చేసినట్లు చెబుతున్నారు. సీఎం పట్టుబడట్టడంతో ప్రభుత్వ సలహాదారు పదవికి డాక్టర్ మంతెన కొన్ని నిబంధనలు, షరతలు విధించినట్లు ప్రచారం జరుగుతోంది.గత ఏడాది డిసెంబరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబును ప్రముఖ యోగా, ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు కలిశారు. సీఎం ఆహ్వానం మేరకు ఉండవల్లిలో సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ మంతెన 35 ఏళ్లుగా అందిస్తున్న సేవలను ప్రశంసించారు. అంతేకాకుండా ఆయన సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సూచించారు. తెలుగు ప్రజలకు ప్రివెంటివ్ హెల్త్, యోగా, నాచురోపతి రంగాలలో డాక్టర్ మంతెనకు అనుభవం ఉంది ఆయన అపారమైన సేవలు, అనుభవాన్ని గుర్తించిన సీఎం ప్రజలకు ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి సంజీవని ప్రాజెక్టు అమలు చేస్తోందని, ఈ ప్రయత్నంలో డాక్టర్ మంతెన సత్యనారాయణరాజు సలహాలు, సూచనలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అందువల్ల, యోగా, నాచురోపతి విభాగం నుంచి ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించాలని ఆయన డాక్టర్ రాజును ఆహ్వానించారు. వెనువెంటనే డాక్టర్ మంతెనను ఆరోగ్య విభాగంలో ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. అయితే ప్రకృతి వైద్యంతో ప్రజలకు సేవ చేస్తున్న డాక్టర్ మంతెన సత్యనారాయణరాజు వ్యక్తిగతంగా కొన్ని నియమాలు విధించుకున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి అప్పటికప్పుడు తెలియజేయలేకపోయారు. తాజాగా సీఎం చంద్రబాబును కలిసి తనకు ఇచ్చిన గౌరవంపై ధన్యవాదాలు తెలిపారు.అదే సమయంలో తన వ్యక్తిగత నియమాలను సీఎం చంద్రబాబుకు వివరించిన డాక్టర్ మంతెన ప్రభుత్వ సలహాదారు పదవి వద్దని విన్నవించినట్లు సమాచారం. అదే సమయంలో ప్రభుత్వానికి వెనుక నుంచి అవసరమైన సలహాలు సూచనలు చేస్తానని హామీ ఇచ్చారు. అయితే డాక్టర్ మంతెన వాదనను సీఎం చంద్రబాబు తిరస్కరించినట్లు చెబుతున్నారు. ఎలాంటి పదవి లేకుండా చెప్పే సలహాలకు విలువ ఉండదని, పదవి తీసుకుని ప్రజల ఆరోగ్యంపై సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందేనని సీఎం ఒత్తిడి చేసినట్లు చెబుతున్నారు. హోదా లేకపోతే మాటలకు గౌరవం ఉండదని, ఆచరణలోకి వెళ్లదని, పదవిలో ఉండి చెబితే అమలుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఒత్తిడికి డాక్టర్ మంతెన తలొగ్గినట్లు చెబుతున్నారు.

అయితే తన సిద్ధాంతాలకు వ్యతిరేకంగా నడుచుకోలేనని చెబుతూనే సీఎం చంద్రబాబుపై ఉన్న గౌరవంతో సలహాదారు పదవి తీసుకోడానికి డాక్టర్ మంతెన అంగీకరించినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో ఆ పదవి ద్వారా వచ్చే అన్నిరకాల ప్రయోజనాలను తిరస్కరించారని అంటున్నారు. అంటే కేవలం సలహాదారుగా కొనసాగేందుకు అంగీకరించిన డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు ఆ పదవి ద్వారా సంక్రమించే హోదా, వేతనాలు, రవాణా సదుపాయాలను తీసుకోరాదని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ సలహాదారు పదవిలో ఉంటే నెలకు రూ.2 లక్షల జీతం, పీఏ, పీఎస్, ఓఎస్, డ్రైవర్ జీతాల కింద మరో రూ.70 వేలు అలవెన్సు, వెహికిల్ అలవెన్సు కింద రూ.60 వేలు, మొబైల్ ఫోన్ కనెక్షన్, దేశ, విదేశీ పర్యటన భత్యాలతో కలిపి నెలకు రూ.4.50 లక్షలు ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ సౌకర్యాలు అన్నింటిని వదులుకుని కేవలం సలహదారు పదవిలో కొనసాగడానికి మాత్రమే డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు అంగీకరించారని ప్రభుత్వం తాజాగా ప్రకటించింది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# వీరే ఈ ఏడాది పద్మశ్రీలు.. తెలంగాణ నుంచి ఇద్దరు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏటా మాదిరిగానే గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. భారత నాలుగో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీకి ఈసారి 45 మందిని ఎంపిక చేసింది. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణకు రెండు పురస్కారాలు దక్కినా, ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఒక్కరికీ రాలేదు. తమిళనాడు నుంచి ఏకంగా ఐదుగురిని అవార్డు వరించింది. తెలంగాణలో.. హైదరాబాద్ కు చెందిన డాక్టర్ కుమారస్వామి తంగరాజ్ తో పాటు మామిడి రామారెడ్డిలను పద్మశ్రీ వరించింది. వీరిలో కుమారస్వామి సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మైక్రో బయాలజీ (సీసీఎంబీ) శాస్త్రవేత్త. 30 ఏళ్లుగా ఈ ప్రతిష్ఠాత్మక సంస్థలో విధులు నిర్వర్తిస్తున్నారు. అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచారు. మనుషుల పరిణామ క్రమం, జన్యు సంబంధ వ్యాధులపై పెద్దఎత్తున పరిశోధనలు చేశారు. మరోవైపు రామారెడ్డి పశు సంవర్ధక, పాడిపరిశ్రమలో చేసిన ప్రయత్నాలకు పురస్కారం దక్కింది. ఇక పురస్కారాల పూర్తిజాబితా విడుదల కావాల్సి ఉంది. మొత్తం 54 మందికి పద్మశ్రీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

**రాష్ట్రాల వారీగా ఇలా...**

అంకెగౌడ, సురేశ్ హన్గవాడి (కర్ణాటక), అర్మిడ ఫెర్నాండెజ్, బ్రికల్యాభట్, రఘువీర్ తుకారాం ఖేడ్కర్ (మహారాష్ట్ర), భగవాన్ దాస్ రాయికర్, కైలాశ్ చంద్రపంత్ (మధ్యప్రదేశ్), బ్రిజ్ లాల్ భట్ (కశ్మీర్), బుద్రి తాటి (ఛత్తీస్ గఢ్), చరణ్ హెంబ్రామ్ (ఒడిశా), చిరంజిలాల్ యాదవ్ (ఉత్తర్ ప్రదేశ్), ధార్మిక్ లాల్ చునిలాల్ పాండ్యా (గుజరాత్), గఫ్రుద్దీన్ మెవాటి జోగి (రాజస్థాన్), హాలీవార్ (మేఘాలయ), ఇంద్రజిత్ సింగ్ సిద్దు (చండీగఢ్), కె.పజ్నీవెల్ (పుదుచ్చేరి), ఖేమ్రాజ్ సుంద్రియాల్ (హరియాణా), కొల్లాక్కయిల్ దేవకి అమ్మాజీ (కేరళ), మహేంద్ర కుమార్ మిశ్రా (ఒడిశా), మిర్ హాజీభాయ్ కసమ్ బాయ్ (గుజరాత్), మోహన్ నాగర్ (మధ్యప్రదేశ్), నరేష్ చంద్రవర్మ(త్రిపుర), నీలేష్ చంద్ర మండేవాలా (గుజరాత్), నూరుద్దీన్ అహ్మద్ (అసోం), ఒతువర్ తిరుత్తణి స్వామినాథన్ (తమిళనాడు), పద్మ గుర్మీత్ (లద్దాఖ్), షోకిలా లెక్తెపి (అసోం), పుణ్యమూర్తి నటేషణ్ (తమిళనాడు), ఆర్.క్రిష్ణన్ (తమిళనాడు), రఘుపత్ సింగ్ (యూపీ), రాజ స్తపతి కలియప్ప గౌండర్ (తమిళనాడు), రామచంద్ర గోడ్బలే (చత్తీస్‌గఢ్), ఎస్జీ సుశీలమ్మ (కర్ణాటక), సంగ్యుసంగ్ పొంగెరన్ (నాగాలాండ్), షఫీషాక్ (కశ్మీర్), దేవ్బా లాడ్ (మహారాష్ట్ర), శ్యాంసుందర్ (యూపీ), సింహాచల్ పాత్రో(ఒడిశా), టాగరామ్ భీల్ (రాజస్థాన్), తేచి గుబిన్ (అరుణాచల్ ప్రదేశ్), తిరువర్రూర్ భక్తవత్సలం (తమిళనాడు), విశ్వబంధు (బిహార్), ముమ్నామ్ జాత్ర సింగ్ (మణిపూర్).

# ప్రపంచాన్ని ట్రంప్ వణికిస్తుంటే.. పెద్దన్నను ప్రకృతి షాకిస్తోంది



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏ ముహూర్తంలో డొనాల్డ్ ట్రంప్ ను రెండోసారి అమెరికాకు అధ్యక్షుడిగా అమెరికన్లు ఎన్నుకున్నారో కానీ.. అప్పటి నుంచి ప్రపంచ దేశాలకు ఆయనో పెద్ద పీడగా మారారు. అమెరికా ఫస్ట్ పేరుతో ఆయన చేస్తున్న చేష్టలు.. తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచానికి కొత్త తిప్పలు తీసుకొస్తున్న పరిస్జితి. ఇటీవల కాలంలో ఎప్పుడూ లేని విధంగా అగ్రరాజ్య అధిపతి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అభినవ తుగ్లక్ మాదిరి ఆయన నిర్ణయాలు ఉంటున్నాయన్న విమర్శలు అంతకంతకూ పెరుగుతున్నాయి.అమెరికా శ్రేయస్సు కోసం.. దాని భవిష్యత్తు కోసం అవసరమైతే తాము కోరుకున్న ఏ దేశమైనా తమలో కలిసిపోవాలి.. తమ పాదాక్రాంతం కావాలన్నట్లుగా ఆయన వ్యాఖ్యలు వెగటు పుట్టిస్తున్నాయి. నిలకడ లేని విధానాలు.. నిర్ణయాలతో ప్రపంచ దేశాలు ఆగమాగం అవుతున్న పరిస్థితి. ఇలా ప్రపంచాన్ని ట్రంప్ వణికిస్తుంటే.. ఆ దేశాన్ని మాత్రం ప్రకృతి గజగజలాడేలా చేస్తోంది. ఊహించని రీతిలో చోటు చేసుకున్న వాతావరణ మార్పులు అమెరికాకు షాకులుగా మారాయి. భారీ మంచు తుఫాను ఆ దేశాన్ని వణికిస్తోంది.దేశంలోని పలు ప్రాంతాల్లో.. భారీ మంచు ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. మొత్తం 50 రాష్ట్రాల సముదాయమైన అమెరికాలో ప్రస్తుతం 18 పైగా రాష్ట్రాలు మంచు తుఫానుతో తీవ్రంగా ప్రభావితమవుతోంది. దేశ వ్యాప్తంగా దాదాపు 20 కోట్ల మంది ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. మంచు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బయట మొత్తం అడుగుల లోతున మంచు పేరుకుపోయింది. దీంతో జనజీవనం స్తంభించి పోయిన పరిస్థితి. పద్దెనిమిది రాష్ట్రాల్లో వాతావరణ అత్యవసర పరిస్థితిని విధించారు.ఫెర్న్ గా పేర్కొంటున్న ఈ తుఫాను ఆర్కిటిక్ బ్లాస్ట్ వల్ల ఉత్తర ధ్రువం నుంచి వీస్తున్న అతి శీతల గాలులే కారణంగా చెబుతున్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో దీని తీవ్రత మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అతి తీవ్రమైన తుఫానుగా వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఆ దశాబ్దంలోనే అత్యంత దారుణమైన తుఫానుగా మారినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటున్నారు. దీంతో అక్కడి ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.ఎంతో అత్యవసరమైతే తప్పించి ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావొద్దన్న హెచ్చరికల్ని స్థానిక ప్రభుత్వాలు జారీ చేశాయి చాలా రాష్ట్రాల్లో విమాన సర్వీసులు ఆపేశారు. దాదాపు 10 వేల విమానాల సర్వీసులు నిలిచిపోయాయి. చాలా రాష్ట్రాల్లో స్కూళ్లు.. కాలేజీలకు సెలవులు ప్రకటించారు. నిత్యవసర వస్తువుల కోసం ప్రజలు ఎగబడటంతో దుకాణాల్లో వస్తువులు ఖాళీ అయిపోయాయి. అత్యవసర సేవలకు అంతరాయం ఏర్పడిన పరిస్థితి.ఓక్లహోమా నుంచి బోస్టన్ దాకా 1500 మైళ్ల మేర తీవ్ర తుఫానుకు ప్రభావితమైన పరిస్థితి. నార్త్ డకోటాతో సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు మైనస్ 20 నుంచి మైనస్ 40కు పడిపోయాయి. దీంతో వాహనాలు కూడా నడవని పరిస్థితి. టెక్సాస్ నుంచి వర్జీనియా వరకు భారీగా కురుస్తున్న మంచుతో అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ మొదలు కొని వాణిజ్య రాజధాని న్యూయార్క్ సైతం మంచులో కూరుకుపోయిన పరిస్థితి.అతి శీతల గాలులు భారీగా వీస్తున్న నేపథ్యంలో చాలా చోట్ల చెట్లు.. కరెంటు స్తంభాలు నేలకు ఒరుగుతున్నాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నపరిస్థితి. చలి తీవ్రతకు తాళలేక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్క శుక్రవారమే అమెరికా వ్యాప్తంగా 95 వేలకు పైగా కరెంటు కోతలు నమోదయ్యాయి. వీటిల్లో 37 వేలకు పైనే టెక్సాస్ లో చోటు చేసుకున్నాయి. మొత్తంగా ప్రకృతి కన్నెర్ర అగ్రరాజ్యాన్ని.. అగ్రరాజ్య ప్రజల్ని వణికిపోయేలా చేస్తున్న పరిస్థితి.

# పూలు కురవలేదు కానీ వీరి పెళ్లిలో మంచు కురిసింది.. సో స్పెషల్

**హైదరాబాద్ పెన్ పవర్:** శుక్రవారం వసంత పంచమి వేళ.. ఈ ఆలయంలో పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని ప్రారంభించాలని భావించిన పలువురు అందుకు తగ్గట్లే ప్లాన్ చేసుకున్నారు.రీల్ సీన్ కు ఏ మాత్రం తగ్గని ఈ రియల్ సీన్ ను.. రానున్న రోజుల్లో ఏదైనా సినిమాలోకి ఇట్టే వాడేయొచ్చు. విన్నంతనే చలి వణుకు పుట్టొచ్చు కానీ.. మొత్తం చదివిన తర్వాత మాత్రం ఈ తరహాలో పెళ్లి చేసుకోవాలంటే కోట్లాది రూపాయిలు ఉన్నా కుదరదు.. కేవలం ప్రకృతి మాత్రమే ఈ తరహా స్క్రిప్ట రాస్తుందని చెప్పాలి. పరమ శివుడు.. పార్వతిలు స్వయంగా పెళ్లి చేసుకున్నట్లుగా చెప్పే ప్రదేశంగా ఉత్తరాఖండ్ లోని జంగల్ చట్టిలోని త్రియుగినారాయణ టెంపుల్ ఫేమస్. అందుకే.. కొత్తగా పెళ్లిళ్లు చేసుకోవాలని అనుకునేవాళ్లు.. ఈ ఫేమస్ ఆలయంలో పెళ్లిళ్లు చేసుకోవటానికి ఆసక్తిని చూపుతుంటారు.శుక్రవారం వసంత పంచమి వేళ.. ఈ ఆలయంలో పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని ప్రారంభించాలని భావించిన పలువురు అందుకు తగ్గట్లే ప్లాన్ చేసుకున్నారు. ఇందులో భాగంగా పలు జంటలు.. వారి కుటుంబ సభ్యులు ఈ గుడడికి ప్రయాణమయ్యారు. అయితే.. ఇటీవల కాలంలో భారీగా కురుస్తున్న మంచుతో అక్కడి రోడ్లు మొత్తం బ్లాక్ అయ్యాయి. పెద్ద ఎత్తున ట్రాఫిక్ జాం నెలకొంది. దీంతో ముందుకు వెళ్లలేని పరిస్థితి. ఓవైపు దట్టంగా కురుస్తున్న మంచు. మరోవైపు ఎంతకూ ముందుకు కదలని వాహనాలు. ముహూర్తం ముంచుకొస్తున్న వేళలో.. వధూవరులు, వారి కుటుంబ సభ్యులు తాము ప్రయాణిస్తున్న వాహనాల్ని విడిచి పెట్టి.. ఆలయానికి నడుచుకుంటూ వెళ్లారు. భారీగా మంచు కురిసే వేళలో.. పెళ్లి చేసుకున్నాయి కొన్ని జంటలు. అలాంటి కోవలోకే వస్తుంది మేరఠ్ కు చెందిన సూరజ్.. దీక్షల పెళ్లి. సాధారణంగా ఘనంగా పెళ్లిళ్లు చేసుకునే వేడుకల్లో పూల వర్షం కురిపిస్తుంటారు. అయితే.. ఇది ప్రకృతి రాసిన స్క్రిప్ట కావటంతో పూలకు బదులు..
మంచు తుంపరులుగా కురిసి.. అక్కడి వారందరికి జీవితంలో మర్చిపోలేని అనుభవాన్ని.. అనుభూతిని మిగిల్చింది. ఈ పెళ్లిని తమ జీవితంలో మర్చిపోలేమని.. పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పెళ్లికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



# అనంతపురం జిల్లాకు ఏమైంది? 3 రోజులుగా కాకులు.. పావురాలు చనిపోతున్నాయి



**హైదరాబాద్ పెన్ పవర్:** అనూహ్యంగా చోటు చేసుకుంటున్న ఉదంతాలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఎందుకు జరుగుతున్నాయి? ఎలా జరుగుతున్నాయో అర్థం కాక సామాన్యులు తల పట్టుకుంటున్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి ఘటనల్ని తాము చూడలేదని చెబుతున్నారు. ఏపీలోని అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పావురాలు.. కాకులు ఇట్టే కిందకు పడి చనిపోతున్నాయి. అప్పటివరకు బాగున్నట్లే బాగుండి.. ఒక్కసారిగా చెట్ల మీద నుంచి పడి చనిపోతున్న విషాద ఉదంతాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. అనంతపురం జిల్లా శ్రీక్రిష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల నుంచి పదుల సంఖ్యలో పావురాలు.. కాకులు చనిపోతున్న వైనం ఆందోళనకు గురి చేస్తోంది. ఎస్కేయూకు సమీపంలోని వనమిత్ర అటవీ ఉద్యాన పరిసరాల్లో పావురాలు సైతం ఇదే తరహాలో చనిపోతున్నాయి. అకస్మాత్తుగా చెట్ల మీద నుంచి కిందకు పడిపోతున్న వైనం ఆందోళనకు గురి చేస్తోంది.ఈ వరుస ఉదంతాలతో సామాన్యులు హడలిపోతున్నారు. ఈ నేపథ్యంలో శ్రీక్రిష్ణ దేవరాయల విశ్వవిద్యాలయం వృక్ష.. జంతుశాస్త్ర విభాగాలకు చెందిన ప్రొఫెసర్లు స్పందిస్తున్నారు. ఏఎన్ఎన్ ఇన్ ఫ్లూయెంజా వైరస్ కారణంగా ఈ పక్షులు చనిపోతున్నట్లుగా చెబుతున్నారు. చనిపోయిన కాకులు.. పావురాల్ని చేతులతో ముట్టుకోవద్దని.. వాటిని తాకితే శ్వాసకోశ.. కళ్లకలక లాంటి సమస్యలు తలెత్తే వీలుందని హెచ్చరిస్తున్నారు.ఇలా చనిపోయిన పక్షుల్ని నేరుగా తాకకుండా ఏదైనా వస్తువు సాయంతో గుంతలు తీసి.. అందులో పూడ్చేయాలని.. ఆ వస్తువుల్ని మళ్లీ వాడకుండా జాగ్రత్తలు తీసుకోవటం మంచిదని చెబుతున్నారు. లేదంటే.. వాటిని దహనం చేయటం కూడా మంచిదేనని సూచన చేస్తున్నారు.

# కారు ఆపకుండా వెళ్లిపోయిన హోంమంత్రి.. స్పాట్ నుంచే మాజీ ఎమ్మెల్యే ఫోన్..

**హైదరాబాద్ పెన్ పవర్:** అనకాపల్లి జిల్లాలో టీడీపీ అంతర్గత రాజకీయాలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా హోంమంత్రి అనిత వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పార్టీ నేతలు ఆ విషయాన్ని ఆమెకు ఫోన్ చేసి మరీ చెప్పేస్తున్నారు. మమ్మల్ని అవమానిస్తారా? అంటూ ఆగ్రహంతో ఊగిపోతున్నారు. మంత్రి అనకాపల్లి పర్యటన సందర్భంగా ఆదివారం చోటుచేసుకున్న ఓ సంఘటనకు సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ప్రస్తుతం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. ఆదివారం అనకాపల్లి వచ్చిన హోంమంత్రి అనితతో మాట్లాడేందుకు ఆయన ప్రయత్నించగా, మంత్రి కారు ఆపకుండా వెళ్లిపోయారు. ఈ విషయమై ఆయన నేరుగా హోంమంత్రికే ఫోన్ చేసి నిరసన వ్యక్తం చేశారు.
హోంమంత్రి అనితకు ఫోన్ చేసిన మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తమకు ఎదురవుతున్న అవమానాలపై ఏకరువు పెట్టారు. తాను ఎమ్మెల్యేని కాదన్న ఆలోచనతో చిన్నచూపు చూస్తారా? అంటూ సూటిగా ప్రశ్నించారు. తాను సహచర నేతలతో కలిసి మీతో మాట్లాడేందుకు రోడ్డుపై వేచి ఉన్నామని, కారు ఆపుతుండగా, డ్రైవర్ వెళ్లిపోవడం ఏంటని మంత్రికి ఫోన్ లో నిలదీశారు. అటువైపు నుంచి హోంమంత్రి మాట్లాడుతూ మిమ్మల్ని చూడలేదని, చూస్తే అలా వెళ్లిపోయేదాన్ని కాదని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ విషయమై మరింత ఘాటుగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ తాము మిమ్మల్ని తప్పు పట్టడం లేదని, మీ సిబ్బంది తీరు సరిగా లేదంటూ చెబుతున్నామని వ్యాఖ్యానించారు.
అనకాపల్లిలో టీడీపీ నేతలకు విలువ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీ ఎమ్మెల్యే పీలా. ప్రభుత్వ కార్యక్రమాలపై తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు. ఇటీవల అడ్డురోడ్డు డివిజన్ కార్యాలయం ప్రారంభించిన సమయంలో తమకు సమాచారం ఇవ్వలేదని ఆక్రోశం వ్యక్తం చేశారు. ముగ్గురు మంత్రులు పర్యటించిన ఆ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడికి సమాచారం ఇవ్వరా? అంటూ నిలదీశారు. పార్టీ పరువు పోతుందనే ఉద్దేశంతో



తాము మంత్రుల పర్యటనకు రావాల్సివచ్చిందని వ్యాఖ్యానించారు. పరిస్థితి ఇలానే ఉంటే తాము అధినేత చంద్రబాబు వద్దే తేల్చుకుంటామని హెచ్చరించారు. మమ్మల్ని అన్నిరకాలుగా అవమానిస్తున్నారని, రోడ్డుపైకి లాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి అనకాపల్లి ఉత్సవాలకు పాసులు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.
హోంమంత్రి అనిత, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఫోన్ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మంత్రితో మాజీ ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడుతుండగా, అక్కడే ఉన్న కార్యకర్త ఎవరో ఆ వీడియోను రికార్డు చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. వీడియోలో మంత్రి అనిత మాట్లాడిన మాటలు కూడా స్పష్టంగా వినిపిస్తున్నాయి. ఇక గత ఎన్నికల్లో జనసేన నేత కొణతాల రామకృష్ణకు అనకాపల్లి సీటును కేటాయించారు. దీంతో చివరి నిమిషంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పోటీ నుంచి తప్పుకోవాల్సివచ్చింది. మరోవైపు పార్టీ అధికారంలోకి వచ్చిన నుంచి తనకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని మాజీ ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏడాదిన్నర తర్వాత తన ఆగ్రహాన్ని బహిరంగంగా వ్యక్తపరచడం చర్చనీయాంశంగా మారింది.

# చిన రాజప్పతో ముద్రగడ భేటీ...రాజకీయ సంచలనమేనా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** ముద్రగడ పద్మనాభం వైసీపీలో కీలక నేతగా ఉన్నారు. ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ మెంబర్ గా వ్యవహరిస్తున్నారు. నిమ్మకాయల చినరాజప్ప గత టీడీపీ హయాంలో హోం మంత్రిగా ఉన్నారు. 2019లో వైసీపీ వేవ్ ని సైతం తట్టుకుని గెలిచారు. 2024 ఎన్నికల్లో మళ్ళీ గెలిచినా ప్రస్తుతం ఆయన ఎమ్మెల్యేగానే ఉన్నారు. మంత్రి పదవులు ఏపీ దక్కలేదు. ఇదిలా ఉంటే ముద్రగడ ఆదివారం నేరుగా నిమ్మకాయల చినరాజప్ప ఇంటికి వెళ్ళి ఆయనతో భేటీ కావడం రాజకీయంగా సంచలనం అయింది.

**రెండు పార్టీల నేతలుగా :**

ఈ ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారుగా ఉన్నా రెండు పార్టీలకు చెందిన నేతలుగా ఉన్నారు. ఏపీలో చూస్తే వైసీపీ టీడీపీల మధ్య అగ్గి రాజుకున్న పరిస్థితి ఉంది. దాంతో ఎవరితో ఎవరు కలవాలని అనుకున్నా ఇబ్బందిగా మారుతోంది. గతంలో మాదిరిగా ఇతర పార్టీల నేతల ఇళ్లకు వెళ్ళి మాట్లాడుకోవడం మంతనాలు చేయడాలూ పూర్తిగా తగ్గిపోయాయి. దాంతో దాంతో ముద్రగడ వంటి ఒక కీలక నేత నేరుగా టీడీపీ కీలక నేతను కలవడాన్ని అంతా తలో విధంగా చూస్తున్నారు అని అంటున్నారు.

**మ్యాటర్ ఇదేనా :**

అయితే ఈ భేటీ స్నేహపూర్వకమైనదిగానే చెబుతున్నారు గత ఏడాది ముద్రగడ తీవ్ర అస్వస్తతకు గురి అయి ఆసుపత్రి పాలు అయ్యారు.



ఆ సమయంలో ఆయనను చూడడానికి ఆసుపత్రికి నిమ్మకాయల చినరాజప్ప వెళ్లారు, అయితే వైద్యుల సూచనల మేరకు ఆయనను చూడకుండానే వెనక్కి వచ్చేశారు. అయితే తనను చూడాలని వచ్చిన నిమ్మకాయల చినరాజప్పను ఆసుపత్రి నుంచి బయటకు వచ్చి ఆరోగ్యం కుదుటపడిన తరువాత ముద్రగడ తానే వెళ్ళి కలవాలని అనుకున్నారు. అయితే అది ఇన్నాళ్ళకు వీలు పడింది అని అంటున్నారు. దాంతో ఇది కేవలం ఒక సాధారణ భేటీగానే చూస్తున్నారు.

**కూటమిని ఓడించేందుకు :**

ఇదిలా ఉంటే 2024 ఎన్నికల ముందు వైసీపీలో చేరిన ముద్రగడ కూటమిని ఓడించందుకు తీవ్రంగా ప్రయత్నించారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ని ఎమ్మెల్యే కానీయను అని శపథం పట్టారు. అక్కడ వైసీపీ అభ్యర్ధిగా పోటీలో ఉన్న వంగా గీతకు ప్రచారం చేసారు. ఒకవేళ వైసీపీ ఓడిపోతే తన పేరుని పద్మనాభ రెడ్డిగా మార్చుకుంటాను అని కూడా చెప్పి మరీ ఆ విధంగానే చేశారు. మొత్తానికి కూటమికి గట్టి ప్రత్యర్ధిగా ఉన్న ముద్రగడ టీడీపీ సీనియర్ నేత మాజీ హోం మంత్రిని కలవడం అంటే రాజకీయంగా విశేషం అనే చెబుతున్నారు.

**పార్టీ బలోపేతానికి :**


ఇంకో వైపు చూస్తే గోదావరి జిల్లాలలో వైసీపీని బలోపేతం చేసే బాధ్యతలను ముద్రగడకు జగన్ అప్పగించారు. ఈ మధ్యనే తాడేపల్లికి వెళ్ళిన ముద్రగడ ఆయన కుమారుడు గిరితో జగన్ ఇదే విషయం మీద చర్చించారు అని ప్రచారం సాగింది. పైగా ముద్రగడ ఈ మధ్య ఆరోగ్య పరంగా కోలుకుని మళ్ళీ ప్రజా జీవితంలో యాక్టివ్ అవుతున్నారు. దాంతో పాటుగా కూటమి పాలనకు రెండేళ్ళ సమయం పూర్తి అవుతున్నందువల్ల ప్రజా వ్యతిరేకత నెమ్మదిగా వస్తోంది. దాన్ని క్యాష్ చేసుకోవాలని జగన్ దిశా నిర్దేశం చేస్తున్నారు. ఆ పనిలో చురుకుగా ఉన్న ముద్రగడ మధ్యలో నిమ్మకాయలను కలవడం మీదనే చర్చ సాగుతోంది. మరి ఈ స్నేహపూర్వకమైన భేటీ అయితే రాజకీయంగా వైరల్ అవుతోంది.

## విన్‌ఫాస్ట్ నుంచి ఎలక్ట్రిక్ టూవీలర్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** వియత్నాం ఈవీ కంపెనీ విన్‌ఫాస్ట్ ఈ ఏడాదే ఎలక్ట్రిక్ స్కూటర్లను తీసుకొస్తామని ప్రకటించింది. కంపెనీ తన తమిళనాడు ప్లాంట్‌లో ప్రత్యేకంగా టూ వీలర్ తయారీ లైన్‌ను ఏర్పాటు చేస్తోంది. ఏడాదికి 10 లక్షల యూనిట్లను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వియత్నాం ప్రముఖ ఈవీ తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ భారత్ లో తన సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటర్లను విడుదల చేయడానికి సిద్ధమవుతోంది. 2026 చివరి నాటికి లేదా పండుగ సీజన లో మార్కెట్లో రానున్నాయి. తమిళనాడులోని తూత్తుక్కుడి ప్లాంట్‌లో తయారయ్యే ఈ స్కూటర్లు..ఒక్కసారి ఛార్జ్ చేస్తే సుమారు 140 కిమీల పరిధిని అందించగలవు. సులభంగా మార్చుకోగల బ్యాటరీ టెక్నాలజీ ఉండే అవకాశం ఉంది.

## తిన్న వెంటనే నీళ్ళను తాగుతున్నారా?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆరోగ్యం మంచిగా ఉంటేనే మనం అన్ని పనులు చేసుకోగలుగుతాము. అలా ఉండాలంటే అది మన చేతుల్లోనే ఉంటుంది. మనకి పడని ఫుడ్స్ తిని కొత్త సమస్యలు తెచ్చుకోకండి. అయితే.. వీటిని తిన్నతర్వాత నీరు తాగడం అంత మంచిది కాదని పోషకాహార నిపుణులు వెల్లడించారు. మనం ఎంత ఆహారం తిన్నా కూడా మన శరీరం నీటిని మాత్రమే కోరుకుంటుంది. ఇంకా చెప్పాలంటే మనిషి శరీరంలో 70 శాతం నీరు ఉంటుంది. ఆహార పదార్థాలు ఎంత ముఖ్యమో అంతకి మించి నీరు కూడా అంతే అవసరం. కాబట్టి ఎవరైనా సరే శరీరానికి సరిపడా నీరు తీసుకుంటేనే వాళ్ళు ఆరోగ్యంగా ఉంటారు. అంతే కాదు, మనం రోజూ తీసుకునే ఆహార పదార్థాలు కూడా సరైనవిగా ఉండాలి. వాటిని తీసుకుని సరిపడా నీరును తాగకపోతే జీర్ణ సమస్యలు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. మనకి పడని ఫుడ్స్ తిని కొత్త సమస్యలు తెచ్చుకోకండి. శెనగలు చాలా మంది తింటుంటారు. ఎందుకంటే, వీటిలో పోషకాలు ఉంటాయి. ఇంకా చెప్పాలంటే వీటిలో ఫైబర్, ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. వీటిని తినడం వలన అవి తొందరగా జీర్ణం కావు. కాబట్టి, తిన్న వెంటనే నీటిని తాగకండి. శెనగలు తిన్న గంట తర్వాత మంచి నీళ్ళను తాగండి. డ్రై ఫ్రూట్స్ తిన్న తర్వాత నీళ్ళను తాగితే జీర్ణక్రియ పని తీరు మందగిస్తుంది. దీని వలన ఎంజైములు పని చేయకుండా అవుతాయి. ఆ తర్వాత కడుపు భారంగా అనిపిస్తుంది. కాబట్టి, కనీసం ఒక గంట విరామం ఇచ్చి నీరు తాగితే చాలా మంచిది. నిమ్మ, ద్రాక్ష, నారింజ వంటి పండ్లు పొట్ట సమస్యలకు దారి తీస్తాయి. వీటిని తిన్న తర్వాత వెంటనే నీరు తాగకూడదు. అలా చేస్తే కడుపులో గ్యాస్ ఎక్కువయ్యి వాంతులు అయ్యే అవకాశం ఉంది కాబట్టి అస్సలు తాగకండి. అందుకే వీటిని తిన్న తర్వాత గంట పాటు నీరు తాగొద్దు.బొప్పాయిలో విటమిన్ ఏ, సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇది జీర్ణక్రియకు చాలా మంచిది కానీ దీనిని తిన్న వెంటనే వాటర్ ను తాగితే కడుపు ఉబ్బరంతో పొట్ట సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి బొప్పాయిని తిన్న తర్వాత రెండు గంటల తర్వాత నీటిని తాగండి. పచ్చి పాలు అందరికీ జీర్ణం కావు పొట్టలో ఇబ్బంది స్టార్ట్ అయ్యి ఏం చేయాలో తెలియక వెంటనే నీళ్ళను తాగుతారు. ఇలా చేయకండి. దీని వల్ల జీర్ణ సమస్యలు ఎక్కువవుతాయి. రోజంతా విరోచనాలు అవుతూనే ఉంటాయి. కాబట్టి పాలు తాగిన తర్వాత రెండు గంటలు గ్యాప్ ఇచ్చి మంచి నీళ్ళను తీసుకోండి.

## ఇంట్లో తులసి మొక్క వాడిందా.. దరిద్రమే!




**హైదరాబాద్ పెన్ పవర్:** తులసి మొక్కను హిందువులు పవిత్రంగా భావిస్తారు. అయితే కొందరు ఇంట్లో వాడిపోయిన తులసి మొక్కలను ఎలా పడితే అలా పీకే పడేస్తుంటారు. కానీ ఇలా చేయడం ద్వారా వారి కుటుంబంపై వ్యతిరేక శక్తుల ప్రభావం పడే అవకాశం ఉంటుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు. తులసి మొక్కను హిందువులు తల్లిగా పూజిస్తారు. తులసికోటను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకుని నిత్యం పూజలు చేసి , ప్రదక్షిణాలు చేయటం హిందూ సాంప్రదాయం, ఆచారాల్లో ఒక భాగం. తులసి దళంతో భగవాన్ విష్ణువును , శ్రీకృష్ణుడిని ఎక్కువగా పూజిస్తారు. తులసిదళం లేకుండా విష్ణువు నుపూజిస్తే జీజీ పూజ అసంపూర్ణమని పండితులు చెబుతారు. తులసిదళం శుద్ధి , భక్తి , ఆరోగ్యానికి ప్రతీకగా భావించబడుతుంది. అయితే తులసిచెట్టు వాడి పోయి ఆకులు రాలి ఎండిపోతుంటే ఆ మొక్కను ఎలా తొలగించాలి, కొమ్మలను ఆకులను ఏమి చేయాలనే దానికి కొన్ని నియమాలను పండితులు చెబుతున్నారు. కొందరు తులసి మొక్కలు ఎండి పోతే సాయిబాబ ఆలయాల్లోకి తీసుకువెళ్లి అప్పగిస్తారు. ఆలా తీసుకువెళ్లే సమయంలోనూ పవిత్రంగా, నియమబద్ధంగా, భక్తి భావనతో ఆలయానికి తీసుకువెళ్లటం ద్వారా ఆ వాసుదేవుని కృపకు పాత్రులు కావటంతో పాటు శుభ ఫలితాలు లభిస్తాయని పండితులు చెబుతున్నారు.

## భర్త నిన్ను అనుమానించడానికి కారణం అదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** మేడమ్! నాకు వివాహమై 19 సంవత్సరాలవుతోంది. నా వయస్సు 35. మా వారికి నేనంటే చాలా ప్రేమ. ఆయనకు శ్రీఘ్రస్థలన సమస్య మొదట్నించీ ఉంది. మొదట్లో ఫర్వాలేదనిపించినా మెల్లగా అది ఎక్కువైంది. క్షణాల్లో స్థలనం అవుతోంది. సమస్య సెక్స్ కాదు. నాకు ఆయనే ముఖ్యం. ఆయన రెండేళ్లుగా నాతో సరిగా ఉండటం లేదు. అనుమానిస్తున్నారు. నాతో మాట్లాడరు. ఉద్యోగం సరిగా చేయరు. డాక్టర్‌ను కలుద్దామంటే రారు. డాక్టరు వద్దకు వెళ్ళి చికిత్స తీసుకోవడం నా ఆనందం కోసం కాదు. ఆయన బాధ తగ్గడం కోసం. కానీ, ఎంత చెప్పినా హాస్పిటల్‌కు రారు. ఏం చేయమంటారో చెప్పండి. నిజంగా ఈ సమస్య వల్ల ఇద్దరూ బాధపడుతున్నారు. భర్తకి సెక్స్ సమస్య ఉంటే భార్య అర్థం చేస్కోదని భర్తలు ఎందుకు అనుకుంటారు? ఇద్దరికీ సమస్య కదా. శీఘ్రస్థలన సమస్య జలుబు లాంటిది. ప్రపంచంలో కోటానుకోట్ల మంది పురుషులకి ఇది ఉంది. ఇది తగ్గని సమస్య ఏ మాత్రమూ కాదు. శీఘ్రంగా అంటే త్వరగా అయ్యే స్థలనాన్ని ఆపి, అవగస్తంభన కాలాన్ని పెంచే సెక్స్ థెరపీలో కొన్ని అద్భుతమైన టెక్నిక్స్ సాధన చేస్తే సమస్య పరిష్కారమవుతుంది. కొన్ని భర్త విడిగా, కొన్ని భార్య సహకారంతో చేయాలి. ఫర్ఫార్మెన్స్ ఆంగ్జైటీ వల్ల శీఘ్రస్థలనం వస్తుంది. శీఘ్రస్థలనం తగ్గక పోతే ఫర్ ఫార్మెన్స్ ఆంగ్జైటీ ఇంకా ఎక్కువవుతుంది. దీనికి సైకోథెరపీ ఉంది. శీఘ్రస్థలన సమస్యకు మానసిక కారణాలలో విపరీతమైన ఆందోళన, భయం, అజ్ఞానం, భాగస్వామి తిరస్కారం వంటివి ఉన్నాయి. ఇక శారీరక కారణాల్లో సెక్స్ కండరాలు బలహీనంగా ఉండటం, తరచూ వచ్చే మూత్రనాళపు ఇన్ఫెక్షన్స్, ప్రోస్టేట్ గ్లాండ్ ఇన్ ఫెక్షన్స్, డయాబెటిస్, బీపీ వంటివి. ఏదేమైనా మిమ్మల్ని ఆనందపరచలేకపోతున్నానన్న బాధలోంచి వచ్చిన కోపం, చిరాకు, ఆత్మన్యూనత, మిమ్మల్ని అనుమానించే స్థాయికి తీసుకెళ్లాయి. సెక్స్ కంటే తన ప్రేమే ముఖ్యమని భరోసా ఇవ్వండి. శీఘ్రస్థలనం అవమానకరమైన, సిగ్గుతో భయపడే అంశం కాదు. మీ వారిని సెక్సాలజిస్ట్ వద్దకు తీసుకెళ్ళండి. ఇద్దరికీ కౌన్సెలింగ్, సెక్స్ సైకోథెరపీ చాలా అవసరం. రెండు రోజుల చికిత్సతో తగ్గిపోయే దానికి జీవితాన్ని నరకంలా మార్చుకోకండి.

# బ్రిక్స్+ దేశాల డిజిటల్ కరెన్సీ: డాలర్‌కి పోటీగా వస్తున్న ఈ కొత్త కరెన్సీ 'యూనిట్' ఏంటి ?




**హైదరాబాద్ పెన్ పవర్:** గతేడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ (BRICS) సమావేశంలో ఒక కొత్త నోటును ప్రదర్శించారు. ఇది కేవలం పేపర్ ముక్క కాదు, అమెరికా డాలర్‌తో సంబంధం లేని ఒక కొత్త ఆర్థిక వ్యవస్థను సృష్టించాలనే సంకల్పానికి ప్రతీక. దీనికి యూనిట్ (UNIT) అని పేరు పెట్టారు.

**అసలు ఏంటి ఈ యూనిట్ ?**

ఇది మనం రోజూ వాడే రూపాయలు లేదా డాలర్ల లాంటి కరెన్సీ కాదు. ఇది దేశాల మధ్య వ్యాపారం చేసుకోవడానికి ఉపయోగపడే ఒక డిజిటల్ చెల్లింపు సాధనం. దీని ప్రత్యేకతలు ఏంటో తెలుసా బంగారంకి మద్దతుగా దీని విలువలో 40% బంగారం మీద, 60% బ్రిక్స్ దేశాల కరెన్సీల మీద ఆధారపడి ఉంటుంది. ఇది బ్లాక్‌చైన్ అనే సురక్షితమైన డిజిటల్ పద్ధతిలో పనిచేస్తుంది. ఏ ఒక్క దేశం దీనిని కంట్రోల్ చేయదు. దీనివల్ల ఒక దేశ ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ఈ యూనిట్ విలువ పెద్దగా పడిపోదు. అమెరికా 8134 టన్నులతో పోల్చితే 2024లో బ్రిక్స్+ దేశాల వద్ద దాదాపు 6143 టన్నుల బంగారం ఉంది. చైనా, భారతదేశం కలిసి 2019 నుండి 2024 మధ్య అదనంగా 572.5 టన్నులను సేకరించాయి.

**బ్రిక్స్+ దేశాల బలం ఎంత?**

ఒకప్పుడు కేవలం ఐదు దేశాలతో అంటే బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికాతో మొదలైన ఈ కూటమి, ఇప్పుడు బ్రిక్స్+ గా మారింది. ఇందులో ఇప్పుడు సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఈజిప్ట్, ఇరాన్ వంటి దేశాలు కూడా చేరాయి. ప్రపంచ జనాభాలో సగం మంది ఈ దేశాల్లోనే ఉన్నారు. ఇంకా ప్రపంచంలోని బొగ్గులో 78%, గ్యాస్‌లో 36% ఈ దేశాల దగ్గరే ఉంది.

**యూనిట్ డాలర్‌కు నిజంగా ముప్పేనా?**

ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ వ్యాపారం చేయాలంటే అమెరికా డాలర్‌పైనే ఆధారపడుతున్నాయి. దీనివల్ల కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. రూపాయలను డాలర్లుగా మార్చడానికి అదనపు ఛార్జీలు అవుతాయి. అదే యూనిట్ వస్తే ఆ ఖర్చు తప్పుతుంది. అమెరికాకు ఏదైనా దేశంపై కోపం వస్తే, డాలర్ వాడకుండా ఆంక్షలు విధిస్తుంది. అదే యూనిట్ వాడితే ఆ భయం ఉండదు. అమెరికా ఆర్థిక వ్యవస్థలో ఒడిదుడుకులు వస్తే ప్రపంచమంతా ప్రభావితం అవుతుంది. కానీ ఈ కొత్త పద్ధతి ఆ ప్రభావాన్ని తగ్గిస్తుంది.డాలర్‌ను కాదని యూనిట్ వైపు వెళ్లడం అంత తేలిక కాదు. అన్ని దేశాలు ఈ కొత్త డిజిటల్ పద్ధతిని నమ్మాలి. దీనిని ఎలా వాడాలి అనే విషయంలో స్పష్టమైన చట్టాలు ఉండాలి. ఒకవేళ 'యూనిట్' వాడితే, అమెరికా ఆయా దేశాల మీద భారీ పన్నులు వేసే అవకాశం ఉంది. ఈ 'యూనిట్' అనేది ఒక గొప్ప ఆలోచన. ఇది నిజంగా అమల్లోకి వచ్చి సక్సెస్ అయితే, భవిష్యత్తులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా ఆధిపత్యం తగ్గి, అన్ని దేశాలకు సమాన ప్రాధాన్యత ఉండే అవకాశం ఉంది.

# మీ బంగారం లేదా వెండి అమ్ముతున్నారా...? అమ్మితే ఎంత పన్ను పడుతుందో తెలుసా...




**హైదరాబాద్ పెన్ పవర్:** భారతీయులు భౌతిక బంగారం అంటే నగలు, నాణేలు, బార్లతో పాటు డిజిటల్ బంగారం, గోల్డ్ ఇటీఎఫ్‌లు, గోల్డ్ మ్యూచువల్ ఫండ్లు, సావరిన్ గోల్డ్ బాండ్లు (SGB) ద్వారా బంగారంలో పెట్టుబడి పెడుతుంటారు. అయితే ఈ బంగారం లేదా వెండి అమ్మడం ద్వారా లాభం వస్తే, ప్రభుత్వం దానికి పన్ను విధిస్తుంది. అది కూడా మీరు ఏ రూపంలో అంటే నగలు, బాండ్లు, లేదా డిజిటల్ గా బంగారం కొన్నారు, ఎంతకాలం మీ దగ్గర పెట్టుకున్నారు అనే దానిపై ఈ పన్ను మారుతుంది. ఈ పన్ను రేట్లు ఎలా ఉంటాయంటే....

**1. బంగారు నగలు, నాణేలు, వెండి సామాన్లు**

రెండేళ్ల ఏళ్ల కంటే ఎక్కువ కాలం పాటు అంటే మీరు కొని రెండేళ్లు దాటితే, దాని పై వచ్చే లాభంపై 12.5% పన్ను కట్టాలి. గతంలో ఉన్న 'ఇండెక్సేషన్' సదుపాయం ఇప్పుడు లేదు. రెండేళ్ల ఏళ్ల లోపు అంటే బంగారం కొని రెండేళ్ల కంటే ముందే అమ్మేస్తే, ఆ లాభాన్ని మీ మొత్తం ఆదాయానికి కలిపి, టాక్స్ స్లాబ్ ప్రకారం పన్ను వేస్తారు.

**2. డిజిటల్ బంగారం & వెండి**

వీటికి కూడా నగలకు వర్తించే నియమాలే అంటే రెండేళ్ల నిబంధన వర్తిస్తాయి. రెండేళ్ల దాటితే 12.5% పన్ను, 2 ఏళ్ల లోపు అయితే టాక్స్ స్లాబ్ రేటు ఉంటుంది.

**3. గోల్డ్/సిల్వర్ ఇటీఎఫ్‌లు & మ్యూచువల్ ఫండ్స్**

ఏడాది దాటితే లేదా మీరు ఒక సంవత్సరం తర్వాత అమ్మితే 12.5% పన్ను పడుతుంది. 1 ఏడాది లోపు అమ్మితే ఇన్కమ్ టాక్స్ స్లాబ్ ప్రకారం పన్ను కట్టాలి.

**4. సావరిన్ గోల్డ్ బాండ్లు (SGB) :**

బంగారం పెట్టుబడుల్లో వీటికి పన్ను ప్రయోజనాలు ఎక్కువ. ఏటా వచ్చే 2.5% వడ్డీకి మాత్రం మీ స్లాబ్ ప్రకారం పన్ను కట్టాలి. మెచ్యూరిటీ వరకు ఉంటే అంటే 8 ఏళ్ల తర్వాత బాండ్ గడువు ముగిశాక మీరు తీసుకునే లాభంపై ఒక్క రూపాయి కూడా పన్ను కట్టక్కర్లేదు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఒక ఏడాది తర్వాత అమ్మితే 12.5%, అంతకంటే ముందే అమ్మితే స్లాబ్ ప్రకారం పన్ను పడుతుంది.గుర్తుంచుకోవాల్సిన విషయాలు ఏంటంటే మనము బంగారం కొనేటప్పుడే 3% GST కడతాము. కాబట్టి అమ్మేటప్పుడు GST కట్టక్కర్లేదు. కొన్నాక కొన్ని నెలల తేడాతో అమ్మినా పన్ను భారం పెరగొచ్చు. ఉదాహరణకు, ఏదైనా నగలను 24 నెలల లోపు అమ్మితే ఎక్కువ పన్ను పడే అవకాశం ఉంది. ఇప్పుడు చాలా రకాల బంగారం పెట్టుబడులపై దీర్ఘకాలిక పన్ను (LTCG) 12.5% గా ఉంది.

# జామకాయ తింటే ఎంతో ఆరోగ్యం.. కాని ఎప్పుడు తినాలి.. ఎప్పుడు తినకూడదు..

**ఏడాదంతా లభించే తక్కువ ధరకు .. ఎక్కువ పోషకాలతో మార్కెట్లో లభించే పండ్లలో జామకాయ ఒకటి. చాలామంది ఇళ్లలో గోడ పక్కన బయట ఈ చెట్టును పెంచుకుంటారు. అంటే జామకాయలంటే పిల్లలకు.. పెద్దలకు ఎంత ఇష్టమో మరే వేరే చెప్పనక్కరలేదు. వీటిని డైరక్ట్‌గా తింటారు. కొంతమంది సలాడ్స్, స్నాక్స్ రూపంలో.. మరికొంత మంది జ్యూస్ చేసుకుంటారు.. ఇలా ఎవరికి ఇష్టం వచ్చిన రీతిలో వారు జామపండును ఆరగిస్తారు. కాని దీనిని ఎప్పుడు పడితే అప్పుడు తినకూడదని .. నిత్యం కొన్ని సమయాల్లోనే తినాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. మరి జామ పండును ఎప్పుడు తినాలి.. ఏ సమయంలో తినాలి.. మొదలగు విషయాలను ఈస్టోరీలో తెలుసుకుందాం. . .!**



**హైదరాబాద్ పెన్ పవర్:** జామకాయలు టేస్టే వేరు.. అంతే కాదు.. అనేక రోగాలకు మంచి మందు కూడా.. దీనిలో ఉండే పోషకాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. జామపండును తీసుకోవడం వల్ల మన మొత్తం శరీర ఆరోగ్యం మెరుగుపడుతుంది. జామకాయలను తీసుకోవడం వల్ల మన శరీరానికి కలిగే మేలు గురించి అలాగే దీనిని తీసుకునే సరైన సమయం గురించి పోషకాహార వైద్యులు వివరిస్తున్నారు. దీనిని ఎప్పుడు పడితే అప్పుడు తినకూడదని నిపుణులు చెబుతున్నారు.

**ఎప్పుడు తినాలి..**

జామకాయ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటలలోపు తినాలి. ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసిన తరువా 30 నిమిషాల తరువాత గంటలోపుగా ఒక మోస్తరు ( చిన్నసైజు) జామకాయను తింటే ఎలాంటి ఇబ్బంది లేకుండా తిన్న పదార్థం జీర్ణక్రియ జరుగుతుందని చెబుతున్నారు. కాని రాత్రి సమయంలో జామపండును అసలు తినకూడదు

ఇంకా మధ్యాహ్నం భోజనం చేసిన 2 గంటల తరువాత జామకాయ తింటే ఆరోగ్యానికి మంచిది. ఎక్కడైనా ఫంక్షన్లకు వెళ్లినప్పుడు మాత్రం అన్నం తిన్న తరువాత తప్పకుండా జామపండును తినాలి. ఇలా తినడం వలన జీర్ణక్రియలో ఎలాంటి సమస్యలు రావు. పొద్దున్నే పరగడుపున .. ఖాళీ కడుపుతో మాత్రం అస్సలు జామపండు తినకూడదు. ఇలా తింటే జామపండు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వాటితో ఉండే పోషకాలు శరీరానికి అంది.. చాలా ఎక్కువుగా ఆరోగ్య ప్రయోజనాలు పొందుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

**రుచితో పాటు ఆరోగ్యం**

జామకాయలు రుచితో పాటు ఆరోగ్యానికి మేలు కలుగజేస్తాయి. వీటిలో విటమిన్ సి తో పాటు అనేక సూక్ష్మ పోషకాలు కూడా ఉంటాయి. దీనిని దేశీ సూపర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. 100 గ్రాముల జామకాయల్లో 68 కిలో కేలరీలు, 2.5 గ్రా. ప్రోటీన్, 14 గ్రాముల కార్బోహైడ్రేట్స్, 5.4 గ్రాముల ఫైబర్ కంటెంట్ ఉంటుంది. అలాగే 100 గ్రాముల జామపండులో దాదాపు 228 మి.గ్రా. విటమిన్ సి ఉంటుంది. జామపండునుతినడం వలన పేగు కదలికలు ఎక్కువగా ఉంటాయి. తద్వారా తిన్న ఆహారం సులభంగా జీర్ణమవ్వడంతో పాటు మలబద్దకం సమస్య కూడా తగ్గుతుంది.

**విటమిన్ సి..**

జామపండు మన శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. వైద్య నిపుణలు తెలిసిన వివరాల ప్రకారం రోజూ ఒక జామపండును తింటే శరీరానికి కావల్సిన విటమిన్ సి అందడంతో చర్మ ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు చర్మం బిగుతుగా తయారవుతుంది. ఇంకా ఇందులో లభించే విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది.

**బరువు అదుపులో..**

జామపండులో పొటాషియం ఎక్కువ మోతాదులో ఉండటం వలన బీపీ అదుపులో ఉంటుంది.

శరీర బరువును అదుపులో ఉంచడంలో కూడా జామపండు మనకు సహాయపడుతుంది. దీనిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి త్వరగా వేయకుండా ఉంటుంది. దీంతో శరీర బరువు అదుపులో ఉంటుంది.

జామపండును తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. జామపండు తక్కువ గ్లైసెమిక్ స్థాయిలను కలిగి ఉంటుంది. కనుక షుగర్ వ్యాధి గ్రస్తులు కూడా ఈ పండును తింటే ఎలాంటి ఇబ్బంది ఉండదు. జామపండులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కనుక దీనిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్లు త్వరగా మన దరి చేరకుండా ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం తాగే అలవాటు ఉందా?



ఫిట్‌నెస్ ప్రియులు ఉదయాన్నే ఖాళీ కడుపుతో నిమ్మ రసం గోరువెచ్చని నీటిలో కలిపి తాగడం తరచూ చూస్తుంటాం. దీనివల్ల కడుపులోని కొవ్వు తొలగిపోతుందని చాలా మంది భావిస్తుంటారు. ఈ పురాతన చిట్కా పలు ఆరోగ్య సమస్యలను కూడా నివారిస్తుందని నమ్ముతారు. ప్రతి ఉదయం గోరు వెచ్చని నీటిలో నిమ్మ రసం కలిపి తాగడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులను దూరంగా ఉంచుతుంది. నిమ్మకాయలోని అధిక విటమిన్ సి కంటెంట్ జలుబును నివారిస్తుంది. నిమ్మకాయలో పొటాషియం కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది నరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. శరీర ఆమ్ల స్థాయిని నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. తరచుగా అనారోగ్యానికి గురికాకుండా రక్షణ కల్పిస్తుంది. నిమ్మ నీరు దంత కుహరాలు, పంటి నొప్పి, చిగుళ్ల నొప్పి వంటి దంత సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించగలదు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నిమ్మ నీరు తాగడం వల్ల మూత్రవిసర్జన సైతం మెరుగుపడుతుంది. ఇది శరీరం నుంచి విషాన్ని, వ్యర్థాలను తొలగిస్తుంది. అందువల్ల నిమ్మ రసం తాగడం వల్ల మెరిసే చర్మం పొందవచ్చు. ఇది జీర్ణ సమస్యలను పరిష్కరించడంలో కూడా చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో నిమ్మ నీరు తాగడం వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది. అజీర్ణంతో బాధపడేవారికి ఈ నిమ్మ నీరు అద్భుతంగా పనిచేస్తుంది. అయితే ఈ నిమ్మకాయ నీటిని తప్పుడు సమయంలో, తప్పుడు మార్గంలో తాగితే ఆరోగ్యానికి విషం మాదిరి ప్రతికూలంగా పని చేస్తుంది. యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యలు ఉన్నవారు ఖాళీ కడుపుతో నిమ్మ నీరు తాగడం అంత మంచిది కాదు. నిమ్మ నీరు తాగడం వల్ల దంతాల ఎనామిల్ దెబ్బతింటుందని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా నోటిలో పుండ్లు ఉంటే నిమ్మ నీటిని తాగడం వల్ల అవి మరింత తీవ్రతరం అవుతాయి. ఎల్లప్పుడూ గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తాగడం మంచిది. తాగిన వెంటనే పళ్ళు తోముకోకూడదు. రోజుకు ఒకటి కంటే ఎక్కువసార్లు నిమ్మ నీరు తాగకూడదు. ఈ నీటిని నేరుగా తాగడం కంటే స్ట్రా ద్వారా తాగడం వల్ల ఎనామిల్ సురక్షితంగా ఉంటుంది. అల్సర్లు లేదా తీవ్రమైన అసిడిటీ ఉంటే ఈ నీళ్లు అస్సలు తాగకూడదు. అవసరమైతే వైద్యుడిని సంప్రదించడం మరచిపోకూడదు.

# అరటిఆకు భోజనం ఎందుకు మంచిది



అరటి ఆకు భోజనం తెలుగు వారికి కొత్తేమీ కాదు. మన దేశంలో ముఖ్యంగా దక్షిణాదిలో అనేక ప్రాంతాలలో ఈ ఆచారం చాలా కాలంగా కొనసాగుతోంది. ముఖ్యంగా దక్షిణ, ఆగ్నేయాసియాలో అరటి ఆకులను ఆహారాన్ని భుజించడానికి విస్తృతంగా ఉపయోగిస్తారు. అరటి ఆకులు సాంప్రదాయకంగానే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా భావిస్తారు. అరటి ఆకులు పెద్దగా, వెడల్పుగా ఉంటాయి. వేడి ఆహారాన్ని వాటిపై వడ్డించినప్పుడు అవి తేలికపాటి, సహజమైన వాసనను వెదజల్లుతాయి. ఇది ఆహారాన్ని మరింత సువాసనగా, రుచికరంగా చేస్తుంది. ఈ వాసన తినే వారికి ఆనందాన్ని పెంచడమే కాకుండా జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. అరటి ఆకులలో పాలీఫెనాల్స్ అనే సహజ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి గ్రీన్ టీ, కొన్ని పండ్లలో కూడా కనిపిస్తాయి. వేడి ఆహారాన్ని ఆకులపై ఉంచినప్పుడు ఈ పోషకాలు ఆహారంలో కరిగిపోతాయి. వీటిల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ఇది క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అరటి ఆకులు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. ఆకుల ఉపరితలంపై ఉండే కొన్ని సహజ సమ్మేళనాలు హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తాయి. ఇది ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆహారాన్ని సురక్షితం చేస్తుంది. అరటి ఆకుల బయటి పొర జీర్ణక్రియకు సహాయపడే సహజ మైనపు పదార్థాన్ని కలిగి ఉంటుంది. వేడి ఆహారాన్ని ఆకులపై ఉంచినప్పుడు ఈ పొర కొద్దిగా కరిగి, జీర్ణక్రియకు సహాయపడే పదార్థాలను ఆహారంలోకి విడుదల చేస్తుంది. ఈ ప్రక్రియ జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. ప్లాస్టిక్ లేదా సింథటిక్ ప్లేట్లతో పోలిస్తే అరటి ఆకులు పూర్తిగా సహజమైనవి, రసాయన రహితమైనవి. వాటిలో సాధారణంగా ప్లాస్టిక్‌లలో కనిపించే ఃఖం లేదా థాలేట్‌ల వంటి హానికరమైన రసాయనాలు ఉండవు. అందువల్ల ఆహారంలో విషపూరిత రసాయనాలు కలిపే ప్రమాదం లేదు. అరటి ఆకులలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. అలాగే దాని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు శరీరంలోకి హానికరమైన బ్యాక్టీరియా ప్రవేశించకుండా నిరోధిస్తాయి. తద్వారా ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. శరీర రక్షణను పెంచుతాయి. అరటి ఆకులు ఆరోగ్యానికి మాత్రమే కాకుండా పర్యావరణానికి కూడా చాలా మేలు చేస్తాయి. అవి పూర్తిగా జీవఅధోకరణం చెందుతాయి. పర్యావరణానికి వ్యర్థాలను మిగిలించవు. అలాగే అరటి ఆకులపై వడ్డించిన వేడి ఆహారం సహజ వాసన తినే అనుభవాన్ని మరింత ఆహ్లాదకరంగా మారుస్తుంది. జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది.

# రోజుకు ఎన్ని చపాతీలు తింటే ఆరోగ్యానికి మంచిది?

బరువు తగ్గాలనుకునే వారు మొదట చేసే పని అన్నం మానేసి చపాతీలు తినడం. చపాతీ ఆరోగ్యకరమే అనడంలో సందేహం లేదు.. కానీ ఆరోగ్యకరమైన పదార్థమైనా సరే.. ఏది ఎంత తినాలో అంతే తినాలి. చపాతీ తయారీ నుండి, అది తినే సమయం వరకు మనం చేసే చిన్న చిన్న తప్పులే మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. నేటి బిజీ జీవితంలో ఫిట్‌నెస్‌పై అవగాహన పెరుగుతోంది. ఈ క్రమంలో అన్నం మానేసి చపాతీలు తినేవారి సంఖ్య భారీగా పెరిగింది. చపాతీ ఆరోగ్యకరమే అయినప్పటికీ సరైన అవగాహన లేకుండా ఎన్ని పడితే అన్ని తినడం వల్ల ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. గోధుమ పిండితో తయారు చేసే చపాతీలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, తక్కువ మొత్తంలో ప్రోటీన్, ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇది జీర్ణక్రియకు తోడ్పడటమే కాకుండా ఎక్కువసేపు ఆకలి వేయకుండా చూస్తుంది. చపాతీ పరిమాణం అనేది వ్యక్తి చేసే శారీరక శ్రమ, వయస్సు, బరువుపై ఆధారపడి ఉంటుంది: సాధారణ శారీరక శ్రమ చేసేవారు రోజుకు 4 నుండి 6 చపాతీలు తీసుకోవచ్చు. మీరు వెయిట్ లాస్ జర్నీలో ఉంటే రోజుకు 2 నుండి 4 చపాతీలకు పరిమితం అవ్వడం మంచిది. వీటికి బదులుగా సలాడ్లు, పప్పు ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి. శారీరక శ్రమ ఎక్కువగా చేసేవారు రోజుకు 6 నుండి 8 చపాతీలు తిన్నా పర్వాలేదు. చాలామంది రాత్రిపూట కడుపు నిండా చపాతీలు తింటారు. కానీ రాత్రి సమయంలో జీర్ణక్రియ నెమ్మదిగా ఉంటుంది. అందుకే నిపుణులు రాత్రిపూట 1 నుండి 2 చపాతీలు మాత్రమే తినాలని సూచిస్తున్నారు. అంతకంటే ఎక్కువ తింటే అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలతో పాటు బరువు పెరిగే అవకాశం ఉంది.




# పండ్లు, జ్యూస్.. ఆరోగ్యానికి ఏది మంచిది?



ఆరోగ్యంగా ఉండాలని మనం ప్రతిరోజూ ఒక గ్లాసు పండ్ల రసం తాగుతుంటాం. పండ్ల నుంచి వచ్చేదే కాబట్టి ఇది మన శరీరానికి ఎంతో మేలు చేస్తుందని నమ్ముతాం. కానీ, నిజంగా జ్యూస్ తాగడం వల్ల పండు తిన్నంత ప్రయోజనం ఉంటుందా? ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారికి పండ్ల రసం వరం కంటే శాపంగా మారే అవకాశం ఉందా? ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న ఈ రోజుల్లో చాలామంది ఫ్రూట్ జ్యూస్ తాగడం చాలా ఆరోగ్యకరమని భావిస్తుంటారు. ముఖ్యంగా షుగర్ ఉన్నవారు కూడా పండ్ల రసాలను ఎంచుకుంటూ ఉంటారు. అయితే పండ్లను రసంగా తీసుకోవడం కంటే.. పండును నేరుగా తినడమే శరీరానికి వంద రెట్లు మేలు చేస్తుందని డైటీషియన్లు హెచ్చరిస్తున్నారు. రక్తంలో చక్కెర పెరుగుదల: పండ్లను జ్యూస్ చేసినప్పుడు అందులోని సహజ చక్కెరలు శరీరానికి చాలా వేగంగా చేరుతాయి. ముఖ్యంగా మార్కెట్లో దొరికే ప్యాక్డ్ జ్యూస్‌లు తాగినప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. ఇది డయాబెటిస్ రోగులకు అత్యంత ప్రమాదకరం.పీచు పదార్థం కోల్పోవడం: పండ్ల వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనం ఫైబర్. జ్యూస్ తీసే ప్రక్రియలో ఈ ఫైబర్ దాదాపు పూర్తిగా తొలగిపోతుంది. ఫైబర్ లేకపోవడం వల్ల చక్కెర నేరుగా రక్తంలో కలిసిపోయి అనారోగ్యానికి దారితీస్తుంది.అధిక కేలరీలు: ఒక గ్లాసు రసం తయారు చేయాలంటే కనీసం మూడు నాలుగు పండ్లు వాడాల్సి ఉంటుంది. దీనివల్ల శరీరానికి అవసరమైన దానికంటే ఎక్కువ కేలరీలు, చక్కెర అందుతాయి. ఫలితంగా బరువు పెరగడం, షుగర్ లెవల్స్ నియంత్రణ తప్పడం వంటి సమస్యలు ఎదురవుతాయి. పండును నేరుగా నమలి తినడం వల్ల శరీరానికి పుష్కలంగా ఫైబర్ అందుతుంది. ఈ ఫైబర్ రక్తంలోకి చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తుంది. దీనివల్ల షుగర్ లెవల్స్ స్థిరంగా ఉంటాయి. పండ్లలోని విటమిన్లు, ఖనిజాలు ఏమాత్రం వృథా కాకుండా శరీరానికి అందుతాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడతాయి. ఆకలిగా ఉన్నప్పుడు జ్యూస్ కంటే పండు తినడం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. ఇది జంక్ ఫుడ్ తినకుండా మిమ్మల్ని అడ్డుకుంటుంది. డైటీషియన్ ముస్కాన్ కుమారి ప్రకారం.. ఒకవేళ మీరు జ్యూస్ తాగాలనుకుంటే, ఇంట్లో తయారుచేసిన తాజా రసాలను మాత్రమే చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. ప్యాక్ చేసిన జ్యూస్‌లను పూర్తిగా నివారించడం ఉత్తమం. డయాబెటిస్ ఉన్నవారు ఏవైనా పండ్లు తీసుకునే ముందు తమ వైద్యులను సంప్రదించడం మంచిది.

## కూల్ డ్రింక్స్ తాగితే జుట్టు రాలిపోతుందా



ముప్పై ఏళ్లు కూడా దాటకముందే జుట్టు పల్చబడిపోతోందా..? రకరకాల షాంపూలు, నూనెలు మార్చినా ఫలితం ఉండటం లేదా..? అయితే మీరు వాడే ప్రోడక్ట్స్ కంటే కూడా.. మీరు రోజూ తాగే కూల్ డ్రింక్స్‌లోనే అసలు సమస్య దాగి ఉండొచ్చు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో చిన్న వయస్సులోనే జుట్టు రాలడం అనేది పురుషులలో ఒక పెద్ద ఆందోళనగా మారింది. జుట్టు రాలడం అనేది కేవలం వయస్సు మీద పడటం వల్లో లేదా వంశపారంపర్యంగానో వస్తుందని చాలామంది భావిస్తుంటారు. కానీ మన రోజువారీ ఆహారపు అలవాట్లు, ముఖ్యంగా మనం ఇష్టంగా తాగే తీపి పానీయాలు జుట్టు రాలడాన్ని వేగవంతం చేస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కూల్ డ్రింక్స్, ప్యాక్ చేసిన పండ్ల రసాలు, ఎనర్జీ డ్రింక్స్, ఫ్లేవర్డ్ షేక్స్ ఇప్పుడు యువత జీవనశైలిలో భాగమయ్యాయి. ఆర్ఎంఎల్ హాస్పిటల్ మెడికల్ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ గిరి అభిప్రాయం ప్రకారం.. ఈ డ్రింక్స్‌లో ఉండే అత్యధిక చక్కెర శరీరంలోని హార్మోన్ల వ్యవస్థను దెబ్బతీస్తుంది. ఇది తల చర్మం ఆరోగ్యంపై ప్రభావం చూపి, జుట్టు మూలాలను బలహీనపరుస్తుంది. అధిక చక్కెర వల్ల శరీరం జుట్టుకు అవసరమైన విటమిన్లు, ఖనిజాలను సరిగ్గా గ్రహించదు. పోషకాలు అందక జుట్టు పల్చబడటం ప్రారంభమవుతుంది. చక్కెర పానీయాలు శరీరంలో మంటను పెంచి చుండ్రు, స్కాల్ప్ ఇన్ఫెక్షన్లకు దారితీస్తాయి. మీరు ఇప్పటికే జుట్టు రాలడం లేదా పల్చబడటం వంటి సమస్యలను ఎదుర్కొంటుంటే.. ఈ మార్పులు తప్పనిసరి..తీపికి దూరం: కూల్ డ్రింక్స్, సోడాలు, ప్యాక్ చేసిన జ్యూస్‌లను క్రమంగా తగ్గించి, పూర్తిగా మానేయడానికి ప్రయత్నించండి. ప్రత్యామ్నాయాలు ఎంచుకోండి: వీటికి బదులుగా స్వచ్ఛమైన నీరు, కొబ్బరి నీళ్లు లేదా పంచదార లేని తాజా పండ్ల రసాలను తీసుకోండి. పౌష్టికాహారం: మీ ఆహారంలో ప్రోటీన్, పండ్లు, ఆకుకూరలు, తృణధాన్యాలు ఉండేలా చూసుకోండి. జీవనశైలి మార్పులు: ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా లేదా ధ్యానం చేయండి. ప్రతిరోజూ కనీసం 7-8 గంటల గాఢ నిద్ర జుట్టు ఆరోగ్యానికి చాలా ముఖ్యం. జుట్టు రాలడం ప్రారంభమైనప్పుడు కేవలం షాంపూలు, నూనెలు మార్చడం కంటే.. లోపలికి తీసుకునే ఆహారంపై దృష్టి సారించడం ముఖ్యం. తీపి పానీయాలకు స్వస్తి చెప్పి, ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవడం ద్వారా జుట్టును రక్షించుకోవచ్చు.

# ఫేస్‌బుక్ లైవ్‌తో.. లక్షల చీరలు అమ్మింది.!



చీరలు అమ్మాలంటే పెద్ద షోరూమ్ ఉండాలి. ఇంకా భారీ పెట్టుబడి పెట్టాలి. మనకు తెలిసి ఇవే అవసరమని అనుకుంటాం. కానీ.. హైదరాబాద్‌కు చెందిన సంగీత రాజేష్ ఇవేవీ అవసరం లేదని నిరూపించింది. ఫేస్‌బుక్ లైవ్ ద్వారా చీరలు అమ్ముతూ పెద్ద విజయం సాధించింది. చీరలంటే నూరో.. వెయ్యో కాదు. ఏకంగా 10 లక్షలకు పైగా చీరలమ్మింది. సంగీత మొదట్లో ప్రీ-ప్రైమరీ కరికులమ్ డిజైనర్‌గా పనిచేసింది. ఫ్యాషన్ రంగంపై మక్కువతో నిఫ్ట్‌లో చేరింది. మచిలీపట్నం.. శ్రీకాళహస్తి వంటి ప్రాంతాలకు వెళ్లి కళంకారి.. చేనేత కళల గురించి అధ్యయనం చేసింది. కోర్సు తర్వాత ఒక చిన్న బొటిక్‌ను ప్రారంభించింది. కానీ ఊహించని నష్టాలు వచ్చాయి. అది ఆమెకు పెద్ద పాఠం అయింది. సంప్రదాయ దుకాణాలకు బదులు డిజిటల్ మార్గాన్ని ఎంచుకోవాలనే నిర్ణయం తీసుకొని 2015 నుంచి ఆన్‌లైన్ ఎగ్జిబిషన్లు చేస్తూ ఫేస్‌బుక్ లైవ్ స్టార్ట్ చేసింది. ఐఎస్‌బీలో చదివిన అనుభవంతో వ్యాపార నైపుణ్యాలను మెరుగుపరుచుకుంది.

సంగీత బిజినెస్ స్పెషాలిటీ ఫేస్‌బుక్ లైవ్ షోలు. సూరత్ సిల్క్ మిల్స్.. కాంచీపురం హ్యాండ్లూమ్ కేంద్రాలు.. కళంకారి వర్క్‌షాప్‌లకు వెళ్లి అక్కడి నుంచే 6-8 గంటల పాటు లైవ్ ప్రసారం చేస్తుంది. ప్రతి చీరను చూపిస్తూ దాని ఫాబ్రిక్.. డిజైన్ల గురించి ఒక కథలా చెప్తుంది. లైవ్ చూసేవారు నచ్చిన చీరను వెంటనే క్లెయిమ్ చేసుకోవచ్చు. మధ్యవర్తులు లేకుండా చేనేత కార్మికుల నుంచి నేరుగా వినియోగదారులకు చేరేలా చూస్తారు. ఒక్క షోలో తక్కువలో తక్కుత 5 వేల చీరలు అమ్ముడు పోతాయి. రూ.50 లక్షల వరకు ఆదాయం వస్తుంది. రూ.600 నుంచి రూ.45 వేల వరకు ధర ఉన్న చీరలను లైవ్ ద్వారా చూపిస్తుంది సంగీత. గత పదేళ్లలో సంగీత ఫేస్‌బుక్ లైవ్ ద్వారా 8.5 లక్షలకు మించిన ఫాలోవర్లను సంపాదించింది. వారి ద్వారా దాదాపు 10 లక్షలకు పైగా చీరలు అమ్మింది. ఢిల్లీ నుంచి బెంగళూరు వరకు రోడ్‌షోలు చేస్తూ ప్రాంతీయ చీరలను ప్రపంచానికి చేరుస్తోంది. లాజిస్టిక్స్.. కస్టమర్ సపోర్ట్.. సోషల్ మీడియా టీమ్‌లు ఏర్పాటుచేసి సంగీతాస్ సారీ ఎంపోరియం ద్వారా 100 మందికి పైగా ఉపాధి కల్పిస్తోంది. ఇటీవలబంజారా హిల్స్‌లో 5 వేల చదరపు అడుగుల షోరూమ్‌ను ఓపెన్ చేసింది సంగీత. ఈ షోరూంలో దాదాపు 15 వేలకు మించిన చీరలు అందుబాటులో ఉన్నాయి. సంగీత ఏదో తన వ్యాపారం చేసుకొని చేతులు దులుపుకోవడం లేదు. చేనేత కార్మికులు.. డిజైనింగ్ కళాకారులకు మంచి మార్కెట్‌ను చూపిస్తుంది. వారసత్వ చేనేత కళలను కొత్త తరానికి వినూత్న రీతిలో పరిచయం చేస్తుంది. వ్యాపారంలో వినూత్నతతో పాటు సామాజిక బాధ్యత అవసరమని తెలియజేస్తోంది. చేతిలో పెట్టుబడి కోసం పైసా లేకపోయినా ఒక స్మార్ట్‌ఫోన్‌తో సామ్రాజ్యం నిర్మించవచ్చు సంగీత తన సక్సెస్ ద్వారా నిరూపిస్తోంది. ఏడాదికి 3-5 మిలియన్ డాలర్ల వ్యాపారం చేస్తున్న ఈ మోడల్ లైవ్ కామర్స్‌కు మార్గదర్శకం. తన సక్సెస్ స్టోరీ సృజనాత్మకత.. పట్టుదలతో ఏదైనా సాధ్యమే అని చెప్తోంది.

## ఎప్పటికీ యవ్వనంగా కనిపించాలా!

ఎప్పుడైనా సరే మనకి బాడీలోపలి నుంచి పోషణ అందితే బాడీ, స్కిన్ కూడా బయటి నుంచి అందంగా మారుతుంది. దానికోసం సరైన కేర్ తీసుకోవడంతో పాటు డైట్ కూడా తీసుకోవాలి. అప్పుడే బాడీ, స్కిన్ లోపలి నుంచి అందంగా, ఆరోగ్యంగా కనిపిస్తుంది. ముఖ్యంగా, మన డైట్‌లో కొన్ని సూపర్ ఫుడ్స్‌ని చేర్చుకుంటే అవి మన స్కిన్‌ని అందంగా మెరిపించేలా చేస్తాయని చెబుతున్నారు డాక్టర్ శ్రీకరి. వాటిని తీసుకోవడం వల్ల ముడతలు తగ్గి మీరు 10 ఏళ్ళు చిన్నవారిలా కనిపిస్తారని సూచిస్తున్నారు. ఉసిరికాయలు మనకి సీజన్‌లో దొరుకుతాయి. కానీ, వీటిని మనం అన్‌సీజన్‌కి కూడా ఉపయోగపడేలా ప్రిజర్వ్ చేసి పెట్టుకోవచ్చు. వీటిని మనం తీసుకోవడం వల్ల కొల్లాజెన్ అందుతుంది. దీంతో స్కిన్ సాగిపోకుండా, ముడతలు పడకుండా ఉంటుంది. గ్లోయింగ్‌గా మెరుస్తుంది. దానిమ్మగింజలు కూడా స్కిన్‌కి చాలా మంచివి. వీటిలో ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా స్కిన్ ప్రాబ్లమ్స్‌ని రిపేర్ చేస్తాయి. దీంతో స్కిన్ ప్రాబ్లమ్స్ చాలావరకూ తగ్గుతాయి. స్కిన్ కూడా అందంగా మచ్చలు లేకుండా మెరుస్తుంది. యవ్వనంగా కనిపించడానికి దానిమ్మ గింజలు కూడా హెల్ప్ చేస్తాయి. వీటిని నేరుగానైనా తినొచ్చు. లేదా పెరుగన్నం, సలాడ్స్ ఇలా ఎలా అయినా తినొచ్చు. వీటిని తినడం వల్ల స్కిన్‌కి చాలా మంచిది. నట్స్‌లో స్కిన్‌కి మేలు చేసే నట్ వాల్‌నట్. ఇందులో విటమిన్ ఈ, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని రోజుకి 2 తింటే చాలు స్కిన్‌కి గుడ్ ఫ్యాట్స్ అందుతాయి. దీంతో స్కిన్ యవ్వనంగా అందంగా మారుతుంది. కాబట్టి, ఎలాంటి ఎఫర్ట్స్ లేకుండానే స్కిన్‌ని మెరిపించుకోవాలనుకునేవారు రోజూ 2 వాల్‌నట్స్ తినడం మంచిది. బాదం కూడా స్కిన్‌ని అందంగా చేయడంలో హెల్ప్ చేస్తుంది. నట్స్‌లో వాల్‌నట్స్ తర్వాత స్కిన్‌కి మేలు చేసే మరో నట్ బాదం. రోజూ 4, 5 తింటే మంచిది. ఇందులోని విటమిన్ ఈ స్కిన్‌ని డ్రై కాకుండా చేస్తుంది. షైనీగా మారుస్తుంది. వీటిని నానబెట్టుకుని తినడం మంచిది. దీంతో స్కిన్ మెరుస్తూ కనిపిస్తుంది. చర్మాన్ని మెరిపించడంలో చేపలు కూడా ముందుంటాయి. మీరు నాన్‌వెజ్ తినేవారైతే వారంలో ఓ సారైనా చేపల్ని తింటే గుండెకి మంచిది. స్కిన్‌కి కూడా మంచిది. చేపల్లో కొల్లాజెన్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి గుండెకి మేలు చేసి కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల చాలా వరకూ స్కిన్‌ని లోపలి నుంచి అందంగా, గ్లోయింగ్‌గా కనిపించేలా చేస్తాయి.

# సూర్యకుమార్ యాదవ్ ఫామ్ పై రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు

- టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌పై రోహిత్ శర్మ ప్రశంసలు
- సూర్య ఒక పెద్ద ఆటగాడని, అతని ఫామ్ జట్టుకు ఎంతో ముఖ్యమని వ్యాఖ్య
- అతడి అనూహ్య షాట్లు బౌలర్లపై తీవ్ర ఒత్తిడి పెంచుతాయన్న రోహిత్
- ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటింగ్ శైలిని కూడా మెచ్చుకున్న హిట్ మ్యాన్
- ప్రపంచకప్ ఒత్తిడిని తట్టుకునే సత్తా జట్టుకు ఉందని ధీమా



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తిరిగి ఫామ్‌లోకి రావడంపై హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ప్రశంసలు కురిపించాడు. సూర్య ఒక 'బిగ్ ప్లేయర్' అని, అతని ఫామ్ జట్టుకు ఎంతో మేలు చేస్తుందని అన్నాడు. స్వదేశంలో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు ముందు సూర్య లయ అందుకోవడం జట్టుకు చాలా కీలకమని అభిప్రాయపడ్డాడు. జియోహాట్‌స్టార్‌తో మాట్లాడుతూ రోహిత్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "సూర్య లాంటి కీలక ఆటగాడు ఫామ్‌లో లేకపోతే జట్టు బ్యాటింగ్ లైనప్ బలహీనపడుతుంది. అతను నిలకడగా రాణించే ఆటగాడు. సూర్య తన అసాధారణ షాట్లతో ప్రత్యర్థి బౌలర్ల ప్రణాళికలను దెబ్బతీస్తాడు. బంతిని ఊహించని ప్రదేశాలకు తరలిస్తూ ఒత్తిడి పెంచుతాడు. అలాంటి ఆటగాడు ఫామ్‌లో ఉంటే జట్టు మొత్తం ఆత్మవిశ్వాసంతో ఉంటుంది" అని వివరించాడు. ఇటీవలే న్యూజిలాండ్‌పై జరిగిన మ్యాచ్‌లో సూర్య 82 పరుగులతో అజేయంగా నిలిచి, దాదాపు 23 ఇన్నింగ్స్‌ల తర్వాత అర్ధశతకం నమోదు చేసిన విషయం తెలిసిందే.సూర్యకుమార్‌కు ఆటపై మంచి అవగాహన ఉందని రోహిత్ తెలిపాడు. "ఐపీఎల్‌లో మేమిద్దరం కలిసి చాలా మ్యాచ్‌లు ఆడాం. ఆటలోని పరిస్థితులపై అతని స్పందన చాలా స్పష్టంగా ఉంటుంది. జట్టులోని ఆటగాళ్ల నుంచి అత్యుత్తమ ప్రదర్శన ఎలా రాబట్టాలో అతనికి బాగా తెలుసు" అని అన్నాడు. ఇదే సమయంలో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటింగ్‌ను కూడా రోహిత్ మెచ్చుకున్నాడు. "అభిషేక్ కేవలం దూకుడుగా ఆడటమే కాదు, చాలా తెలివిగా బ్యాటింగ్ చేస్తున్నాడు. పవర్‌ప్లేలో అతను ఇచ్చే మెరుపు ఆరంభాలు జట్టుకు సగం పని పూర్తి చేస్తాయి. బౌలర్లను ఎదుర్కోవడానికి అతను నెట్స్‌లో చాలా కష్టపడతాడు" అని రోహిత్ పేర్కొన్నాడు. ప్రపంచకప్‌లో ఒత్తిడితో కూడిన క్షణాలు ఎదురైనా, వాటిని తట్టుకుని నిలబడే సత్తా భారత ఆటగాళ్లకు ఉందని ధీమా వ్యక్తం చేశాడు.

# సంజూకి డేంజర్ బెల్స్... రేసులోకి దూసుకొచ్చిన ఇషాన్ కిషన్!

- ఇషాన్ కిషన్ మెరుపు ఇన్నింగ్స్‌తో సంజూ శాంసన్ ఓపెనింగ్ స్థానంపై ఒత్తిడి
- అభిషేక్ శర్మతో కలిసి ఓపెనర్‌గా వస్తున్న సంజూ వరుసగా విఫలం
- ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ఓపెనర్
- వరల్డ్ కప్ తుది జట్టులో స్థానానికి కివీస్ సిరీస్ సంజూకి కీలకం
- శాంసన్ టెక్నిక్‌పై మాజీ క్రికెటర్ డబ్ల్యూవీ రామన్ ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్‌కు సమయం దగ్గరపడుతున్న వేళ టీమిండియాలో ఓపెనింగ్ స్థానంపై ఆసక్తికర చర్చ మొదలైంది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఓపెనర్‌గా సంజూ శాంసన్ వరుసగా విఫలమవుతుండగా, మరోవైపు ఇషాన్ కిషన్ (32 బంతుల్లో 76) మెరుపు ఇన్నింగ్స్‌తో తన పునరాగమనాన్ని ఘనంగా చాటాడు. దీంతో అభిషేక్ శర్మకు జోడీగా ఎవరిని బరిలోకి దించాలనే దానిపై తీవ్ర చర్చ కొనసాగుతోంది. టెస్టు, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను పక్కనపెట్టి మరీ సంజూ శాంసన్‌కు టీమ్ మేనేజ్‌మెంట్ ఓపెనర్‌గా అవకాశాలు ఇచ్చింది. గతంలో ఐదు మ్యాచ్‌లలో మూడు సెంచరీలు సాధించిన రికార్డుతో జట్టులోకి వచ్చిన శాంసన్, తనకిచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమవుతున్నాడు. కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లలో కేవలం 10, 6 పరుగులకే ఔటయ్యాడు. ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో అతని బలహీనత మరోసారి బయటపడింది. గతంలో ఇంగ్లండ్ సిరీస్‌లోనూ జోఫ్రా ఆర్చర్ వంటి ఫాస్ట్ బౌలర్ల చేతిలో అవుటై తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరాడు. ఈ నేపథ్యంలో భారత మాజీ ఓపెనర్ డబ్ల్యూవీ రామన్.. శాంసన్ బ్యాటింగ్ టెక్నిక్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "బంతి వేగానికి తగ్గట్టు బ్యాట్ స్వింగ్ వేగాన్ని సర్దుబాటు చేసుకోనంత వరకు శాంసన్ నిలకడగా రాణించలేడు. ఒక కారును అన్నిచోట్లా, అన్ని సమయాల్లో ఒకే వేగంతో నడపలేం కదా" అంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశాడు.

ఇక, స్వదేశంలో జరగనున్న వరల్డ్ కప్ టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో ఉన్న భారత్‌కు ఈ సిరీస్ కీలకం. జట్టు కూర్పు దాదాపు ఖరారైనప్పటికీ, ఓపెనింగ్ స్థానంపై నెలకొన్న ఈ పోటీ తలనొప్పిగా మారింది. ఇవాళ జరిగే మూడో టీ20లో రాణించకపోతే సంజూ శాంసన్ ప్రపంచకప్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారే ప్రమాదం ఉంది.

# దెబ్బకు దిగొచ్చిన పాకిస్థాన్.. టీ20 ప్రపంచకప్‌కు జట్టు ప్రకటన

- టీ20 ప్రపంచకప్ కోసం 15 మంది సభ్యుల జట్టును ప్రకటించిన పీసీబీ
- బహిష్కరణ ఊహాగానాలకు తెరదించుతూ టోర్నీలో పాల్గొంటున్నట్లు వెల్లడి
- సల్మాన్ అలీ అఘా సారథ్యంలో బరిలోకి దిగనున్న పాకిస్థాన్
- జట్టులోకి తిరిగి వచ్చిన బాబర్ ఆజం, షహీన్ అఫ్రిది
- పేసర్ హరీస్ రవూఫ్, వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్‌లపై వేటు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో తమ భాగస్వామ్యంపై నెలకొన్న సందిగ్ధతకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తెరదించింది. బంగ్లాదేశ్‌కు మద్దతుగా టోర్నీని బహిష్కరిస్తుందన్న ఊహాగానాలను పక్కనపెడుతూ ఇవాళ 15 మంది సభ్యులతో కూడిన జట్టును అధికారికంగా ప్రకటించింది. సల్మాన్ అలీ అఘా సారథ్యంలో పాక్ జట్టు ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగనున్నట్లు స్పష్టం చేసింది.ఇటీవల బంగ్లాదేశ్ ఈ టోర్నీ నుంచి తప్పుకోవడంతో, ఆ దేశానికి మద్దతుగా పాకిస్థాన్ కూడా అదే బాటలో పయనిస్తుందని ప్రచారం జరిగింది. అయితే, టోర్నీ నుంచి వైదొలిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఐసీసీ హెచ్చరించిన కొద్ది గంటల్లోనే పీసీబీ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఆకిబ్ జావెద్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, హెడ్ కోచ్ మైక్ హెస్సన్ ఆధ్వర్యంలో సమతూకంతో కూడిన, దూకుడైన జట్టును ఎంపిక చేసినట్లు పీసీబీ పేర్కొంది.

**తిరిగొచ్చిన బాబర్, షహీన్.. రవూఫ్, రిజ్వాన్‌లకు షాక్**

అభిమానులకు ఊరటనిచ్చేలా స్టార్ ప్లేయర్లు బాబర్ ఆజం, షహీన్ షా అఫ్రిది తిరిగి జట్టులోకి వచ్చారు. ఇటీవలి టీ20 సిరీస్‌లకు దూరమైన ఈ ఇద్దరు సీనియర్లు జట్టుకు ఎంతో స్థిరత్వాన్ని తీసుకువస్తారని భావిస్తున్నారు. బాబర్ రాకతో బ్యాటింగ్ లైనప్ బలోపేతం కానుండగా, షహీన్, నసీమ్ షా పేస్ దళాన్ని ముందుండి నడిపించనున్నారు.

అయితే, ఈ జట్టు ఎంపికలో కొన్ని అనూహ్య నిర్ణయాలు కూడా ఉన్నాయి. స్టార్ ఫాస్ట్ బౌలర్ హరీస్ రవూఫ్‌పై సెలక్టర్లు వేటు వేశారు. 2025 ఆసియా కప్‌లో ఫామ్ కోల్పోవడం, ఫిట్‌నెస్ సమస్యల కారణంగా అతడిని పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. అలాగే, బిగ్ బాష్ లీగ్‌లో పెద్దగా రాణించని సీనియర్ వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్‌కు కూడా జట్టులో చోటు దక్కలేదు.

**పాకిస్థాన్ జట్టు:** సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖవాజా మహ్మద్ నఫాయ్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ సల్మాన్ మీర్జా, నసీమ్ షా, సాహిబ్జాదా ఫర్హాన్ (వికెట్ కీపర్), సైమ్ అయూబ్, షహీన్ షా అఫ్రిది, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్ (వికెట్ కీపర్), ఉస్మాన్ తారిఖ్.



రుహానీ శర్మ అప్రయత్నమైన దయ

# టాప్ టెక్నీషియన్లు హీరోగానూ సక్సెస్ అయ్యేనా?



టెక్నీషియన్లు మ్యాకప్ వేసుకుని నటులుగా తెరంగేట్రం చేయడం కొత్తేం కాదు. చాలా కాలంగా కొనసాగుతున్నదే. తాజాగా మరికొంత మంది టెక్నీషియన్లు హీరోలగా ఎంట్రీ ఇస్తున్నారు. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను సంపాదించుకున్నరాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ -ఎల్లమ్మ-తో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఎప్పటి నుంచో మనసులో నటించాలి అనే కోరిక ఉన్నా ఇంత కాలం పెదవి దాటి రాలేదు. -ఎల్లమ్మ-కు హీరో సెట్ అవ్వకపోవడంతో? అందుకోసం తానే హీరోగా మారుతున్నాడు. ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ హీరో కం మ్యూజిక్ డైరెక్టర్ గా పని చేస్తున్నాడు. ఇందులో డప్పు కళాకారుడిగా కనిపించనున్నాడు. అలాగే పాన్ ఇండియా డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కూడా నటుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. -డీసీ- సినిమాతో హీరోగా తెరంగేట్రం చేస్తున్నాడు. సినిమాలో ఆయనకు జోడీగా వామిగా గబ్బి నటిస్తోంది. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. ఈ సినిమా తర్వాత లోకేష్ నటుడిగా కొన సాగుతుడా? లేదా? అన్నది చూడాలి. అలాగే మాలీవుడ్ డైరెక్టర్ అభిషన్ జీవింత్ -విత్ లవ్- తో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఇందులో అనస్వర రాజన్ హీరోయిన్ గా నటిస్తోంది. మదన్ ధర్శకత్వం వహిస్తున్నాడు.వచ్చే నెలలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే టాలీవుడ్ కోరియోగ్రాఫర్ యష్ ని హీరోగా పరిచయం చేసే బాద్యత స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు తీసుకున్నారు. యశ్ హీరోగా -ఆకాశం దాటి వస్తావా- అనే చిత్రాన్ని రాజుగారు ప్రారంభించి చాలా కాలమవుతోంది. శశి కుమార్ ని డైరెక్టర్ గా ఎంచుకున్నారు. కానీ ఈ సినిమా ఏ దశలో ఉందో? తెలియదు. ప్రకటించి చాలా కాలమవుతుంది. రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది. కానీ షూటింగ్ పూర్తయిందా? అసలు ఈ సినిమా ఉందా? రద్దయిందా? అన్నది కూడా క్లారిటీ లేదు.అలాగే ఫైట్ మాస్టర్ ఫీటర్ హెయిన్స్ హీరోగా ఓ సినిమా చేస్తున్నట్లు ప్రకటన వచ్చింది. కానీ ఆ సినిమా ప్రారంభమైందా? లేదా? అన్నది తెలియదు. ఈ చిత్రానికి వెట్రీ మారన్ డైరెక్టర్ గా ఫిక్స్ అయ్యారు. ప్రభుదేవా కూడా తొలుత కొరియోగ్రాఫర్ గానే పని చేసాడు. ఆ తర్వాతే నటుడిగా, దర్శకుడిగా తెరంగేట్రం చేసి సక్సెస్ అయ్యాడు. రాఘవ లారెన్స్ కూడా కొరియోగ్రాఫర్ గానే ఎంట్రీ ఇచ్చి దర్శకుడిగా, హీరోగా సక్సెస్ అయిన సంగతి తెలిసిందే.



సన్‌లైట్ ఎల్లో చీరలో ఆకాంక్ష పూరి అప్రయత్నంగా సొగసును ప్రసరిస్తుంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965